మన ప్రియతమ ప్రధాన మంత్రి
శ్రీ. నరేంద్ర మోదీ గారికి
స్వాగతం.. సుస్వాగతం..!
గౌ॥ ఆంధ్రప్రదేశ్ గవర్నర్
శ్రీ. బిశ్వ భూషణ్ హరిచందన్ గారు,
గౌ॥ ముఖ్యమంత్రి
శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారి సమక్షంలో
రూ.10,742 కోట్ల వ్యయంతో చేపట్టిన వివిధ ప్రాజెక్టులకు
నేడు విశాఖపట్నంలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్న
గౌ॥ ప్రధాన మంత్రి శ్రీ. నరేంద్ర మోదీ గారు

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM

మన ప్రియతమ ప్రధాన మంత్రి
శ్రీ. నరేంద్ర మోదీ గారికి..
స్వాగతం.. సుస్వాగతం..!
బహిరంగ సభ
నేడు ఉదయం 10 : 30 గంటలకు
విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ
ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో..

గుంటూరు
: fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA,TADEPALLIGUDEM,SRIKAKULAM
12-11-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 282, పేజీలు : 12 వెల : 6.50

ఆంధ్రప్రదేశ్ ప్రగతికి అండగా నిలుస్తూ..
వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి విశాఖపట్నం విచ్చేస్తున్న

మన ప్రియతమ ప్రధాన మంత్రి

# శ్రీ. నరేంద్ర మోదీ గారికి

# స్వాగతం.. సుస్వాగతం..!



గౌ॥ శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి



గౌ॥ శ్రీ. నరేంద్ర మోదీ
భారత ప్రధాన మంత్రి

గౌ॥ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ. బిశ్వ భూషణ్ హరిచందన్ గారు,
గౌ॥ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారి సమక్షంలో
రూ.**10,742** కోట్ల వ్యయంతో చేపట్టిన వివిధ ప్రాజెక్టులకు
నేడు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్న
గౌ॥ ప్రధాన మంత్రి శ్రీ. నరేంద్ర మోదీ గారు

విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఉదయం 10 : 30 గంటలకు బహిరంగ సభ..

## శంకుస్థాపనలు

రూ. **460** కోట్లతో విశాఖపట్నం రైల్వే స్టేషన్ ఆధునికీకరణ

రూ. **3,778** కోట్లతో రాయ్‌పూర్ - విశాఖపట్నం
ఎకనమిక్ కారిడార్ గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణ పనులు

రూ. **566** కోట్లతో కాన్వెంట్ జంక్షన్ నుంచి షీలానగర్ వరకు రహదారి నిర్మాణ పనులు

రూ. **152** కోట్లతో విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ ఆధునికీకరణ, అప్‌గ్రేడేషన్

రూ. **2,658** కోట్లతో గెయిల్ ఆధ్వర్యంలో
శ్రీకాకుళం - అంగూల్, నేచురల్ గ్యాస్ పైప్‌లైన్ ప్రాజెక్టు నిర్మాణం..

## ప్రారంభోత్సవాలు

రూ. **211** కోట్లతో పూర్తి చేసిన నరసన్నపేట - పాతపట్నం రహదారి
అభివృద్ధి పనులు జాతికి అంకితం..

రూ. **2,917** కోట్లతో నిర్మించిన
ఓఎన్‌జీసీ - యూ ఫీల్డ్ ఆన్‌షోర్ డీప్ వాటర్ బ్లాక్ ప్రాజెక్ట్ జాతికి అంకితం..

గమనిక: ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు.

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



మౌలానా అబుల్‌కలామ్, వైఎస్ విగ్రహాలకు నివాళులర్పిస్తున్న సీఎం జగన్

# ముస్లింల సంక్షేమానికి మరో రెండడుగులు

>> స్వాధీనపరిచే కార్యక్రమం చేపట్టామన్నారు. ఇప్పటికే 580 ఎకరాల ఆక్రమణకు గురైన భూమిని స్వాధీనం చేసుకున్నామన్నారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు అన్ని వివరాలను డిజిటలైజేషన్ చేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 3,772 ఆస్తులకు సంబంధించి డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ సర్వేపూర్తిచేసి వాటికి కంచె వేసే ప్రొటెక్ట్ చేసే కార్యక్రమం కూడా జరుగుతోందని వివరించారు. హిమామ్‌లు, మౌజమ్‌లకు సంబంధించిన వివరాలను డిప్యూటీ సీఎం అంజాద్ బాషా చెప్పారని అన్నారు. నమాజ్‌కు సమయం అవుతున్న నేపథ్యంలో ఎక్కువ సమయం తీసుకోవద్దని ఒకే ఒక్క చిన్న విషయం చెప్పి ముగిస్తానని, ఇవాళ అందరూ ఒక్కటి గుర్తుపెట్టుకోవాలని, ఈ ప్రభుత్వం మీది అనేది గుర్తుపెట్టుకోండి అన్నారు. అన్నిరకాలుగా తోడుగా ఉంటానని మీకుటుంబ సభ్యుడిగా తెలియజేస్తున్నానని అన్నారు. స్థానిక గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మస్తాన్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్‌కు సంబంధించి రూ.287కోట్లు కావాలని అడిగారని, అది ఇప్పటికే మంజూరు చేశామన్నారు. ఆర్బీటీ శంకరవిలాస్ సెంటర్ రూ.131కోట్లు కావాలని అడిగారని, దీనికిసంబంధించి అడుగులు వేగంగా పడుతున్నాయని తెలిపారు. త్వరలోనే ఈ ప్రాజెక్టు మొదలవుతుందని తెలిపారు. ముస్లిం కాన్సులింగ్‌లు, లైబ్రరీ సెంటర్ గుంటూరువెస్ట్‌లో కావాలని కోరారని, ఇది కూడా మంజూరు చేస్తున్నానని సీఎం ప్రకటించారు.

## ఏపీపీఎస్సీ గ్రూప్-1, ప్రిలిమినరీ పరీక్ష తేదీల్లో మార్పు

**విజయవాడ,నవంబరు11 ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీపీఎస్సీ గ్రూప్-1, ప్రిలిమినరీ పరీక్ష తేదీల్లో మార్పు చోటు చేసుకుంది. వాస్తవానికి డిసెంబర్ 18న జరగాల్సి ఉంది. ఈ పరీక్షను పాలనా పరమైన కారణాలతో మరో తేదీకి మార్పు చేస్తున్నట్లు ఏపీపీఎస్సీ ప్రకటించింది. ఈ పరీక్ష నిర్వహణకు అధికారులు కొత్త తేదీని నిర్ణయించారు. వచ్చే ఏడాది జనవరి8న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను నిర్వహించనున్నట్లు ఏపీపీఎస్సీ కార్యదర్శి హెచ్. అరుణ్‌కుమార్ ఓ ప్రకటనలో వెల్లడించారు. ఇంతకు ముందు నిర్ణయించిన షెడ్యూల్ టైమింగ్స్ ప్రకారమే ఈ పరీక్ష నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.నిరుద్యోగులు ఎంతోకాలం నుంచి ఎదురు చూస్తున్న గ్రూప్-1 ఉద్యోగాల భర్తీకి సెప్టెంబర్ నెలాఖరులో ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. మొత్తం 92 గ్రూప్-1,ఉద్యోగాల భర్తీకి సెప్టెంబర్ నెలాఖరులో ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసింది. మొత్తం 92 గ్రూప్-1పోస్టులను భర్తీచేసేందుకు అక్టోబరు13నుంచి నవంబర్ 5వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించారు.

# 800 కోట్లు

>> అంచనా వేసిన గడువుకు కొద్ది రోజులే ఉండటంతో ప్రస్తుతం ట్రెండింగ్ అవుతోంది. 1950 తర్వాత తొలిసారిగా 2020లో ప్రపంచ జనాభా పెరుగుదల ఒక శాతం కంటే తక్కువగా పడిపోయిందని ఐక్యరాజ్య సమితి పేర్కొంది. 2050 నాటికి అంచనా వేసిన జనాభాలో సగానికిపైగా పెరుగుదల కేవలం ఎనిమిది దేశాల్లోనే కేంద్రీకృతమై ఉంటుందని నివేదిక తెలిపింది. అవి కాంగో, ఈజిప్ట్, ఇథియోపియా, ఇండియా, నైజీరియా, పాకిస్తాన్, ఫిలిప్పీన్స్, టాంజానియా. ప్రపంచ జనాభా 2030లో సుమారు 8.5 బిలియన్లకు, 2050లో 9.7 బిలియన్లకు, ఆపై 2080లలో గరిష్టంగా 10.4 బిలియన్లకు చేరుకుని 2100 వరకు ఆ స్థాయిలోనే ఉంటుందని ఐక్యరాజ్యసమితి జీవిత అంచనా వేసింది. మెజారిటీ సబ్ సహారా ఆఫ్రికన్ దేశాలు, అలాగే ఆసియా, లాటిన్ అమెరికా, కరేబియన్‌లోని కొన్ని ప్రాంతాలు జీవిత సంతానోత్పత్తి క్షీణత ఫలితంగా జనాభా వైవిధ్యం ఉందని తెలిపింది. దీని కారణంగా పని చేసే వయస్సు జనాభా నిష్పత్తిలో పెరుగుదల తలసరి వేగవంతమైన ఆర్థిక వృద్ధికి అవకాశాన్ని అందిస్తుంది. మన ఉమ్మడి మానవత్వాన్ని జరుపుకో వడానికి, మన ఉమ్మడి మానవత్వాన్ని గుర్తించడానికి, జీవితకాలాన్ని పొడిగింపు, మాతాశిశు మరణాల రేటును నాటకీయంగా తగ్గించిన ఆరోగ్యంలో పురోగతిని చూసి ఆశ్చర్యపోవడానికి ఇది ఒక సందర్భం అని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో సుస్థిర, స్థిరమైన లక్ష్యాల బాధ్యతపై కూడా గుటెరస్ ప్రస్తావించారు. ఇది మన గ్రహం పట్ల శ్రద్ధ వహించడానికి మన భాగస్వామ్య బాధ్యతను గుర్తు చేస్తుంది. ఒకరికొకరు మన కట్టుబాట్లను మనం ఇంకా ఎక్కడ కోల్పోతున్నామో ప్రతిబింబించే క్షణం అని పేర్కొన్నారు.



# హైదరాబాద్ స్కైరూట్ తర్వాత చెన్నై అగ్నికుల్ ప్రైవేట్ ప్రయోగం

## కీలక పరికరాలు అందజేసిన ఇస్రో

**శ్రీహరికోట (తడ), నవంబరు 11 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి ప్రైవేటు రాకెట్ల ప్రయోగాలు మళ్లీ మళ్లీ జరగబోతున్నాయి. ఈ నెల 16లోగా హైద రాబాద్ స్కై రూట్ సంస్థ రాకెట్ ప్రయోగం జరిగిన అనంతరం చెన్నైకి చెందిన అగ్నికుల్ వారి ప్రైవేటు ప్రయోగం షార్‌నుంచి జరగనుంది. ఇది స్కై రూట్ వారి రాకెట్ కన్నా చిన్నది. ఇందులో ఉపయోగించే ఫ్లైట్ టెర్మినేషన్ సిస్టం (ఎఫ్‌టీఎస్) పరికరాలను ఇస్రో శాస్త్రవేత్తలు ఈ సంస్థ నిర్వాహకులకు ఇటీవల అందజేశారు. త్రివేండ్రంలోని విక్రమ్ సారా బాయ్ స్పేస్‌సెంటర్ డైరెక్టర్ ఉన్ని కృష్ణన్ నాయర్, ఇన్ స్పేస్ నిర్వాహకుల ఆధ్వర్యంలో వీటిని అంద జేశారు. ఇది సబ్ ఆర్బిటల్ లాంచర్‌గా నిర్వాహ కులు తెలిపారు. చెన్నైలోని స్పేస్ టెక్నాలజీ స్టార్టప్ లలో అగ్నికుల్ కాస్మోస్, ఇన్ స్పేస్‌లు కూడా ఉన్నా యి. వీరితో ఒప్పందం ప్రకారం ఇస్రో ప్రైవేటు రాకె ట్‌ను శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి ప్రయోగించడానికి సిద్ధమవుతోంది. అయితే దీనికి సంబంధించి సమయం ఇంకా నిర్ధారణ కాలేదు. ప్రస్తుతం తక్కువ ఎత్తులో ప్రయోగించనున్న ఈ రాకెట్‌కు సంబంధించిన ట్రాకింగ్ సిస్టంల గురించి ముందస్తు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

# రాష్ట్ర ప్రణాళికా వైస్ చైర్మన్‌గా మల్లాది విష్ణు

**విజయవాడ, నవంబరు 11, ప్రభాతవార్త :** ఆంధ్ర రాష్ట్ర ప్రణాళికా బోర్డు అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన మల్లాది విష్ణును శుక్రవారం అమరావతి సచివాలయం 5వ బ్లాకులోని ఆయన నూతన చాంబరులో ఏపి ఎమ్మార్పిఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ మేదర సురేష్ కుమార్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేదర సురేష్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చూపిన బాటలో నియోజకవర్గ ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉండే అజాత శత్రువు, మన సున్న నాయకుడు, ఎస్సీ,ఎస్టీ, పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందేలా నిత్య ప్రజల మనస్సుల్లో ఉండే నాయకుడు మల్లాది విష్ణువర్ధన్ మరిన్ని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని, ఆయనకు సముచితస్థానం కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పాల ట్యాంకర్‌ను ఢీకొన్న కారు

>> మృతి చెందారు. కారు వేగంగా ట్యాంకర్‌ను ఢీకొనడంతో కారు ట్యాంకర్ వెనుకవైపు దూసుకువెళ్ళింది. దీంతో సంఘటనా విషయం తెలుసుకొన్న పోలీసులు అక్కడికి చేరుకొని జెసిబి సహాయంతో అతికష్టంపైన కారును బయటికి లాగా అందులో ఇరుక్కుపోయిన ముగ్గురి మృతదేహాలను వెలుపలికి తీశారు. అనంతరం అతికష్టంపైన సాయంత్రానికి మృతుల వివరాలను తెలుసుకొని బంధువులకు సమాచారం అందించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. ఇదిలా వుండగా సంఘటనా స్థలాన్ని చిత్తూరు జిల్లా ఎస్పీ రిశాంత్‌రెడ్డి, ఎఎస్పీ శ్రీనివాసరావు, చిత్తూరు డిఎస్పీ శ్రీనివాసమూర్తిలు పరిశీలించారు. వీరి వెంట చిత్తూరు రూరల్ వెస్ట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరెడ్డిలు వున్నారు.

# లోకేష్ పాదయాత్ర

>> మూలకారణమని స్పష్టం చేసింది.దీంతో చంద్రబాబు 2019 ఎన్నికల నాటికి బీజేపీ, జెఎస్పీలను దూరంగా పెట్టి ఎన్నికలకు వెళ్ళారు.ఈ పరిణామాల నడుమ వైఎస్ జగన్ పాదయాత్రను నిర్వహించారు,పరిమిత కాల ఆందోళనలు నిర్వహించారు.దీని వలన ప్రతికూల ప్రభావం ఉంటుందని ఆయన సన్నిహిత సర్వే సంస్థలు తెలిపినా అమరావతి రాజధాని, పసుపు- కుంకుమ,రైతు రుణాల మాఫీ,పట్టిసీమ, పోలవరం కలిసి వస్తాయన్న చంద్రబాబు తన అనుకూల మాధ్యమాలను విశ్వసించారు.ఎన్నికల అనంతరం కూడా ఫలితాలు వెల్లడయ్యే వరకు ఆయన అపధర్మ ముఖ్యమంత్రిగానే గెలుస్తాననే నమ్మకంతో కొన్ని నిర్ణయాలు తీసుకునే ప్రయత్నం చేసారు.అయితే ఎన్నికల్లో పూర్తి ప్రతికూలపరిస్థితులు వచ్చాయి,ఈ క్రమంలో చంద్రబాబు తన పాతమిత్రులైన వామపక్షాలు, జెఎస్పీతో కలిసి పొత్తుతో ముందుకు వెళ్తారనే కథనాలు బలీయంగా ప్రచారంలోకి వస్తున్నాయి.బిజెపితో ఆయన జట్టుకట్టే అవకాశాలున్నట్లు చెబుతున్నాయి. ఈ పరిణామాల మధ్య చంద్రబాబు గతంలో తనకు నిర్మొహమాటంగా సలహా ఇచ్చిన కొన్ని సర్వేసంస్థల సూచనలను పాటించాలని నిర్ణయించుకున్నారంటున్నారు.టీడీపీకి జనంలో గతంలో ఉన్న పట్టును మళ్లీ రావాలంటే తిరిగి పాదయాత్ర చేపట్టాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం.ఆరోగ్యం పరిస్థితుల రీత్యా ఈ పర్యాయం పాదయాత్ర బాధ్యతను తన కుమారుడు నారా లోకేష్‌కు అప్పగించారంటున్నారు. లభించిన సమాచారాన్ని అనుసరించి,2023 జనవరి 27 నుంచి లోకేష్ పాదయాత్రను ప్రారంభించనున్నట్లు టీడీపీ అధిష్టాన వర్గాల సమాచారం. చిత్తూరు జిల్లా కుప్పం నుంచి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వరకు లోకేష్ నడవనున్నట్లు సమాచారం. పాదయాత్ర దా వ్రారా జగన్ ప్రభుత్వ వైఫల్యాలు,అమరావతినే రాజధానినే కొనసాగించడం వంటి అంశాలపై నారా లోకేష్ ప్రజలకు వివరిస్తారు.

## రూ.15వేల కోట్ల ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంకుస్థాపన

>> కేంద్ర, రాష్ట్ర బలగాలన్నీ కలిపి దాదాపు పదివేల మంది పాలు పంచుకుంటున్నారు. ఉత్తరాంధ్ర, గోదావరి జిల్లాల నుంచి జనాన్ని పెద్ద ఎత్తున తరలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. సభలో ప్రధాని దాదాపు 40 నిమిషాలు ప్రసంగిస్తారని సమాచారం. ప్రధాని విశాఖ పర్యటన ఖరారు అయినప్పటి నుంచి రైల్వే జోన్‌పై కీలక ప్రకటన వచ్చే అవకాశం ఉందనే చర్చ నడుస్తోంది. ఇప్పటికే విశాఖ చేరుకున్న తూర్పుకోస్తా రైల్వే జనరల్ మేనేజర్, రైల్వే స్టేషన్, వాల్తేర్ జీఎం వైర్‌లెస్ కాలనీ, ఇతర స్థలాలను సందర్శించారు. ప్రధాని లేదా రైల్వే మంత్రి రైల్వే జోన్ కార్యాలయాన్ని ప్రారంభించే అవకాశాలున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో విశాఖ వాసులతో పాటు రా ష్ట్ర ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది.

# మంచి రోజులు వస్తాయి: పవన్

>> ఉంది. అయితే మధురై నుంచి విశాఖ చేరుకోవాల్సి న ప్రధాని విమానం ప్రతికూల వాతావరణం కారణంగా గంట ఆలస్యమైంది. దీంతో ప్రధాని ముందుగా పవన్‌తో అరగంటకు పైగా భేటీ అయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 8ఏళ్ళ తరువాత ప్రధానితో తాము సమావేశమయ్యానని, భవిష్యత్‌లో మంచి రోజులు వస్తాయని అనుకుంటున్నానని ముక్తసరిగా మాట్లాడారు.

# 'ఈజ్ అఫ్ డూయింగ్ బిజినెస్'లో రాష్ట్రం నంబర్ వన్

>> ఉండాలి. వాల్యూ ఎడిషన్ ద్వారా అది సాధ్యమవుతుందని, 26పుడ్ ప్రాసెసింగ్ యూనిట్లును 3450 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రాణాళిక రచించింది. దీనివల్ల ప్రతి జిల్లాలో ఉన్న రైతులకు మేలు చేయడమే కాకుండా దాదాపు 33వేల ఉద్యోగాలు కూడా కల్పించగలుగుతాం. ఇందులో ఫేజ్-1కు సంబంధించి 10యూనిట్లు కోసం 1250 కోట్ల పెట్టుబడితో ఏర్పాటుచేసే కార్యక్రమాలకు డిసెంబరు, జనవరిలో శంకుస్థాపన చేయనున్నాం. ఇవన్నీ పూర్తయితే రాబోయే రెండు మూడేళ్లలో మొత్తం 26 అందుబాటులోకి వస్తాయి. తద్వారా రాష్ట్రవ్యాప్తంగా రైతన్నలకు పెద్ద వరంగా మారుతుందని సీఎం జగన్ తెలిపారు. **దేశంలోనే కాదు, ఆసియా ఖండంలోనే అంధ్రప్రదేశ్ నెంబర్ 1 : ఐటీసీ చైర్మన్ సంజీవ్ పూరి :** ఈఫ్లాంట్ తొలిదశ పూర్తయిందని, రెండోదశ కూడా మరో 15 నెలల్లో పూర్తవుతుందని, అది కూడా పూర్తయితే దేశంలోనేకాదు, అసియా ఖండంలోనే అతిపెద్ద సుగంధ ద్రవ్యాల ప్రాసెసింగ్ ఫ్లాంట్ మన రాష్ట్రంలోనే ఉంటుందని ఐటీసీ చైర్మన్ సంజీవ్ పూరి చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సంజీవ్ పూరి ప్రశంసించారు. ఈ ఫ్లాంట్‌ప్రాంతంలో ఉన్న 14 వేల మంది రైతులకు గొప్ప వరంగా మారుతుందని, నవంబరు 2020లో ఈ ఫ్లాంట్ నిర్మాణం ప్రారంభించామని, ఇది నవంబరు 2022 అంటే కేవలం 24నెలల కాలంలోనే ఈ ఫ్లాంట్ నిర్మాణం పూర్తయిందని, అందుబాటులోకి వచ్చిందని వివరించారు. ఇంత వేగంగా అడుగులు పడ్డాయంటే రాష్ట్రప్రభుత్వ సహకారంఎంతఉందనేది అర్థమవుతుందని పేర్కొన్నారు. **సిఎం జగన్ నాయకత్వంలో రాష్ట్రం ముందడుగు: మంత్రి విడదల రజనీ:** మన రాష్ట్రం దేశంలోనే ఇతర రాష్ట్రాల కన్నా అభివృద్ధిలో ఇతర రంగాలలో ముందుందని మంత్రి విడదల రజనీ అన్నారు. తన నియోజకవర్గంలో ఐటీసీ సంస్థ గ్లోబల్ స్పైసస్ ప్రాసెసింగ్ ఫెసిలిటీ యూనిట్ ప్రారంభించడం శుభపరిణామమన్నారు. ఈ సందర్భంగా దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డిని మనం గుర్తుచేసుకోవాలన్నారు. ఈ ప్రాంతానికి స్పైసస్ పార్కురావడానికి కేంద్రాన్ని ఒప్పించి సాధించిన ఘనత అయనదే అన్నారు. అయన అడుగుజాడల్లోనే సిఎం జగన్ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. వైద్యా ఆరోగ్య రంగంలో దేశంలోనే అగ్రగామిగా ఉన్నామని, పుడ్ ప్రాసెసింగ్ రంగంలో కూడా ముందువరసలో ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కారుమూరి నాగేశ్వరరావు, అంబటి రాంబాబు, పార్లమెంట్ సభ్యులు శ్రీకృష్ణదేవ రాయలు, ఎమ్మె ల్యేలు నంబూరి శంకరరావు, కిలారు రోశయ్య, బొల్ల బ్రహ్మనాయుడు, కాసు మహేష్‌రెడ్డి, గోపిరెడ్డి శ్రీనివా సరెడ్డి, పిన్నెలి రామకృష్ణారెడ్డి, అళ్ళ రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరెడ్డి,పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐదుగురికి విముక్తి

>> దల చేయాలని కోరుతూ దోషులు నళిని, రవిచంద్రన్ తదితరులు సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ బి.వి.నాగరత్నతో కూడిన ధర్మాసనం, పేరరివాళన్ కేసులో తీర్పే వీరికీ వర్తిస్తుందని స్పష్టం చేసింది. వీరిద్దరితో పాటు మిగతా నలుగురు రాబర్ట్ పయాస్, జయకుమార్, మురుగన్, శాంతన్ విడుదలకు కూడా కోర్టు ఆదేశించింది. ఇతర కేసుల్లో వీరికి జైలు శిక్ష అవసరం లేకపోతే, వారిని జైలు నుంచి విడుదల చేయాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. వీరిని విడుదల చేసేందుకు తమిళనాడు ప్రభుత్వం సుముఖత చూపడంతో పాటు సోనియా గాంధీ కుటుంబం నుంచి కూడా వ్యతిరేకత రాకపోవడంతో సుప్రీంకోర్టు ఈ కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని, ప్రతివాదులుగా ఉన్న కేంద్రం సహా అందరి అభిప్రాయాలను స్వీకరించిన తర్వాతే దోషుల విడుదలకు ఉత్తర్వులు ఇస్తున్నట్లు కోర్టు స్పష్టం చేసింది. ప్రస్తుతం పేరరివాళన్ మినహా మిగతా ఆరుగురు దోషులు తమిళనాడులోని వేలూరు జైల్లో శిక్ష అనుభవిస్తున్నారు.

1991 ము 21ర తమిళనాడులోని శ్రీపెరంబదూరులో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న రాజీవ్ గాంధీపై ధను అనే మహిళ ఆత్మాహుతి దాడికి పాల్పడిన విషయం విదితమే. ఈ దుర్ఘటనలో రాజీవ్ గాంధీతో పాటు మరో 14 మంది మృత్యువాత పడ్డారు. ఈ కేసులో ఏడుగురిని దోషులుగా తేలుస్తూ 1998లో వారికి ఉగ్రవాద వ్యతిరేక కోర్టు మరణ శిక్ష విధించింది. అయితే ఆ మరుసటి యేడాదే పేరరివాళన్‌తో పాటు శాంతన్, మురుగన్ మరణశిక్షను జీవితఖైదుగా తగ్గించింది. ఇక సోనియా గాంధీ జోక్యంతో 2000 సంవత్సరంలో నళిని మరణశిక్షను కూడా యావజ్జీవ కారాగార శిక్షకు తగ్గించారు. ఆ తర్వాత మిగతా ముగ్గురికి కూడా మరణశిక్షను జీవితఖైదుకు తగ్గించారు. ఆ విధంగా అందరి మరణ శిక్షను జీవిత ఖైదులుగా మార్చారు. జస్టిస్ బిఆర్ గవాయి, బివినాగరత్నలు న్యాయమూర్తులుగా ఉన్న బెంచ్ తీర్పును వెలువరిస్తూ తమిళనాడు కేబినెట్‌కూడా వారిని ముందస్తు విడుదలకు సిఫారసుచేసిందని అభిప్రనాయపడ్డారు. 2018 సెప్టెంబరులోనే కేబినెట్ నిర్ణయాన్ని గవర్నర్‌కు పంపించారని, అయితే గవర్నర్‌పరిశీలన తర్వాత కేంద్రం పరిశీలనకు పంపించారు. గవర్నర్ కేబినెట్ సలహాలను పరిగణనలోనికి తీసుకోవాలిస ఉంటుంది. ఉగ్రవాదం, విధ్వంసక చట్టాల నిరోధక చట్టంపరిదిలో ఉన్న నిందితుల విడుదల మినహా ఇతరత్రా కేసుల్లో గవర్నర్ తన నిర్ణయాన్ని ప్రకటించవచ్చునిసూచించింది. బెంచ్ ఈసందర్భంగా గత మేనెల 18వ తేదీ విడుదలయిన పెరారివలన్ కేసును కూడా పరిగణనలోనికి తీసుకుని రాజ్యాంగంలోని 142 అధికరణం కింద ఉన్న విశేషాధికారాలను ఉపయోగించింది. రాష్ట్ర ప్రభుత్వం కానీ, కేంద్రానికి కాని ఈకేసులు రిమిషన్‌ఇచ్చేందుకు అధికారాలు లేవు. పెరారివలన్ విడుదలయిన వెంటనే నళిని, రవిచంద్రన్‌లు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఇతర నలుగురునిందితులు కూడా వారితో కలిసి వేరువేరు పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖలుచేసారు. వారి జైలుజీవితంలో సంతృప్తికరంగానే గడిపారన్న అభిప్రాయం అధికారులనుంచి వచ్చింది. వారు జైలులో ఉండగానే పోస్టుగ్రాడ్యుయేట్‌డిగ్రీలు, డిప్లొమాలు కూడా ఉత్తీర్ణులయ్యారు. సంతాన్ తన పద్యాలను, వ్యాసాలను కూడా ప్రచురింపచేసుకున్నారు. ఫ్రాన్స్, జర్మనీల్లోకూడా ఆతనికి అవార్డులు వచ్చాయి. ఇక నళిని కేసులో కోర్టు ఆమెను మహిళగా ప్రత్యేక పరిగణనలోనికి తీసుకుని ఇప్పటికే 30 ఏళ్ల జైలులో గడిపారని అందువల్ల విముక్తిని ప్రసాదించవచ్చని భావించింది. తమిళనాడు ఇటీవలే న్యాయవాదులు జోసెఫ్ సాయంతో పిటిషన్ దాఖలుచేసింది. రాష్ట్రకేబినెట్‌నిర్ణయానికి గవర్నర్ బద్ధులై వ్యవహరించాలని వాదించింది. కేబినెట్‌నిర్ణయాన్ని ఆమోదించడానికి బదులుగా రెండున్నరేళ్లపాటు ఫైళ్లను తనవద్దనే ఉంచుకున్నారని, ఆ తర్వాత 2021 జనవరిలో రాష్ట్రపతికి పంపించారన్నారు. రాష్ట్రపతికూడా నిర్ణయం ప్రకటించడానికి 21నెలల వ్యవధితీసుకున్నారని,ఈకేసులో మహిళా ఖైదీగా నళిని వెల్లూరుజైలులో 30 ఏళ్లపాటు ఉన్నారని వాదించింది. నళిని సహనిందితులు దాఖలుచేసిన పిటిషన్లను మద్రాస్ హైకోర్టు ఈఏడాదిజూన్‌లోనే కొట్టివేసింది. పెరారివళన్ విడుదలనుపరిగణనలోనికి తీసుకుని గవర్నర్ నిర్ణయం కోసం వేచి ఉండకుండా విడుదలచేయాలనికోరింది. 161అధికరణం కింద గవర్నర్ సంతకం ఉండాల్సిందేనని హైకోర్టు అభిప్రాయపడింది. 142వ అధికరణం కింద విశేషాధికారాలనుప్రయోగించలేమని కూడా స్పష్టంచేసింది. ఇక సుప్రీంకోర్టు ఈకేసులో రాష్ట్రగవర్నర్ కేబినెట్ నిర్ణయం తీర్మానాలను రాష్ట్రపతికి పంపించాల్సి ఉందని రాజ్యాంగంలో ఎక్కడా పొందుపరచలేదని అభిప్రాయపడింది. రాజ్యాంగవిలువలకు ఇలాంటి చర్యలు విరుద్ధం అని వెల్లడించింది. రెండేళ్లపాటు గవర్నర్ తన నిర్ణయాన్ని జాప్యంచేయడంవల్లనే సుప్రీంకోర్టు ప్రస్తుతం రాజ్యాంగంలోని 142 అధికరణంకింద విశేషఅధికారాలు ఉపయోగించి ఆతడికి న్యాయం చేయాల్సి వచ్చిందని బెంచ్ న్యాయమూర్తులు ప్రకటించారు.

## వారం - వర్జ్యం

12-11-2022 శనివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
కార్తిక మాసం, కృష్ణ పక్షం, కార్తి విశాఖ
చవితి రా.07-34; ఆరుద్ర పూర్తి
వర్జ్యం మ.03-14 ల 04-59
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** నూతన వాహన యోగం. అనుకోని వార్తలు వింటారు. ఓర్పు చాలా అవసరం.

**వృషభం:** శత్రువులు మిత్రులవుతారు. స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి.

**మిథునం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ధన ప్రాప్తి.

**కర్కాటకం:** ఖర్చులు అధికం. వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది.

**సింహం:** వ్యాపారులకు సామాన్యం. కుటుంబంలో ఐకమత్యం కొరవడుతుంది.

**కన్య:** ఉద్యోగులకు స్థానచలనం. ప్రభుత్వ సంబంధమైన పనులు వాయిదా పడతాయి.

**తుల:** వివాదాలు సమసిపోతాయి. బ్యాంకు రుణాలు మంజూరవుతాయి.

**వృశ్చికం:** విద్యార్థులు అధిక శ్రమ చేయాల్సి ఉంటుంది. చర్చలు ఫలిస్తాయి.


**ధనుస్సు:** ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది. చిరు వ్యాపారులకు లాభం.

**మకరం:** వృద్ధాశ్రమాలకు ఆర్థిక చేయూతనిస్తారు. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**కుంభం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. ధన యోగం.

**మీనం:** శుభ కార్యాలకు హాజరవుతారు. క్రయ-విక్రయాలు యథాతథంగా ఉంటాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 63.95కోట్లు
మరణాలు-66.12 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 837
మరణాలు - 3

**తెలంగాణలో**
తాజా కేసులు- 47
మృతులు -0

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:11/11/22

DAY - SINGAM SERIES Dr No:160
1st Prize Rs.100000/- 643628
2nd Prize Rs.7000/- 23460
3rd Prize Rs.3500/-
21808 23752 31717 36673 41395
53001 54396 57962 95888 96689
4th Prize Rs.200/-
0599 0614 2785 3125 3245 5984 6287
7077 8873 9061
5th Prize Rs.100/-
1823 1897 2528 3226 3336 3675 4834
5729 7581 9197
6th Prize Rs.50/-
0051 1703 3142 5006 6653 7759 9069
0131 1749 3349 5008 6790 7836 9262
0143 1771 3416 5048 6793 8191 9268
0230 1975 3455 5057 6930 8236 9272
0455 2162 3490 5120 7023 8404 9322
0495 2337 3626 5216 7096 8444 9487
0571 2407 4050 5230 7416 8462 9536
0597 2437 4255 5267 7436 8537 9639
0874 2464 4340 5300 7470 8619 9831
1043 2538 4359 5451 7492 8661 9875
1177 2614 4373 5585 7539 8787
1287 2629 4465 5666 7615 8866
1473 2825 4674 5672 7632 8923
1483 2889 4820 6383 7660 8955
1645 2894 4918 6561 7690 9002

DAY - KUIL SERIES Dr No:160
1st Prize Rs.100000/- 521264
2nd Prize Rs.7000/- 36871
3rd Prize Rs.3500/-
29053 34742 38475 40300 79104
85487 94869 95758 96326 96621
4th Prize Rs.200/-
0113 1090 2256 2665 5963 6932 7258
7681 9393 9705
5th Prize Rs.100/-
1161 2817 3316 4421 5065 7762 8426
8492 8596 9702
6th Prize Rs.50/-
0085 1327 2187 3548 5464 7205 8856
0149 1444 2308 3880 5741 7337 8950
0158 1461 2376 4087 5849 7471 9050
0193 1523 2434 4206 5892 7582 9140
0200 1666 2528 4422 5951 7860 9157
0704 1695 2626 4665 5966 7965 9335
0714 1697 2676 4755 6046 8005 9445
0746 1787 2731 4851 6115 8151 9563
0766 1892 2770 4998 6203 8356 9739
0904 1965 2975 5091 6300 8357 9825
0906 1988 3025 5106 6502 8390
0949 1993 3119 5183 6769 8583
0966 2029 3235 5228 6903 8672
1265 2134 3417 5250 6911 8721
1294 2183 3525 5399 6986 8758

### ROSA DEER GOLD FRIDAY
DrawDate on:11/11/22

DAY - ROSA SERIES Dr No:160
1st Prize Rs.100000/- 438749
2nd Prize Rs.7000/- 61748
3rd Prize Rs.3500/-
00751 02080 21120 28906 41168
50474 67005 80242 82177 85068
4th Prize Rs.200/-
0571 0778 0854 4319 4386 6369 6601
6734 9465 9613
5th Prize Rs.100/-
0615 1064 1309 2811 3134 4493 6738
7220 9614 9927
6th Prize Rs.50/-
0109 1819 3133 4982 5688 6815 8645
0264 1983 3180 5044 5728 7008 8767
0476 1997 3195 5136 5732 7071 8768
0500 2043 3279 5152 5780 7291 8989
0621 2172 3417 5192 6026 7294 9051
0703 2316 3632 5275 6107 7301 9245
0788 2362 4067 5404 6116 7340 9380
0858 2390 4209 5457 6223 7400 9695
0876 2621 4264 5473 6277 7601 9701
1133 2632 4328 5484 6426 7695 9834
1218 2637 4344 5521 6449 7783
1233 2717 4703 5570 6515 7990
1387 2818 4735 5572 6558 8039
1409 2879 4843 5584 6646 8068
1478 2963 4895 5651 6757 8573

DAY - DEER SERIES Dr No:160
1st Prize Rs.100000/- 141683
2nd Prize Rs.7000/- 98361
3rd Prize Rs.3500/-
06475 14949 17331 18197 33146
38529 51831 52624 87548 91030
4th Prize Rs.200/-
1135 3092 4119 4944 5140 5220 5702
7723 8408 9128
5th Prize Rs.100/-
0117 1359 1363 1389 3857 4040 4220
4496 6625 7430
6th Prize Rs.50/-
0048 1383 2962 4421 6151 7567 8975
0194 1559 2989 4676 6186 7571 9066
0195 1583 3100 4785 6241 7630 9097
0252 1680 3319 4808 6329 7711 9252
0325 1689 3454 4882 6527 7749 9343
0421 1851 3603 4975 6548 7839 9495
0455 2099 3648 5145 6596 8116 9663
0507 2473 3663 5161 6652 8213 9685
0537 2530 3775 5257 6745 8260 9783
0676 2535 3827 5513 6746 8317 9945
0856 2613 3905 5732 6858 8376
0879 2731 4113 5767 6939 8386
0891 2760 4290 5812 7368 8508
1006 2859 4340 5879 7410 8530
1202 2897 4399 5899 7555 8843

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:11/11/22

DAY - THANGAM SERIES Dr No:160
1st Prize Rs.100000/- 936296
2nd Prize Rs.7000/- 78662
3rd Prize Rs.3500/-
16506 16714 22253 23817 38718
56682 74685 76474 86810 95619
4th Prize Rs.200/-
0623 0762 0818 0896 2284 3138 3712
3947 7182 8473
5th Prize Rs.100/-
0182 3278 3305 3681 3807 5461 5545
6671 7653 8249
6th Prize Rs.50/-
0042 1050 3052 4833 6000 7431 8904
0087 1113 3219 5195 6078 7574 8953
0158 1638 3270 5221 6165 7859 9030
0234 1755 3406 5238 6389 8022 9042
0272 2020 3514 5250 6542 8070 9256
0321 2066 3570 5300 6578 8089 9314
0464 2270 4138 5447 6634 8229 9331
0482 2341 4163 5453 6643 8331 9510
0516 2557 4262 5514 6777 8381 9713
0649 2691 4306 5519 6949 8414 9835
0686 2754 4439 5556 7145 8424
0705 2779 4493 5581 7225 8502
0749 2882 4511 5692 7329 8623
0952 2971 4727 5807 7375 8640
1043 2999 4794 5890 7430 8890

DAY - VAIRAM SERIES Dr No:19
1st Prize Rs.50000/- 673485
2nd Prize Rs.7000/- 68369
3rd Prize Rs.3500/-
14752 25167 31156 34195 51635
69936 72662 91940 99238 99817
4th Prize Rs.200/-
0595 0681 1599 3878 7047 7503 7769
8238 9494 9966
5th Prize Rs.100/-
0068 3056 3480 3764 3931 5091 5761
7223 7675 8786
6th Prize Rs.50/-
0011 1233 2727 4413 5943 7765 8929
0016 1309 2773 4894 6205 7830 9019
0157 1329 2810 4940 6466 7842 9195
0542 1553 2910 5076 6850 7902 9310
0589 1590 2916 5125 6981 7986 9403
0619 1666 3061 5141 7130 8027 9512
0645 1787 3239 5274 7333 8052 9592
0709 1886 3496 5320 7345 8107 9688
0801 1919 3557 5344 7389 8169 9818
0823 1952 3753 5493 7446 8297 9959
1036 2013 3806 5559 7529 8473
1048 2347 3946 5573 7597 8552
1174 2381 4040 5658 7607 8564
1184 2682 4312 5722 7697 8617
1203 2684 4364 5805 7699 8923

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:11/11/22

DAY - NALLANERAM SERIES Dr No:160
1st Prize Rs.50000/- 827211
2nd Prize Rs.7000/- 91929
3rd Prize Rs.3500/-
07809 39866 40234 46106 52027
52343 91163 95580 96024 99004
4th Prize Rs.200/-
1222 5433 7393 7962 8123 8229 8466
8486 8559 9750
5th Prize Rs.100/-
0047 1533 2002 2309 3619 3655 6127
7437 8231 9321
6th Prize Rs.50/-
0185 2105 3083 4443 5291 6726 8998
0215 2183 3136 4528 5303 6746 9283
0316 2206 3198 4601 5340 6851 9320
0350 2225 3287 4619 5454 7317 9341
0400 2255 3487 4633 5466 7556 9456
0444 2311 3515 4728 5553 7936 9600
0644 2341 3677 4743 5755 7943 9727
0674 2411 3720 4856 5828 8116 9774
0713 2428 3783 4930 5877 8171 9844
0744 2518 3807 4967 5920 8241 9975
0763 2615 3863 4994 5941 8335
1144 2634 4068 5020 6084 8572
1218 2708 4203 5059 6282 8740
1356 2747 4234 5126 6568 8871
1661 2881 4435 5199 6717 8971

DAY - MANI SERIES Dr No:19
1st Prize Rs.50000/- 477191
2nd Prize Rs.7000/- 33273
3rd Prize Rs.3500/-
05195 16332 20889 21571 36087
52822 64484 72395 77056 89660
4th Prize Rs.200/-
0056 0776 1906 3490 3492 4862 8091
8473 9704 9865
5th Prize Rs.100/-
0133 2193 3216 3378 4808 4959 6289
7023 7414 9886
6th Prize Rs.50/-
0061 1439 4018 5425 6614 8252 9500
0082 1801 4156 5529 6779 8327 9526
0089 2269 4205 5738 6831 8331 9563
0233 2346 4319 5779 6851 8347 9643
0291 2455 4462 5809 6902 8480 9644
0358 2487 4819 5925 7082 8573 9783
0370 2503 4839 6026 7267 8713 9895
0567 2960 4857 6060 7391 8742 9926
0672 2966 5043 6079 7567 9062 9930
0799 3110 5084 6139 7592 9067 9936
1126 3150 5120 6141 7674 9144
1154 3529 5262 6232 7756 9228
1329 3657 5324 6378 7765 9343
1348 3804 5328 6470 7884 9394
1434 3909 5397 6589 7922 9494

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:11/11/22

DAY - KUMARAN SERIES Dr No:160
1st Prize Rs.50000/- 526548
2nd Prize Rs.7000/- 35326
3rd Prize Rs.3500/-
09332 11272 17595 47836 49831
68526 69590 69706 71435 99318
4th Prize Rs.200/-
0381 0514 0972 1203 3502 3559 5229
5946 8384 9522
5th Prize Rs.100/-
0625 3700 3786 4971 5780 6160 6393
8390 9024 9204
6th Prize Rs.50/-
0012 0870 2366 4339 5891 7577 9025
0018 0926 2633 4380 5899 7632 9341
0047 1005 3014 4388 5960 7722 9487
0216 1047 3097 4450 6041 7786 9514
0261 1052 3242 4512 6045 7827 9660
0277 1073 3263 4785 6164 7841 9746
0284 1137 3398 4915 6561 8034 9811
0300 1428 3477 5067 6579 8072 9855
0477 1587 3596 5249 6594 8239 9898
0586 1815 3768 5253 6631 8461 9937
0632 1829 3787 5476 6920 8676
0652 1883 3801 5511 6971 8858
0665 1961 3911 5754 7114 8872
0681 2016 3971 5821 7253 8877
0762 2263 4148 5877 7374 8928

DAY - VISHNU SERIES Dr No:160
1st Prize Rs.50000/- 843992
2nd Prize Rs.7000/- 52839
3rd Prize Rs.3500/-
24486 30692 31532 51705 64281
64926 67292 78394 79270 92151
4th Prize Rs.200/-
0691 1323 3582 3705 5550 8314 8333
9084 9185 9420
5th Prize Rs.100/-
0461 2293 2647 2891 4527 6237 6551
6929 8717 9593
6th Prize Rs.50/-
0081 1530 3263 4672 5973 7863 8956
0157 1651 3271 4783 6048 7894 8966
0229 1958 3280 4820 6233 7915 9188
0277 2024 3436 5093 6320 7937 9282
0394 2045 3457 5206 6448 8110 9606
0407 2094 3470 5346 6506 8160 9688
0482 2464 3790 5496 6507 8162 9716
0503 2522 3885 5609 6527 8347 9720
0596 2536 4036 5613 6570 8552 9804
0775 2612 4084 5615 6679 8626 9815
0796 2680 4113 5682 6719 8652
1148 2803 4315 5789 6831 8661
1257 3031 4341 5845 6856 8714
1318 3107 4458 5916 7293 8761
1506 3161 4503 5945 7791 8798

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:11/11/22

SWARNALAXMI SERIES Dr No:160
1st Prize Rs.50000/- 153347
2nd Prize Rs.7000/- 75634
3rd Prize Rs.3500/-
18706 29634 31533 42230 53440
64392 75114 86223 86825 97537
4th Prize Rs.200/-
0243 0567 0834 0930 2420 3090 3147
6421 8456 9585
5th Prize Rs.100/-
0186 0383 0570 1386 4459 4995 5068
6732 6967 9675
6th Prize Rs.50/-
0332 1863 3704 4658 6029 7317 8887
0367 2279 3813 4766 6236 7385 9470
0401 2296 3874 4875 6277 7430 9475
0819 2324 3899 5004 6398 7478 9521
1049 2368 4098 5028 6559 7602 9547
1321 2447 4118 5044 6602 7641 9576
1334 2658 4124 5089 6645 7688 9690
1422 2867 4170 5205 6670 7775 9709
1634 3034 4171 5328 6769 7880 9814
1647 3165 4256 5442 6801 8014 9856
1659 3185 4286 5473 6940 8164
1679 3338 4463 5476 7093 8328
1689 3450 4541 5515 7189 8586
1787 3582 4602 5806 7267 8599
1845 3590 4622 5871 7277 8684

DAY - LION SERIES Dr No:19
1st Prize Rs.50000/- 574506
2nd Prize Rs.7000/- 63110
3rd Prize Rs.3500/-
17738 28600 39446 39930 41441
52522 63539 74817 85691 96216
4th Prize Rs.200/-
0951 1100 3864 5320 5667 6492 7115
8040 9418 9815
5th Prize Rs.100/-
0685 1941 2030 3053 6282 7386 7658
8641 8727 9614
6th Prize Rs.50/-
0022 1107 2187 4218 5394 7634 8743
0027 1215 2288 4227 5483 7728 8996
0038 1266 2639 4328 5529 7760 9068
0045 1352 2751 4377 5663 7770 9335
0115 1447 2983 4568 6035 7775 9386
0181 1479 3026 4573 6143 7808 9563
0193 1619 3098 4670 6444 7922 9722
0302 1661 3328 4684 6524 7989 9847
0350 1725 3331 4825 6587 7997 9854
0569 1758 3586 4837 6881 8264 9886
0605 1901 3733 4853 6959 8352
0674 1952 3890 4894 7049 8459
0687 1953 3931 5185 7067 8486
0976 1984 4137 5352 7481 8630
1040 2150 4194 5393 7606 8638

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM, SRIKAKULAM
12-11-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 282, పేజీలు : 12వెల : 6.50

భారత్ జోడో యాత్రలో రాహుల్ వెంట ఆదిత్య థాకరే
మా అమ్మమ్మే నా రోల్ మోడల్: రాష్ట్రపతి ముర్ము

# విశాఖలో ప్రధాని

### మోడీకి విమానాశ్రయం వద్ద ఘనస్వాగతం పలికిన గవర్నర్ హరిచందన్, సిఎం జగన్

**విశాఖపట్నం, నవంబరు 11, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రెండురోజుల పర్యటన నిమిత్తం శుక్రవారంరాత్రి 8.10గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. మధురై నుంచి విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఆయనకు గవర్నర్ విశ్వభూషన్ హరిచందన్, సీఎం జగన్మోహన్‌రెడ్డిలు పుష్పగుచ్ఛాలను అందజేసి ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో స్పీకర్ తమ్మినేని సీతారామ్, డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, తూర్పు నావికాదళం ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ బిస్వజిత్ దాస్ గుప్తా, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రాజేంద్రనాథ్‌రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ సుభద్ర తదితరులున్నారు. కాగా మధురైలో వాతావరణం అనుకూలించకపోవడంతో ప్రధాని అర గంట ఆలస్యంగా విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. విశాఖ ఎయిర్‌పోర్టు నుంచి ప్రధాని మోడీ ఐఎన్ఎస్ డేగాలో చోళాకు పయనంకాగా, సీఎం జగన్మోహన్‌రెడ్డి పోర్టు గెస్ట్‌హౌస్‌కు చేరుకున్నారు.

**ప్రధానికి ఘనస్వాగతం పలికిన జనం**

నగరంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ రోడ్‌షో అదిరింది. శుక్రవారంరాత్రి విశాఖ ఎయిర్‌పోర్టు నుంచి బయ ల్దేరిన ఆయన షీలానగర్ నుంచి మారుతీ జంక్షన్ వరకు నిర్వ హించిన రోడ్‌షోలో పాల్గొని ప్రజలకు అభివాదం తెలిపారు. ప్రధానితో పాటు కాన్వాయ్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు కూడా పాల్గొ న్నారు. రోడ్డు కిరువైపులా ప్రజలతో ఆ మార్గమంతా మోడీ..మోడీఅంటూ పెద్ద నినాదాలతో మారుమ్రోగింది. ఊహించని స్థాయిలో వచ్చిన జన సందోహంతో ఆ ప్రాంతమంతా కిక్కిరిసిపోయింది. రోడ్డుకిరు వైపులున్న బీజేపీ శ్రేణులకు, ప్రజలకు ప్రధాని మోడీ అభివాదంచేస్తూ కాన్వాయ్ ముందుకు సాగింది. మారుతీ జంక్షన్‌కు చేరుకున్న రోడ్‌షో అనంతరం అక్కడ నుంచి ఐఎన్ఎస్ డేగాలోని చోళా గెస్ట్‌హౌస్‌కు ప్రధాని చేరుకున్నారు.


శుక్రవారం రాత్రి విశాఖ విమానాశ్రయం వద్ద ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతున్న గవర్నర్ హరిచందన్, సిఎం వైఎస్ జగన్

# మంచి రోజులు వస్తాయి: పవన్

### ప్రధాని మోడీతో అరగంటపైగా చర్చలు జరిపిన జనసేన అధినేత

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఐఎన్ ఎస్ చోళలో ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో విశాఖ చేరుకున్న పవన్ నేరుగా బీచ్ రోడ్డులోని నోవొటెల్ హోటల్‌కు చేరుకున్నారు. అక్కడ నుంచి ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానంపై ఆయనతో భేటీ అయ్యేందుకు జనసేన రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జి నాదేండ్ల మనోహర్‌తో కలిసి ఐఎన్ఎస్ చోళకు చేరుకున్నారు. రాత్రి 8.10నిమిషాలకు ప్రధాని విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. అక్కడ నుంచి ఆయన విశాఖనగర బీజేపీ నేతలు ఏర్పాటు చేసిన రోడ్‌షోలో పాల్గొని ఐఎన్ఎస్ చోళకు చేరుకున్నారు. అప్పటికే అక్కడ వేచియున్న పవన్ ప్రధానికి స్వాగతం పలికారు. ఇదిలా ఉండగా ముందుగా నిర్ణయించిన ప్రోగ్రాంమేరకు బీజేపీ కోర్‌కమిటీతో భేటీ కావాల్సి ≫2

# రూ.15వేల కోట్ల ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంకుస్థాపన

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** భారత ప్రధాని నరేంద్ర మోదీ విశాఖసభ కోసం విస్తృత ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్‌లో ఏర్పాటుచేసిన బహిరంగసభలో సుమారు మూడు లక్షల మంది జనంహాజరవుతారని అంచనాలతో అధికారులు అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర బలగాలకు చెందిన దాదాపు పదివేల పదహారువేల మంది సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. విశాఖపట్నం పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీ సుమారు రూ.15వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. పాతపట్నం నుంచి సరసన్నపేట మధ్య రెండు లైన్ల రహదారిని ప్రధాని జాతికి అంకితం చేస్తారు. తూర్పు తీరంలో 2917 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన ఓఎన్జీసీ యూ ఫీల్డ్, 385 కోట్ల రూపాయలతో గుంతకల్లులో ఐఓసీఎల్ చేపడుతున్న గ్రాస్ రూట్ డిపో నిర్మాణాన్ని ప్రారంభించనున్నారు. విజయవాడ-గుడివాడ-భీమవరం-నిడదవోలు రైల్వే లైన్, గుడివాడ-మచిలీపట్నం, భీమవరం-నర్సాపురం 221 కిలోమీటర్ల మార్గం తదితర అభివృద్ధి పనుల్ని వేదిక వద్ద నుంచే ప్రధాని ప్రారంభిస్తారు. 7వేల 614 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు ఈ పర్యటనలో మోదీ శంకుస్థాపన చేయనున్నారు. ప్రధాన వేదిక వద్ద దాదాపు 60వేల మంది కూర్చునేలా, మిగిలిన వారు అనుబంధ మైదానంలో డిజిటల్ తెరలద్వారా కార్యక్రమాన్ని వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. ప్రధాని భద్రతకు సంబంధించి ≫2

# వచ్చే జనవరి 27 నుంచి లోకేష్ పాదయాత్ర

**విజయవాడ,నవంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ వ్యాప్తంగా 26జిల్లాల్లో పాదయాత్రను నిర్వహించేందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సన్నద్ధమవుతున్నారు.నాలుగువేల కిలోమీటర్లు రమారమీ పాదయాత్రను ఆయన నిర్వహించేందుకు వీలుగా తెలుగుదేశం పార్టీ అధిష్టానం,ఆ పార్టీ వ్యూహకర్తలు ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు.2014 సార్వత్రిక ఎన్నికల కు ముందు అప్పటి ప్రతిపక్షనేత చంద్రబాబు రా ష్ట్రంలో రమారమీ 3500కిలో మీటర్లు పాదయాత్రను నిర్వహించారు.ఆ నేపథ్యంలోనే ఏపీ నుంచి రెండుగా విడిపోయింది.ఆ తరువాత జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ మరణానంతర సానుభూతి పవనాలను సైతం అధిగమించి సీఎం చంద్రబాబు ముఖ్యమంత్రి కావడానికి అవకాశం లభించింది.నిజానికి ఈ ఎన్నికల్లో బిజెపితో పొత్తు,జనసేన నేత పవన్ కల్యాణ్ సంఘీభావంతోనే చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యారనే ప్రచారం విస్తృతంగా జరిగింది.పార్టీ కేడర్‌లో అత్యధిక నాయకులు ఇదే అభిప్రాయంతో వ్యవహరించారు.చంద్రబాబు అనుకూల మాధ్యమాలు ఇదే విషయాన్ని ఆయన బలీయంగా చెప్పినట్లు సమాచారం.అయితే 2019 ఎన్నికలకు ముందు చంద్రబాబు అత్యంత అంతరంగిక సర్వేసంస్థ2014 గెలుపునకు పాదయాత్రే ≫2

# ముస్లింల సంక్షేమానికి మరో రెండడుగులు

### మూడేళ్ల 4నెలల పాలనలో ముస్లింలకు డిబిటి ద్వారా రూ.10,309కోట్లు జమ
### నాన్ డిబిటి ద్వారా మరో రూ.10వేల కోట్లతో మేలు
### ఇప్పటికే 580 ఎకరాల అన్యాక్రాంతమైన వక్ఫ్‌బోర్డు భూముల స్వాధీనం
### గుంటూరులో మైనార్టీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యాదినోత్సవ కార్యక్రమంలో సిఎం జగన్

**గుంటూరు, నవంబరు 11, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలో మరెక్కడా లేనివిధంగా తొలిసారిగా ముస్లింలకు రిజర్వేషన్లు మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వలనే జరిగిందని చెప్పుకోవటానికి ఆయన కుమారుడిగా గర్వపడుతున్నానని, నాన్న ముస్లింసోదారులు, మైనార్టీలపట్ల ఒక అడుగు ముందుకేస్తే, ఆయన కొడుకుగా మీ జగన్ రెండు అడుగులు ముందుకేస్తున్నాడని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.. వైకాపా ప్రభుత్వంలో పదవులు, సంక్షేమంలో ఏరకరంగా చూసుకున్నా.. స్పష్టమైన మార్పులు కన్పిస్తాయని చెప్పారు. శుక్రవారం గుంటూరు నగరంలోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఏర్పాటుచేసిన మైనార్టీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యాదినోత్సంలో సిఎం జగన్ పాల్గొన్నారు. ఈసందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ముస్లిం , మైనార్టీలను ఉద్దేశించి సిఎం సుదీర్ఘ ప్రసంగంచేశారు. మనసు నిండా ఆప్యాయతలు పంచిపెడుతున్న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నా ప్రతి మైనార్టీ సోదరులకు, నా ప్రతిమైనార్టీ అక్కచెల్లెమ్మలకు మీ సోదారుడు , స్నేహితుడు , మీ కుటుంబ సభ్యుడు మీ జగన్ ప్రేమపూర్వక అస్సలామ్ అలైకుమ్..అని పేర్కొన్నారు. జాతీయ విద్యాదినోత్సవం, మైనార్టీ సంక్షేమ దినోత్సవం భారతదేశపు తొలివిద్యాశాఖ మంత్రిగా ఈ దేశంలోనే అనేక ప్రతిష్టాత్మక విద్యా సంస్థలను స్థాపించి భారతరత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతిని జరుపుకుంటున్నామని అన్నారు. అబుల్ కలామ్ ఆజాద్ దేశానికి తొలి విద్యాశాఖమంత్రిగా 1947 నుంచి 1958 వరకు అందించిన సేవలు గుర్తుచేసుకుంటూ ఆయన జయంతిని జాతీయవిద్యాదినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ఆ మహనీయుని జయంతిని మైనార్టీస్‌డేగా నాటి సిఎం నాన్నగారు వైఎస్ రాజశేఖరరెడ్డి తొలిసారిగా 2008లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రకటించారని గుర్తుచేశారు. గత ప్రభుత్వ హయాంలో కనీసం మైనార్టీలు మంత్రి పదవి ఇవ్వటానికి కూడా మనసురాలేదని అన్నారు. అటువంటి పరిస్థితినుంచి ఈ రోజు వైకాపా ప్రభుత్వంలో ఏరకంగా ఉప ముఖ్యమంత్రి పదవిలో మైనార్టీ సోదరుడు ఉన్నారంటే మార్పు ఏవిధంగా ఉందో గమనించాలని కోరుతున్నానని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ముస్లిం మైనార్టీలకు పలానా మంచి చేయాలనే తపన, తాపత్రయం కన్పించలేదన్నారు. ఎన్నికల సమయంలో ఓట్లు కోసం తప్ప. .ముస్లిం సంక్షేమానికి గత ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చాక మరుసటి రోజు నుంచే ప్రతి అడుగు కూడ మంచి చేయాలి.. ఆ మంచితో ప్రతి గుండెలో చిరస్థాయిగా నిలబడిపోవాలని అడుగులు వేస్తున్నామన్నారు. ఈ మార్పు చూడమని కోరుతున్నానని అన్నారు. వైకాపా ప్రభుత్వం ఏర్పడ్డాక 2019 జూన్ నుంచి ఈ ఏడాది అక్టోబర్ వరకు వివిధ పథకాల కింద కేవలం డీబీటీ విధానంతో ఎక్కడా లంచాలు, వివక్ష లేకుండా కేవలం బటన్ నొక్కుతున్నామని, నా అక్కచెల్లెమ్మల కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాల్లోకి సంక్షేమ సాయం నేరుగా వెళ్లిపోతుందన్నారు వ్యవస్థలో గొప్ప మార్పు చోటుచేసుకుంటోందన్నారు. కేవలం ఈ మూడు సంవత్సరాల నాలుగునెలల కాలంలోనే డీబీటీ పద్ధతి ద్వారానే 44,13,773 మైనార్టీ కుటుంబ సభ్యుల ఖాతాల్లోకి నేరుగా రూ.10,309 కోట్లు జమ చేయటం జరిగిందన్నారు. నాన్ డీబీటీ పద్ధతిలో చూసుకుంటే, నాన్ డీబీటీ పద్ధతిలో మరో 16,41,622 మైనార్టీలకు సంబంధించి మరో రూ.10వేల కోట్లు మేలు జరిగిందన్నారు. కేవలం ఇళ్లకు సంబంధించిన ఒక్క విషయంలోనే అక్షరాలా రూ.9,400 కోట్లు అక్క చెల్లెమ్మల చేతుల్లో పెట్టగలిగామన్నారు. ఇలా దేవుడి దయతోనే ఇవన్నీ సాధ్యమయ్యాయని చెప్పారు.

గత ప్రభుత్వ హయాంలో 2014-19వరకు మైనార్టీల సంక్షేమం కోసం చేసిన ఖర్చు కేవలం రూ.2,664కోట్లతో ఉండగా, తమ ప్రభుత్వంలో చేసిన రూ.20వేల కోట్లను పోల్చి చూసుకోవమని సవిన యంగా మనవి చేస్తున్నానని అన్నారు. ప్రతి ముస్లిం చెల్లి, తమ్ముడు చదువుకోవాలని అన్నారు. దేశంతో కాదు ప్రపంచంతో పోటీపడి వీళ్ల గెలవాలని, అలా గెలవాలంటే కచ్చితంగా చదువులనే అస్త్రం వీరి చేతుల్లో ఉండాలని అన్నారు. ఆమేరకు విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రతి ఒక్కరినీ చదవించటంతోపాటు ఉర్దూను కూడా నేర్పిస్తూ, మరోవైపున ఇంగ్లీషులో కూడా తర్ఫీదు ఇచ్చే కార్యక్రమం చేస్తున్నామన్నారు. ప్రపంచంతో పోటీపడి గెలవాలనే ఆరాటంతో అడుగులు వేస్తున్నామన్నారు. మైనార్టీ తోఫాలో పదో తరగతి సర్టిఫికెట్ అనే నిబంధన ఉంటే పదో తరగతి వరకు చదువు తారని, పది పూర్తయిన తర్వాత పైచదువులకు కూడ వెళ్తారన్నారు. చదువుకుంటారనే మంచి ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమంచేస్తున్నామని తెలి పారు. అదేవిధంగా వక్ఫ్‌బోర్డు ఆస్తులను రక్షించాలని ప్రతి అడుగు వేస్తున్నామని సిఎం తెలిపారు. రాష్ట్రంమొత్తం మీద 65,786 ఎరకాల వక్ఫ్ భూమి ఉండగా,పలుచోట్ల అన్యాక్రాంతమైన పరిస్థితులు కన్పిస్తున్నాయని తెలిపారు. వీటిని ఒక పద్ధతి ప్రకారం తిరిగి బోర్డుకు ≫2


శుక్రవారం గుంటూరులో సిఎం జగన్‌కు జ్ఞాపిక అందిస్తున్న ముస్లిం నేతలు


కాణిపాకం పట్నం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం


# పాల ట్యాంకర్‌ను ఢీకొన్న కారు

### కాణిపాకం పట్నం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### ముగ్గురు దుర్మరణం

**తవణంపల్లి, నవంబరు 11 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా తవణంపల్లిమండలం కాణిపాకం పట్నం సమీపంలోని తిరుపతి-బెంగళూరు జాతీయ రహదారిపై శుక్రవారం మధ్యాహ్నం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు దుర్మరణం పాలయ్యారు. జాతీయరహదారిపై ఆగివున్న ట్యాంకర్‌ను వెనుకవైపు నుండి అతివేగంగా వచ్చిన కారు ఢీకొనడంతో భార్య,భర్తతో పాటు కుమారుడు అక్కడికక్కడే మృతిచెందారు. ఒంగోలుజిల్లా నాగులపాడు మండలం ముప్పాల గ్రామంకు చెందిన ఆంజినేయులు కుమారుడు అద్దంకి అశోక్‌బాబు(33) ఉద్యోగ రీత్యా బెంగళూరులో నివాసం వుంటున్నాడు. ఇతను శుక్రవారం భార్య మౌనిక(29), కుమారుడు ప్రభావ్(3) లతో కలిసి సొంత కారులో తమ స్వగ్రామంకు బయలుదేరారు. ఈ నేపథ్యంలో కాణిపాకం పట్నం వద్ద తిరుపతి-బెంగళూరు జాతీయ రహదారిలోని సర్వీసు రోడ్డులో ఆగివున్న పాల ట్యాంకర్‌ను అతివేగంగా వెళ్లి వెనుకవైపు నుండి ఢీకొన్నాడు. ఈ సంఘటనలో కారు పూర్తిగా నుజ్జునుజ్జు కాగా అందులో ప్రయాణిస్తున్న అశోక్‌బాబు, భార్య మౌనిక,కుమారుడు ప్రభవ్‌లు అక్కడికక్కడే ≫2

# రాజీవ్ హత్యకేసు నళిని, మరో ఐదుగురికి విముక్తి



### దోషు లందరిని విడుదల చేస్తూ 'సుప్రీం' సంచలన తీర్పు

### మూడు దశాబ్దాలుపైగా శిక్షలు అనుభవించిన నిందితులు
### పేరరివలన్ విడుదలకు గతంలోనే ఆదేశాలు
### తాజాగా నళిని, రవిచంద్రన్, రాబర్ట్, జయకుమార్, మురుగన్, శాంతన్‌కూ విముక్తి ప్రసాదించిన 'సుప్రీం'




**న్యూఢిల్లీ, నవంబరు 11:** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్య కేసులో సుప్రీంకోర్టు శుక్రవారం కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో జీవితఖైదు అనుభవిస్తున్న దోషుల ముందస్తు విడుదలకు సర్వోన్నత న్యాయస్థానం అంగీక రించింది. దోషులు నళిని సహా ఆరుగురిని విడుదల చేయాలని ఆదేశించింది. ఈ కేసులో మూడు దశాబ్దాలకుపైగా జైలు శిక్ష అనుభ వించిన దోషి ఎ.జి.పేరరివాళన్‌కు విడుదల చేయాలని ఈ యేడాది మే 18న సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే. ఆర్టికల్ 142 కింద అసాధారణ అధికారాలను ఉపయోగించి సుప్రీం ఈ ఆదేశాలను వెలువరించింది.ఈ నేపథ్యంలో తమను కూడా ముందస్తుగా విడు ≫2


1991 మే 21 రాత్రి శ్రీపెరంబుదూర్‌లో ఆత్మాహుతి దాడి జరగడానికి కొద్ది క్షణాల ముందు థాను అనే బాంబర్ రాజీవ్ గాంధీని కలుసుకున్న దృశ్యం (ఫైల్)

# 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'లో రాష్ట్రం నంబర్ వన్

### ఆసియాలోనే అతిపెద్ద సుగంధద్రవ్యాల తయారీ ప్లాంట్

### 200కోట్లతో 6.2 ఎకరాల్లో ఏర్పాటు,1500మందికి ఉపాధి: సిఎం జగన్


శుక్రవారం పల్నాడుజిల్లా యడ్లపాడు మండల పరిధిలోని వంకాయలపాడు, మైదవోలు పంచాయితీల పరిధిలో ఐటిసి గ్లోబల్ స్పైసస్ ప్రాసెసింగ్ ఫెసిలిటీ యూనిట్‌ను ప్రారంభించిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

**యడ్లపాడు(పల్నాడు జిల్లా) నవంబరు 11, ప్రభాతవార్త :** గత మూడు సంవత్సరాల నుంచి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో వరుసగా అంధ్రప్రదేశ్ దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలుస్తోందని, పరిశ్రమలను పెట్టేవాళ్ల అభిప్రాయాలను కూడా అడిగి పరిగణనలోకి తీసుకున్న తర్వాతే ఈజ్ అఫ్ డూయింగ్ బిజినెసె మార్కులు ఇస్తున్నారు అని, ఇటువంటి పరిస్తితుల్లో అంధ్రప్రదేశ్ మూడు సంవత్సరాలుగా ఈజ్ అఫ్ డూయింగ్ బిజినెస్‌లో వరుసగా నెంబర్ వన్ స్దానం తీసుకోవడం గొప్ప మార్పునకు నిదర్శమని, ఇక్కడ ఈజ్ అఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మాట్లాడవల్సిన అవసరం ఉందని, దీని నుంచి నేను మాట్లాడటం కన్నా ఐటీసి చైర్మన్ సంజీవ్ పూరి అంధ్రప్రదేశ్ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి గొప్పగా మాట్లాడారని, అయన నుంచి ఈ మాటలు రావడమే అంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రతి అధికారికి గొప్ప క్రెడిట్ వచ్చిందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహనరెడ్డి పేర్కొన్నారు. పల్నాడు జిల్లా యడ్లపాడు మండల పరిధిలోని వంకాయలపాడు, మైదవోలు పంచాయితీల పరిధిలో ఉన్న స్పైసస్ పార్కులో ఐటీసీ సంస్ద ఏర్పాటు చేసిన గ్లోబల్ స్పైసస్ ప్రాసెసింగ్ ఫెసిలిటీ యూనిట్‌ను శుక్రవారం సీఎం వైయస్ జగన్‌మోహనరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ వేలాదిమంది రైతులకు మేలు చేసే ఇంత మంచి పరిశ్రమ ఏర్పాటు చేసినందుకు ఐటీసీ బృందానికి అభినందనలు తెలిపారు. ఐటీసీ గ్లోబల్ స్పైసస్ ప్లాంట్ ఇవాళ ఇక్కడ ప్రారంభం అవుతుందని, దాదాపు 200కోట్ల పెట్టుబడి, ఏటా 20వేల టన్నుల మిర్చితో పాటు మరో 15రకాల సుగంధ ద్రవ్యాలను ప్రాసెస్ చేసి ఇక్కడ నుంచి ఎగుమతి చేస్తుందన్నారు. ఐటీసీ స్పైసస్ ప్లాంట్ ప్రత్యక్షంగా, పరోక్షంగా 1500మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు.

**3450కోట్లతో 26 జిల్లాల్లో పుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు :** ఇటువంటి పుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు మరిన్ని రావాలని ఇప్పటికే కార్యాచరణ చేశాం. 26 జిల్లాలు ఏర్పాటు చేశాం. ప్రతి జిల్లాలో రైతులు స్థానికంగా పండించే పంటలన్నింటికీ మెరుగైన ధర రావాలి. రైతులకు ఇంకా మెరుగైన పరిస్థితులు ≫2

# మరో నాలుగు రోజుల్లో ప్రపంచం @ 800కోట్లు

### అత్యధిక స్థాయికి చేరుకోనున్న జనాభా

### ఐక్యరాజ్య సమితి వెల్లడి

**న్యూఢిల్లీ, నవంబరు 11:** నవంబరు 15 నాటికి ప్రపంచ జనాభా 8బిలియన్లకు చేరుకుంటుందని ఐక్యరాజ్య సమితి అంచనావేసింది. అంతేకాదు, 2023 నాటికి చైనాను వెనక్కి నెట్టి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ నిలుస్తుందని పేర్కొంది. ఈ యేడాది జులై 11న ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా విడుదల చేసిన యుఎన్ వరల్డ్ పాపులేషన్ ప్రాస్పెక్ట్స్ 2022లో ఈ అంచనా వేసింది.ఈ ≫2

వార్త

మానవాళికి అద్భుతాలపైన గల అభిలాషయే మూఢనమ్మకాలకు హేతువు.

–ఎసెన్‌బర్గ్

– డేవిడ్ హ్యూమ్

# నేరప్రవృత్తిని కట్టడి చేయలేమా?


చదువు సంధ్యలు పెరిగే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పులు రావాలి. సభ్యతాసంస్కారం పెరగాలి. సాంకేతికంగా అభివృద్ధిచెందిన ఆధునిక పరిజ్ఞానం ఆర్జించేకొద్దీమంచి ఏదో, చెడుఏదో గ్రహించే విచక్షణాజ్ఞానం పెరగాలి. కానీ దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామే మోననిపిస్తున్నది. దేశవ్యాప్తంగా ఇటీవల జరిగిన, జరుగుతున్న సంఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలు సభ్య సమాజం తలవంచుకునేలా చేస్తున్నాయి. కొన్ని సంఘటనలు ఉలిక్కిపరుస్తున్నాయి. మనుషుల ప్రాణాలకే విలువ లేకుండాపోతున్నది. మానవ సంబంధాలనుకూడా పక్కన బెట్టి కర్కశంగా వ్యవహరిస్తున్నారు. మానవత్వం కనుమరుగై రాక్షసత్వంతో వ్యవహరించి గడ్డిపరకను పొలం నుంచి పీకివేసినట్లు అతికిరాతకంగా మట్టుపెడుతున్నారు. చిన్నచిన్న కారణాలు కూడా హత్యలకు దారితీస్తున్నాయి. మరొకపక్క కన్నుకు కన్ను, కాలుకు కాలు అనే అటవీ న్యాయాన్ని కూడా అమలు చేసేందుకు ఏమాత్రం వెనుకాడడం లేదు. మొన్న హైదరాబాద్ శివారులోని నేరెడ్‌మెట్ ప్రాంతంలో రెండేళ్ల కుమారుడు అల్లరి చేస్తున్నాడని కోపంతో ఊగిపోయిన తండ్రి విచక్షణమరిచి కొట్టిచంపాడు. ఇక తమిళనాడులో వెలుగు చూసిన సంఘటన అసలు సమాజం ఎటుపోతుందోననే ఆవేదన చెందక తప్పదు. కన్నతల్లిపైనే దాడిచేసి సజీవంగా పూడ్చివేశాడు ఓ కిరాతకుడు. తమిళనాడులోని విల్లుపురం జిల్లా మొగయూర్ సమీపంలో సితమూర్‌లో యశోద తన కుమారుడు శక్తివేలుతో కలిసి ఉంటున్నది. శక్తివేలు చర్యలకు విసిగివేసారిన ఆయన భార్య పిల్లలతోసహా పుట్టింటికి వెళ్లిపోయింది. ఇక కొడుకును వదిలి వెళ్లలేక ఆయనకు వండిపెట్టుకుంటూ తల్లి యశోద కాలం గడుపుతున్నది. మొన్న మంగళవారం రాత్రి మద్యంమత్తులో వచ్చిన శక్తివేలు తల్లితో గొడవపడి దాడిచేశాడు. ఆయన కొట్టిన దెబ్బలకు స్పృహకోల్పోయింది. మద్యంమత్తులో ఉన్న శక్తివేలు చనిపోయిందని ఇంటివెనుకనే ఒక గుంత తీసి రాత్రికిరాత్రే పూడ్చిపెట్టేశాడు. అయితే విషయం తెలుసుకున్న ఇరుగుపొరుగువారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు గుంత తవ్వి యశోదను బయటకు తీసేసరికి ఆ మాతృమూర్తి ప్రాణాలు మట్టిలో కలిసిపోయాయి. మొన్న ఒక ప్రబుద్ధుడు కన్న తండ్రినే దారుణంగా హత్యచేశాడు. ఇలాంటివి దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో తరుచుగా జరుగుతున్నాయి. ఇక వివాహేతర సంబంధాల కారణంగా జరుగుతున్న నేరాలు బాగా పెరిగిపోతున్నాయి. భార్యను అడ్డుతొలిగించేందుకు కొందరు భర్తలు హత్యలకు ఒడిగడుతుంటే, భర్తలను అడ్డుతొలగించుకునేందుకు భార్యలు కూడా ఇలాంటి ఘాతుకాలకు పాల్పడుతున్నారు. అంతకుముందు ఒకసారి గచ్చిబౌలి ప్రాంతంలో ఒక మహిళను ముక్కలుముక్కలుగా నరికి సంచిలో మూటకట్టిపడేశారు. చనిపోయింది ఎవరో కూడా తెలుసుకోవడం పోలీసులకు సవాల్‌గా మారుతున్నది. హైదరాబాద్ శివారు ఉప్పల్ ప్రాంతంలో మూడు నెలల చిన్నారి తలను నరికి గుర్తుతెలియని వ్యక్తులు ఒక ఇంటిభవనంపై పడవేసిన సంఘటన అప్పట్లో కలకలం రేపింది. క్షుద్రపూజల కోసం పాపను బలి ఇచ్చి ఉంటారని అనుమానాలు కూడా వ్యక్తమయ్యాయి. గతంలో కడపజిల్లా పొద్దుటూరులో జరిగిన హత్య ఇప్పటికీ మరిచిపోలేకపోతున్నారు. న్యాయస్థానానికి, పోలీసు స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఒక వ్యక్తిని కిందపడేసి మరికొందరు కదలకుండా పట్టుకోగా ఇంకొక వ్యక్తి గొడ్డలితో చనిపోయేవరకు నరికి తాపీగా నడుచుకుంటూపోయాడు. వందలాది మంది చూస్తుండగా అటు ట్రాఫిక్ ఆగి ఉన్నసమయంలో పట్టపగలు ఈ సంఘటన జరిగితే ఏ ఒక్కరు ఆపే ప్రయత్నం చేయకపోగా సెల్‌ఫోన్‌లో వీడియోలు తీశారు. ఇలా వెంటాడి, వేటాడి కర్కశంగా చంపుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. నేరప్రవృత్తి పెరుగుతున్న మాట వాస్తవమే కావచ్చు. క్షణికావేశాలకు, మద్యం, మాదకద్రవ్యాలు తోడవుతున్నమాట కూడా నిజం. మాదకద్రవ్యాలను నియంత్రించడంలో విఫలమవుతున్న పాలకులు మద్యం విషయంలో పెంచిపోషిస్తున్నారు. ఇక చట్టాల్లోఉన్న లోపాలు కూడా నేరస్తుల్లో చట్టంపట్ల భయం,భక్తి సన్నగిల్లేలా చేస్తున్నాయి. దీనికితోడు దర్యాప్తుల్లో పోలీసులు అంత సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నారు. గతంలో కంటే ప్రస్తుతం శిక్షలశాతం పెరిగినా ఇంకా లక్ష్యాన్ని చేరుకోలేదనే చెప్పొచ్చు. దర్యాప్తులు, విచారణలో జరుగుతున్న జాప్యాలు ఒక కారణం కాగా, అవినీతి, ఆశ్రిత పక్షపాతం, రాజకీయ జోక్యం కూడా కేసులు వీగిపోవడానికి కారణాలౌతున్నాయి. పాశ్చాత్యమోజులో పడి మన సంస్కృతి, సంప్రదాయాలను విస్మరించి మంచి, చెడులను పట్టించుకోకుండా మాదకద్రవ్యాల మత్తులోపడి జోగుతూ ఏం చేస్తున్నారో దిక్కుతెలియని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్న యువకుల సంఖ్య తక్కువేమీ కాదు. ఇలాంటి వారే చేయరాని, చేయకూడని పనులు చేస్తూ పతనం అంచుకు చేరుకుంటున్నారు. తాజాగా తమిళనాడులో జరిగిన సంఘటన ఇందుకు ఉదాహరణగా చెప్పొచ్చు. శాంతిభద్రతలను కాపాడే విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన తరుణమిది. పోలీసులంటే నేరగాళ్లకు సింహస్వప్నంలా ఉండాలి. చట్టం నుంచి తప్పించుకోలేమని, ఏళ్లతరబడి జైళ్లలో మగ్గాలనే భయం ఉండాలి. ఈ నేరాలు నియంత్రించడంలో త్రికరణశుద్ధిగా వ్యవహరించ డంతో పాటు పాలకులు కూడా రాజకీయాలకు అతీతంగా వ్యవహరించితే తప్ప ఈ దారుణాలు ఆగే పరిస్థితి కన్పించడం లేదు.

> రచయిత మేధావిలా ఆలోచించాలి. కానీ సగటు మనిషికి అర్థమయ్యేంత సులువుగా రాయాలి.



అరిస్టాటిల్

> నమ్మకంతో సేవకునికి రహస్యాలు చెప్పడమంటే క్రమంగా అతనిని యజమానిగా మార్చుకోవడమే అవుతుంది.



డ్రైడెన్

## ప్రజావాక్కు

### సర్టిఫికెట్లు ఆపొద్దు

రాష్ట్రంలో ఇంటర్మీడియేట్, డిగ్రీ ఉన్నత విద్య, వృత్తి విద్యా కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రభుత్వం ఇంకా చెల్లించాల్సి ఉంది. సర్కారు ఒక యేడాది విడుదల చేసి మరోసంవత్సరం నిధులు మంజూరు చేయకపోవడంతో ఆయాకళాశాల్లోని విద్యార్థులు ఒర్జినల్, జిరాక్స్ ధృవపత్రాలు ఇవ్వకుండా విద్యాసంస్థల యాజమాన్యం విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తోంది. కాలేజీ, లైబ్రరీ, స్పెషల్‌ఫీజు పేరిట ఫీజులుచెల్లించాలని ఆపుతున్నాయి. ప్రైవేట్ ఉద్యోగాల కోసమైనా సర్టిఫికెట్ల పరిశీలన కోసం కనీసంజిరాక్స్ పత్రాలు ఇవ్వడంలేదు. సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందికి పెట్టడంబాధాకరం. ఫీజుల పేరిట సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఆయా కళాశాలలు ఇబ్బంది పెట్టొదని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను బేఖాతరు చేస్తున్నాయి. విద్యార్థుల నుంచి ముక్కుపిండి వసూలు చేస్తున్నాయి. ప్రభుత్వం ఉన్నత విద్యా మండలి, ఆయాకళాశాలలపై చట్టరీత్యాచర్యలు తీసుకోవాలి. ఇబ్బందిపెట్టే విద్యాసంస్థలకు నోటీసులు జారీ చేయాలి.

-తలారి గణేష్, వెల్లంకి యాదాద్రి జిల్లా

### సమైక్యపోరాటమే పరిష్కారం

ఇప్పటం గ్రామంలో అక్రమంగా ఇళ్ల కూల్చివేతపై జనసేన ఘాటుగా స్పందిస్తే మిత్రపక్షమైన బిజెపిలో కనీస స్పందన కరవైంది. రాష్ట్రంలో అరాచక పాలనకి వ్యతిరేకంగా జనసేన శ్రేణులు పోరాటం చూస్తుంటే మిత్రపక్షంగా ఉన్న బిజెపి వారు పాలకపక్షంతో లాలూచి రాజకీయం చేస్తూ ఏ సందర్భంలోనూ జనసేనకు కనీసం తన సంఘీభావాన్ని తెలపడానికి కూడా ముందుకు రావడం లేదు. ఇప్పటికైనా జనసేన అధినేత తన మిత్రులెవరో, మిత్రులుగా నటిస్తున్నదెవరో సమీక్షించుకోవాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### గవర్నర్ స్థానం వివాదాలకు నెలవు!

కేరళలోప్రభుత్వానికి, గవర్నర్‌గారికి మధ్య వివాదం పెరుగుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో అక్కడి కేబినెట్ ఒక ఆర్డినెన్స్ తీసుకువచ్చింది. విశ్వవిద్యాలయాల ఛాన్సలర్‌గా గవర్నర్‌నితొలగిస్తున్నట్టు ఆఉత్తర్వుల ఆమోదంగవర్నర్ పేరు మీదుగానే జరగాల్సి ఉన్నందున ఆయనేసంతకం పెట్టాల్సి ఉంటుంది. కాబట్టిప్రభుత్వం ఆయన్నేఅభ్యర్థిస్తోంది. తనకు తానే ఆఛాన్సలర్ కుర్చీ నుండి తొలగించుకునే ఆర్డినెన్స్‌కు సంతకం చేసి ఆమోదించమని. చిత్రంగా ఉంది కదూ! ఘ్య వారధిగా ఉండాల్సిన గవర్నర్ స్థానం ఇలా వివాదాలకు నెలవు కావడం శ్రేయస్కరం కాదు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### భూతాపం తగ్గింపునకు కట్టుపడాలి

రాబోవు దశాబ్దకాలంలో భూతాపం తగ్గింపునకు అగ్రదేశాలు సహా అన్ని దేశాలు కట్టుపడాలి. ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఈజిప్ట్‌లో జరుగుతున్న వాతావరణ సదస్సులో ప్రధానంగా గ్లోబల్‌వార్మింగ్‌ప్రభావం, గ్రీన్‌హౌస్ వాయువులతగ్గింపు, భూతాపం తగ్గించేందుకు వివిధ దేశాలు భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించి భూమిపై ఉష్ణోగ్రతల నియంత్రణకు కృషి చేయాలి. గతంలో ప్యారిస్‌ఒప్పందం అమలు 1. డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్ర తలను తగ్గించే లక్ష్యానికి అగ్రదేశాలు ఏమాత్రం ప్రయత్నం చేయలేదు. ఐక్యరాజ్యసమితి కూడా అగ్రదేశాల వైపు కన్నెత్తి చూడడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వివిధ దేశాల ప్రభుత్వాధినేతలుకూడా తమరాజకీయ ప్రయోజనాలను పక్కన పెట్టి భూతాపంతగ్గింపునకు నూరుశాతం కట్టుపడాలి. కాలుష్యాన్ని వెదజల్లే పారిశ్రామిక సంస్థలపై ఉక్కుపాదం మోపాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ప్రభుత్వ అలసత్వం

గుజరాత్ మోర్బి వద్ద తీగల వంతెన కూలిన దుర్ఘటన ఇటీవలి చరిత్రలో కనీవిని ఎరుగనిది. బ్రిటిష్‌కాలం నాటి ఈ వంతెనకు ఇటీవల మరమ్మతులు చేసి కొద్ది రోజుల క్రితమే రాకపోకలకు అనుమతించారు. ఈ వంతెనకు పూర్తిస్థాయిలో మరమ్మతులు జరగకుండానే ట్రాఫిక్‌కి అనుమతించారన్న ఆరోపణలు దురదృష్టకరం. తీగలవంతెన అతిసున్నితమైనది. అయినప్పుడు ఇంకా ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాల్సింది. ఒకసారి వంద మందిని మాత్రమే అనుమతించగల వంతెనపైకి ఐదువందల మందిని అనుమతించడంఅధికారుల నిర్లక్ష్యవైఖరికి నిదర్శనం. ఈవంతెన మరమ్మతులను హడావుడిగా పూర్తి చేశారనీ, పెద్దఎత్తున అవినీతిచోటుచేసుకుందని, పూర్తిస్థాయి పరీక్షలు నిర్వహించకుండానే సందర్శకుల అనుమతికి తెరిచారన్న కథనాలపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయి విచారణ జరిపించాలి. పురాతన కట్టడాలపై ఏ ప్రభుత్వమైనాఅలసత్వం ప్రదర్శించడం సరికాదు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఒక్క క్షణం ఆలోచించండి!

ఈ మధ్యకాలంలో కొందరు ఒంటరిగా బస్టాప్‌లలో ఉన్న ఆడ వాళ్లతో అసభ్యంగా ప్రవర్తిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారు కొందరు ఆడవాళ్లు ధైర్యంగా ఇటు వంటి వారికి బుద్ధిచెబుతున్నా, చాలామంది ఎందుకొచ్చిన గొడవలే అని మౌనంగా భరిస్తున్నారు. ఇలా ఆడవాళ్లను వేధించే వాళ్లు ఇలాంటి పరిస్థితి తమ తోబుట్టువులు, కుటుంబ సభ్యులకు ఎదురైతే ఎలా ఉంటుందో ఒక్కసారి ఆలోచిస్తే ఇక ఇటువంటి తప్పు ఎప్పుడూ చేయరు.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విశ్వసనీయత లోపమే కాంగ్రెస్‌కు శాపం!

**కాంగ్రెస్ పార్టీ నేటికీ సజీవంగా ఉందంటే మొన్నటి మునుగోడు ఎన్నికల్లో అభ్యర్థికి ఇరవైమూడువేల ఓట్లకుపైగా వచ్చాయంటే ఆనాడు స్వాతంత్య్రసమరంలో పెద్దలుచేసిన త్యాగం, ఆతర్వాత ఇందిరాగాంధీ పేదప్రజల అభ్యున్నతికి చేపట్టిన సంస్కరణలు నేటికీ కొన్నివర్గాల మనస్సుల్లో స్థానంసంపాదించిపెట్టాయి. ఆ వర్గాలుకూడా కొందరి నాయకులచేష్టలతో, ప్రవర్తనలతో క్రమేపీదూరమైపోతున్నాయి. పార్టీ బలహీనమైపోతున్నది. ఇప్పటికైనా కాంగ్రెస్‌పెద్దలు ఆలోచించాలి. తమను ఒకనాడు ఆదరించిన వర్గాలే ఇప్పుడెందుకు దూరమవుతున్నాయో, విశ్వసించడంలేదో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసు కుంటే వారికేఅర్థమవుతుంది. ఆ కోణంలో ఆలోచించకుండా తమగొప్ప తమకు తుమ్మెద.. అన్నట్లు వ్యవహరించుకుంటూ ముందుకుపోతే రాబోయేరోజుల్లో జెండాపట్టుకోవడానికి కూడా మనిషి దొరక్కపోవచ్చు.**

దామెర్ల సాయిబాబ

ఓటమి అనేది కుంగిపోవాల్సిందికాదు. మరింత మెరుగైన స్థితికి చేరుకోవడానికి పనికివచ్చే నిచ్చెన అన్నారు పెద్దలు. ఎంతో అనుభవంతో చెప్పిన మాటలు అవి. గతంలో ఎందరో పెద్దలు పరాజయంపాలై అందులో నుంచి పాఠాలు నేర్చుకొని తిరిగి నూతనోత్సాహంతో కదనరంగంలోకి దిగి లక్ష్యాన్ని సాధించారు. అయితే పరాజయం పాలుకావడానికి కారకులు, కారణాలు, తప్పిదాలు, పొరపాట్లు కూలంకషంగా చర్చించి భవిష్యత్తులో అలాంటివి మళ్లీమళ్లీ దొర్లకుండా చర్యలు చేపట్టి ముందుకు అడుగులు వేసిన నాడే అవి నిచ్చెనలా పనిచేస్తుంది. లక్ష్యాలను సాధించగలుగుతారు. తెలంగాణలో వరుసగా అవమానకర పరాజయాల పాలవుతున్న తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీ ఆ దిశలో అడుగులు వేయకపోవడం దురదృష్టకరం. గత ఏడెనిమిదేళ్లుగా కాంగ్రెస్‌పార్టీ తెలుగురాష్ట్రాల్లో గడ్డుపరిస్థితి ఎదుర్కొంటున్నది. 2014 అసెంబ్లీ ఎన్నికల నుండి వరుసపరాజయాలపాలు కావడానికి కారణాలు ఏమిటి? కారకులు ఎవరు? ఎక్కడ పొరపాట్లు జరుగుతున్నాయి? తదితర అంశాలు లోతుగా చర్చించి ఈ ఓటములతో గుణపాఠాలు నేర్చుకొని అడుగులువేయాలి. కానీ ఆకోణంలో రాష్ట్రనేతలు కానీ, అటు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ అధిష్టానవర్గం కానీ అంతగా ఆలోచించడం లేదేమోననిపిస్తున్నది. గెలుపు ఓటములు సహజమే కావచ్చు. కానీ అవమానకర వరుస పరాజయాల మాటేమిటి? ఇవన్నీ పట్టించుకోకుండా ఎన్నికల లోపాలు, అధికార దుర్వినియోగం, మద్యం, డబ్బు పంపిణీ వంటి పరనిందలతో కాలం గడుపుతున్నారేమోననిపిస్తున్నది. మొన్నటి మునుగోడు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఘోరపరాయజంపాలైంది. 2018 ఎన్నికల్లో తొంభై ఏడువేలకుపైగా ఓట్లుసాధించి విజయదుందుభి మోగించినకాంగ్రెస్ పార్టీ ఈసారి అదే మునుగోడులో ఇరవైమూడువేల తొమ్మిది వందలకు పరిమితమై డిపాజిట్ గల్లంతయిందంటే ప్రజలకు ఎంత దూరమైపోతున్నదో అర్థం చేసుకోవచ్చు. మొన్న హుజురాబాద్‌లో అదే పరిస్థితి. అది కాంగ్రెసు సీటుకాదని సర్ది చెప్పుకొన్నారు. కానీ అంతకు ముందు సాధారణఎన్నికల్లో వచ్చిన ఓట్లు ఎన్ని? ఉప ఎన్నికల్లో వచ్చిన ఓట్లుఎన్నో పరిశీలిస్తే వారి మనసులకే అర్థమవుతుంది. మునుగోడు ఎన్నికలు అటు బిజెపి, ఇటు టిఆర్‌ఎస్ ప్రతిష్టాకరంగా తీసుకున్నాయి. ఎలాగైనా మును గోడు కైవసం చేసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి, టిఆర్‌ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పటిష్టమైన వ్యూహాన్నే రూపొందించారు. పద్నాలుగు మందిపైగా మంత్రులు, ఎనభై మందికి పైగా శాసన సభ్యులతోపాటు పార్టీ యంత్రాంగాన్ని మొత్తాన్ని మోహరించారు. మరొకపక్క నిరుపేద, రైతులకు, వృద్ధులకు చేయూతనిచ్చేవృద్ధాప్య పింఛన్, రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మి లాంటి పథకాలతో పాటు ఇరవై నాలుగు గంటలు కరెంటు నిరంతరాయంగా అందివ్వడం లాంటి కార్యక్రమాలు ప్రకటించి అమలు చేస్తున్నారు. చేసినవి, చేయబోయేవి చెబుతూ ఇంటింటికి వెళ్లి టిఆర్‌ఎస్ కార్యకర్తలు, నేతలు ప్రజలను తమదైన శైలిలో అభ్యర్థించారు. కొన్ని పథకాలు అసంపూర్తిగా ఉన్నా కళ్లముందు కన్పిస్తున్నాయి. మొత్తం మీద టిఆర్‌ఎస్ శ్రేణులు చావోరేవో అన్నట్లుగా మునుగోడుయుద్ధంలో పనిచేశారు. బిజెపి ఆస్థాయిలో లేకపోయినా గట్టి ప్రయత్నమే చేసింది. ముఖ్యంగా ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు గ్రామగ్రామానికి తిరిగి ఓటర్లను కలుసుకుని వారిని ఆకర్షించేందుకు గంటలతరబడి వారితో గడిపారు. కేంద్రమంత్రులు, పార్లమెంటు సభ్యులు పార్టీ పెద్దలు కాలికి బలపం కట్టుకొని తిరిగారు. కాంగ్రెస్‌కు సంబంధించి ఆ స్థాయిలో ప్రయత్నం జరగలేదని చెప్పొచ్చు. కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి దాదాపు ఒంటరిపోరు చేశారనే చెప్పొచ్చు. అప్పుడప్పుడు పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితోపాటు మరికొందరు నేతలు రోడ్‌షోలు, సభలు, కొన్ని సమావేశాల్లో ఆమెతోపాటుపాల్గొని ప్రసంగించినా కాంగ్రెస్ పార్టీకి ఆర్థిక, అంగబలం లోటుకన్పించింది. గెలుపుకోసం కాంగ్రెస్‌వాదులంతా సమైక్యంగా త్రికరణశుద్ధిగా పనిచేయలేదని చెప్పొచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా నల్గొండ జిల్లాలో బలం ఉన్న భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**ఒక్క మాట**

కీలకమైన ఈ తరుణంలో ముఖంచాటేసి విదేశీపర్యటనకు వెళ్లారు. ఇక పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై ఉన్న కోపంతో కొందరు, టిఆర్‌ఎస్‌తో ఉన్న లోపాయికారి సంబంధాలతో మరికొందరు, వ్యక్తిగత అవసరాల కోసం ఇంకొందరు, ఇలా కాంగ్రెస్ నేతలు ఏదో ముఖం చూపించి ప్రచారంలో హాజరేసుకున్నారే తప్ప మనస్ఫూర్తిగా కాంగ్రెస్ అభ్యర్థికి చేయూతనివ్వలేదని చెప్పొచ్చు. ఇలాంటి కారణాలు ఎన్నో కాంగ్రెస్‌పై విశ్వాసాన్ని సన్నగిల్లేలా చేశాయి. కాంగ్రెస్‌కు ఓటువేస్తే గెలిచిన తర్వాత ఏదో కారణాన్ని చూపి ప్రత్యర్థిపార్టీలో కలిసిపోతారనే ప్రచారం పట్ల ప్రజల్లో నమ్మకం రానురాను పెరిగి పోతున్నది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పద్దెనిమిది స్థానాలు గెలుచుకోగా ప్రస్తుతం ఐదుగురు ఎమ్మెల్యేలు మాత్రమే కాంగ్రెస్‌పార్టీలో ఉన్న విషయాన్ని పలువురు గుర్తుచేస్తున్నారు. అందుకే అన్నింటికంటే నమ్మకం అనేది ఎంతో ముఖ్యం. ఇది లోపించిన నాడు ఎన్నిమాటలు చెప్పినా, మరెన్ని పథకాలు ప్రకటించినా, నిరుపయోగం. విశ్వసనీయత అనేది ఒక సంఘటనతోనో, ఒక్కరోజులోనో ఏర్పడేదికాదు. ఎంతో కాలంగా నిశితంగా పరిశీలించి ప్రవర్తన, చెప్పేమాటలు, చేసే పనులు, అన్నింటిని బేరీజు వేసుకున్నతర్వాతనే ఒకవ్యక్తిపై అభిప్రాయం ఏర్పడుతుంది. నమ్మకం, విశ్వసనీయత ఏర్పర్చుకోవడం ఎంతకష్టమో, అది పోగొట్టుకోవడం అంత సులభం. ఒక్కక్షణం చాలు. విశ్వసనీయత లేకపోతే సాక్షాత్తు భగవంతుడు దిగివచ్చి చెప్పినా నమ్మరనే విషయాన్ని చెప్పడానికి ఎన్నో పౌరాణిక ఉదంతాలు ఉన్నాయి. వ్యాసభారతంలో సాక్షాత్తు శ్రీకృష్ణభగవానుడే ఈ విషయాన్ని లోకానికి చాటిచెప్పాడు. కురుక్షేత్ర యుద్ధంఅనంతరం పాండవులకు రాజనీతి బోధించమని శ్రీకృష్ణుడు అంపశయ్యపై ఉన్న భీష్మాచార్యున్ని కోరుతాడు. అవసాన దశలో ఉన్న తాను ఎలా చెప్పగలనని, మాట్లాడే శక్తి లేదని, అయినా తనకు అవేవీ గుర్తురావడం లేదని, తన అసక్తతను వ్యక్తంచేశారు. జ్ఞాపక శక్తితో పాటు సంపూర్ణ ఆరోగ్యం, అన్ని ఇస్తానని కృష్ణుడు కోరగా, అవన్నీ నాకు ఇచ్చి నాతో చెప్పించడం కన్నా మీరే చెప్పవచ్చుకదా అని భీష్మాచార్యుడు బదులిచ్చాడు. కౌరవ, పాండవుల పోరు జరుగుతున్నప్పుడు యుద్ధభూమిలోనే అర్జునుడికి భగవద్గీతబోధించాను. కానీ ప్రయోజనం లేకుండాపోయింది. మీ జీవిత అనుభవంతో రాజ నీతిని వడబోసి చెబితే అది వారికి ఉపయోగపడుతుంది. భావితరాల కోసం నిలిచిపోతుందని కృష్ణుడు భీష్ముడి ఔన్నత్యాన్ని చెప్పకనే చెప్పాడు. ఇచ్చిన మాటకోసం రాజ్యాన్ని త్యజించడమే కాదు ఆజన్మంతా బ్రహ్మచారిగా, ఆదర్శజీవితం గడిపిన భీష్ముడిపై పాండవులకే కాదు, ఆ సామ్రాజ్యంలోని ప్రజలకు కూడా అపారమైన విశ్వాసం, నమ్మకం. ఆ కారణంగానే భీష్ముడితో రాజనీతిని శ్రీకృష్ణుడు చెప్పించాడు. ఇది విశ్వసనీయతకు ఉన్న ఉదాత్తత. తెలంగాణలోనే కాదు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి విశ్వసనీయత తగ్గిపోతున్నది. కోల్పోయిన విశ్వసనీయతను తిరిగి సాధించేందుకు ప్రజల్లో అభిమానం పెంపొందించేందుకు ఇప్పుడిప్పుడే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందులో భాగంగానే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ జోడోయాత్ర ప్రారంభించారు. ప్రజల ఆదరణ లభిస్తున్నది కూడా. చివరిగా ఒక్కమాట. కాంగ్రెస్ పార్టీ నేటికీ సజీవంగా ఉందంటే, మొన్నటి మునుగోడు ఎన్నికల్లో అభ్యర్థికి ఇరవైమూడువేల ఓట్లకుపైగా వచ్చాయంటే ఆనాడు స్వాతంత్య్ర సమరంలో పెద్దలు చేసిన త్యాగం, ఆ తర్వాత ఇందిరాగాంధీ పేద ప్రజల అభ్యున్నతికి చేపట్టిన సంస్కరణలు నేటికీ కొన్ని వర్గాల మనస్సుల్లో స్థానం సంపాదించి పెట్టాయి. ఆ వర్గాలు కూడా కొందరినాయకుల చేష్టలతో, ప్రవర్తనలతో క్రమేపీ దూరమైపోతున్నాయి. పార్టీ బలహీనమైపోతున్నది. ఇప్పటికైనా కాంగ్రెస్ పెద్దలు ఆలోచించాలి. తమను ఒకనాడు ఆదరించిన వర్గాలే ఇప్పుడు ఎందుకు దూరమవుతున్నాయో, విశ్వసించడం లేదో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకుంటే వారికే అర్థమవుతుంది. ఆ కోణంలో ఆలోచించకుండా తమగొప్ప తమకు తుమ్మెద... అన్నట్లు వ్యవహరించుకుంటూ ముందుకుపోతే రాబోయే రోజుల్లో జెండా పట్టుకోవడానికి కూడా మనిషి దొరక్కపోవచ్చు. ●

# మానవ హక్కుల అమలు అంతంత మాత్రమే!

కనుక ఎల్లారెడ్డి

మానవ హక్కులు పేరులోనే మానవుడి పేరు జొప్పించడంతో వీటికి విశేష ప్రాధాన్యత ఏర్పడింది. ఇవి అందరికి ఉపయుక్తంగా ఉన్నాయి. కాబట్టి సార్వజనీనమైనవి. 1948లో ఐక్యరాజ్యసమితి మానవ హక్కులను ప్రకటించింది. ఒక లక్ష్యంతో ఈ ప్రకటన ఐక్యరాజ్యసమితి చేసింది. విశ్వమంతా ఒకే కుటుంబం అనే భావన ప్రజల్లో బాగా నాటుకుపోయేటట్లు చేసింది. ఐక్యరాజ్యసమితి చొరవతోనే ఇవి విశ్వవ్యాప్తం అయ్యాయి. ఒక గుర్తింపువచ్చింది. వీటికి గొప్ప ఆశయాలు ఉన్నాయి. వాటిలో ప్రధానంగా రక్షణపొందే స్వేచ్ఛ, అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటం ప్రధానమైన ఆశయాలు. వ్యక్తులలో నిబిడీకృతమైన నైపుణ్యాలను వినియోగించుకునే స్వేచ్ఛ, ఆశయాలు బహు ఉత్తమంగా ఉన్నాయి. అయితే ఆచరణలో ఏవీ ఉండడం లేదు. ప్రతిచోట మానవ హక్కులకు అన్యాయమే జరుగుతోంది. మా హక్కు మాకు కావాలి అని నినదించడం చూస్తూనేఉన్నాం. ఇటీవల ఒకప్రైవేట్‌సంస్థ ఉద్యోగులను తొలగించడం దుమారం రేపింది. ఇది ఆ సంస్థలోనే కాదు నేడు చాలాసంస్థలలో ఉద్యోగులను తొలగించే ప్రక్రియ ఉంది. అలా తొలగించబడిన ఉద్యోగులకు తదుపరి ఎక్కడా ఉద్యోగంరాక, కుటుంబాలను పోషించుకోలేక సతమతమవుతున్నారు. కొన్ని కుటుంబాలలో ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారు. ఈవిధంగా జరగడం వారి హక్కును హరించడమే ఇక్కడ మానవ హక్కులుఎక్కడా? ఇది చూసే ఐక్యరాజ్యసమితి హక్కుల అధ్యక్షుడు వొల్కర్ టక్కర్ మానవ హక్కులు ఉద్యోగుల నైపుణ్యాలను గౌరవించడం ప్రధానం అని పేర్కొన్నారు. సంస్థ నుంచి ఉద్యోగులను తొలగించడం ద్వారా ఆయనస్పందిస్తూ ఉద్యోగులను తొలగించడంలో వారుఅభద్రతా భావంతో ఉంటారని, వారి కుటుంబాలు వీధినపడతాయని ఇది మంచి పద్ధతికాదని ఆసంస్థ నూతన యజమాని తెలియచేశారు. ఉద్యోగులను తొలగించాలి అనుకుంటే ముందుగా వారికి చెప్పి మీరు ఆరు నెలల్లోగా మరో ఉద్యోగం చూసుకోండి అని అప్పటి వరకు వారికి వచ్చే వేతనం ఇవ్వాలి. ప్రస్తుతం కొన్ని సంస్థలు అవేమీ ఇవ్వడంలేదు. ఇది ఎక్కువగా ఎక్కడ ఉందంటే భారత్‌లో కొన్నిరాష్ట్రాలలో ప్రైవేట్ సంస్థలలో పనిచేసేవారు ముఖ్యంగా బోధనాసంస్థలలో పనిచేసేవారు తమ హక్కులను కోల్పోతున్నారు. ఇక్కడ యాజమాన్యం వారిహక్కులు అణగద్రొక్కడం శోచనీయం. సదరు ఉద్యోగినెలలో మధ్యలో కొన్ని కారణాలవల్ల డ్రాప్ అయితే అంతవరకు అతనికి రావాల్సిన బకాయిలు చెల్లించాలి. ఇవేమీ సంస్థలు చేయడంలేదు. అంతవరకు అతను చేసిన శ్రమ అంతా నిరుపయోగం. ఏమైనా ప్రశ్నిస్తే వారు మధ్యలో వెళ్లారు మాకు, మాసంస్థకు నష్టంఅని యాజమాన్యం చెప్పడం, దానికి కొందరు ఉద్యోగులు ఎదురుతిరగడం, కొందరు మౌనంగా ఉంటున్నారు. ఇంకా కొన్నిసంస్థలలో ఉద్యోగి ఉండగానే అతనిస్థానంలో మరొకరిని చేర్చుకోవడం చూస్తే ఇక మానవ హక్కులు ఎక్కడ సమర్థవంతంగా పనిచేస్తున్నాయి? అనే ప్రశ్న ఉదయిస్తోంది. ఉద్యోగి తనంతట తానే తొలగిపోతే అతను పనిచేసిన దానికి వేతనం ఇవ్వాలి. తదనంతరం సంస్థ వారిస్థానంలో మరొకరిని నియమించుకోవచ్చు. ఇదంతా ఒక ఎత్తైతే కంపెనీ పని భారం తగ్గించుకోవాలని, లేక పొదుపు చర్యలు తీసుకోవాలని తలంచినప్పుడు కొన్ని ప్రముఖసంస్థలు ఉద్యోగులను తొలగించడం వారి హక్కులను కాలరాయడమే ఈ విషక్షతొలగాలి. అందుకే సంస్థలలో తప్పుడుప్రచారం ఉండకూడదని టర్క్ పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి హక్కును గౌరవించాలి. ఉద్యోగిని గౌరవప్రదంగా చూసుకోవాలి. ఉద్యోగులేసంస్థలకు మూలస్తంభం వంటివారు. ఊపిరి వారే, ఉద్యోగులే లేకపోతే సంస్థలు ఆగిపోతాయి. ●

# ఉద్యోగ సంఘ నేతలు విమర్శలకు అతీతులా?

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడే 1956లో, ఆ తర్వాత కూడా తెలంగాణ ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడ్డారు. వారు ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర ఏర్పాటును ఎంతమాత్రం అంగీకరించలేదు. వారి అనుమానాలు, అపోహలు, భయాలను ఖాతరు చేయకుండానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. పెద్దమనుషుల ఒప్పందం నియమాలు, హామీలను లక్ష్యపెట్టలేదు. ఆంధ్రపాలకులు తెలంగాణ ఉద్యోగులకూ అనేక ఇబ్బందులు కలిగించారు. చివరకు వారి ప్రోద్బలంతోనే 1969 తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంగా పోరాటం ప్రారంభమైంది. ఉద్యమ సమయంలో తెలంగాణ ఉద్యోగులు పోలీసుల లాఠీదెబ్బలు, జైళ్లలో నిర్బంధాలుఎదుర్కొన్నారు. వారి వీరోచిత పోరాటంతోనే తెలంగాణలో అన్నివర్గాల ప్రజలనూ, రాజకీయ పార్టీలనూ, నాయకులనూ ఏకం చేసి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమబాట పట్టించారు. 2001లో కూడా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రసమితి ఇచ్చిన పిలుపు మేరకు తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగులు సబ్బండ వర్గాలను కలుపుకొని రాస్తారోకోలు, రైలురోకోలు సాగర హారం, వంటావార్పు, ధర్నాలు, మిలియన్ మార్చ్ ఒకటి కాదు అనేక వినూత్న పోరాట విధానాలను చేపట్టారు. కవులు, కళాకారులు, మేధావులు, విద్యార్థులు మిగతా అన్నివర్గాల వారి తోడ్పాటుతో రాష్ట్ర సాధనాకృషి ఫలించింది. ఈ సందర్భంగా యన్.జి.ఓల పాత్ర మరువలేనిది. 1956 మొదలు నేటి వరకు ఉద్యోగ సంఘ నాయకులు ఆయా ప్రభుత్వాలతో సంప్రదించి అనేక ఉద్యమరూపాలలో పోరాడి అనేక ఘనవిజయాలు సాధించిన మాట నిజం. ఆ పోరాటాలు ఉద్యోగుల ఉద్యమ చరిత్రలో నిలిచిన మాట కూడా నిజం. అయితే బిజెపి రాష్ట్ర నాయకుడు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఉద్యోగుల గురించి కాదు. కొందరి ఉద్యోగ సంఘ నాయకుల ప్రవర్తన గురించి మాత్రమే. మునుగోడు యన్.జి.ఓ కార్యాలయంలో టి.ఆర్.ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌కు అనుకూలంగా యన్.జి.ఓ రాష్ట్ర అధ్యక్షుడు మామిండ్ల రాజేందర్ సమక్షంలో జిల్లా అధ్యక్షుడు మంత్రవాది శ్రవణకుమార్ బహిరంగ మద్దతు తెలిపి రాజకీయ ప్రసంగం చేయడం అభ్యంతరకరం. ఉద్యోగ సంఘ నాయకులకు రాజకీయ ప్రసంగాలు దేనికి? అంత ఉత్సాహం ఉంటే ఉద్యోగాలకు రాజీనామా చేసి టి.ఆర్.యస్‌పార్టీ తరపున ప్రచారం చేస్తే ఎవరికీ అభ్యంతరం ఉండదు. తెలంగాణ యన్.జి.ఓ నాయకులు ప్రభుత్వానికి సంప్రదింపుల ద్వారా నివేదికలు సమర్పించి తమ న్యాయమైన డిమాండ్‌లు సాధించాలి. అవసరమైతే వివిధ పోరాటాల మార్గాల ద్వారా దశలవారీగా ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించుకోవాలి. అంతేకానీ తమ సొంత ట్రాన్స్‌ఫర్లు, తమ అనుచరుల అక్రమ ప్రమోషన్లు, ఇతర ఆర్థిక ప్రయోజనాల కోసం తమ వ్యక్తిత్వాన్ని, సాటి ఉద్యోగుల ప్రయోజనాలకు గండి కొట్టరాదు. ముఖ్యంగా తెలంగాణ యన్.జి.ఓ సంఘ నాయకులు ఈ సమస్యలు పరిష్కారించలేదని ఉద్యోగులు తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. అవి ఏమిటంటే ఒకటో తేదీన జీతం రావడం లేదు. 317 జి.ఓతో భార్యా భర్తలను విడగొట్టారు. వారి సమస్యలు పట్టించుకోలేదు. బదలీలు, పదోన్నతులు రావటం లేదు. పండితు



లు, పిఈటిల హామీలు నెరవేర్చడం లేదు. ఉద్యోగులకు అనేక సమస్యలున్నా పట్టించుకోకుండా ప్రభుత్వంతో యూనియన్ నాయకులు రాసుకపూసుకు తిరుగుతూ, తమతమ అనుచరుల ప్రయోజనాల కొరకే కృషిచేస్తున్న టిజిఓ, టిఎన్జీఓ ఉద్యోగ సంఘాల నాయకులు చిన్న చిన్న విమర్శలకే అసహనం ప్రదర్శించడం చూస్తుంటే నవ్వొస్తుంది. మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంలో డిఏ ఇవ్వకున్నా ఇచ్చినట్టు, ఉద్యోగుల కోర్కెలన్నీ సి.యం అంగీకరించినట్టు ప్రకటించడాన్ని ఏమనాలి? రాష్ట్రం డి.ఏ.లు ప్రకటించకపోయినా కిమ్మనని ఉద్యోగ సంఘాల నాయకులను ఏమనాలి? ఉద్యోగుల సరెండర్ లీవులు, ఇతర సప్లిమెంటరీ బిల్లులు, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు నెలల తరబడి పెండింగ్ పెట్టినా కిమ్మనని ఉద్యోగ సంఘాల నాయకులను ఎలా ఉపేక్షించాలి? ఒకే స్థానంలో నాలుగైదేళ్లుగా పనిచేయిస్తూ బదలీలు జరపకుండా ఇబ్బందులు పెడుతున్నా స్పందించని ఉద్యోగ సంఘాల నాయకులను ఏమనాలి? 10వ తారీఖు వరకూ జీతాలు రాకపోయినా చీటికిమాటికి వెళ్లి ప్రతీదానికి ఒకరోజు వేతనం విరాళంగా ప్రకటించే నాయక గణాన్ని ఏమనాలి? పీఆర్సీని మూడేళ్ల ఆలస్యం చేసి మొత్తం ఐ.ఆర్.సి.ని తీసేస్తే, ఒక సంవత్సరం అరియర్స్ ఇవ్వకుండా, ఇచ్చే అరియర్స్‌ని కూడా 12 విడతలుగా ఇచ్చి, పిఆర్సీ అనామలిస్ గురించి చర్చించని వారని ఏమనాలి? భార్యాభర్తలను ఒకే దగ్గర పనిచేసేటట్లు చూస్తామని ఇచ్చిన హామీపై అమలుకై ప్రశ్నించని వారిని ఏమనాలి? 317 జి.ఓను ఆదరాబాదరగా రూపొందించడం, అమలులో ఉద్యోగ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురాకుండా, హడావిడిగా అమలు చేస్తుంటే పట్టించుకోకుండా ఏమీ చేయలేక, ఉద్యోగుల మరణాలకు, ఆవేదనకు కారణమైన నాయకులను ఏమనాలి? నేటికీ 317 జి.ఓ అమలు పూర్తి కానేలేదు. ఆర్టీసీ ఉద్యోగులు తమఉద్యోగాలు పణంగా పెట్టి, ఆత్మహత్యలు చేసుకున్నా సాటి ఉద్యోగులకు నైతిక మద్దతు తెలపని వారినేమనాలి? విఆర్వో లాంటి రెవెన్యూ ఉద్యోగులను తీసేసివారిని వేరే డిపార్ట్‌మెంట్లకు విసిరేసినా పట్టించుకోని, చర్చించడానికి ఆలోచన చేయని వారిని ఏమనాలి? రిటైర్డ్ ఉద్యోగులకు దక్కాల్సిన ప్రయోజనాలను, బెనిఫిట్స్‌ను, అరియర్సును నెలలు నెలలుగా ఇవ్వకపోయినా పరిష్కరించకపోయే వారిని ఏమనాలి? ఉద్యోగుల పని ప్రదేశాలలో సరైన వసతులు, సదుపాయాలు లేకపోయినా ప్రశ్నించని వారినేమనాలి? మెడికల్ రీయింబర్స్‌మెంట్ల క్లెయిమ్స్, ట్రీట్మెంట్స్, కాంపన్సేషన్ విషయాలలో ఎన్నో సమస్యలున్నా పరిష్కరించలేని వారినేమనాలి? ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి. ఉద్యోగులు మాత్రం ప్రభుత్వ అవసరాలకు తగ్గట్టు వారివిధులు నిర్వర్తిస్తారు. అసలు సంఘాలు ఉన్నదే సభ్యుల సమస్యల పరిష్కారం కోసం. అయితే ఇప్పటివరకు ఎన్ని సమస్యలు పరిష్కరించారు? శ్వేత పత్రం విడుదల చేసి రాజకీయ నాయకుల కామెంట్స్ మీద స్పందించండి! రాజకీయ పార్టీల నాయకుల వలే ఉద్యోగ సంఘ నాయకులు మాట్లాడటమేమిటి? ప్రభుత్వానికి, అధికార పార్టీకి గుడ్డిగా మద్దతు తెలుపుతూ, ఎన్నికల సమయంలో అధికార పార్టీ తరపున ఆత్మీయసమ్మేళనాలను జరిపేటమేమిటి? భుజాలు తడుముకోవడంమాని, ఉద్యోగుల, పెన్షనర్ల బాగు కోసం ఆలోచన చేసి, పెండింగ్ సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందించడం మంచిది. పైగా సర్వీసు రూల్స్ జి.ఓ.ఎమ్ఎస్.నెం.77, జి.ఎ.ఎస్‌సి నెం.19(1) ప్రకారం నేరంకూడా. ఉద్యోగులు రాజకీయ పార్టీలతో ప్రత్యక్ష సంబంధాలు కలిగిఉండరాదు. రాజకీయ పార్టీలలోసభ్యత్వం స్వీకరించరాదు. ఎన్నికలలో ప్రచారం చేయరాదు. ఈ విషయాలు ఎన్.జి.ఓ నాయకులకు తెలియదనుకోవాలా? ●


మైనార్టీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యాదినోత్సవ వేడుకల్లో సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి జ్ఞాపిక అందజేస్తున్న నేతలు

# గుంటూరు వార్త



# మీ ప్రేమకు అస్సలామ్ అలైకుమ్..

**గుంటూరు, నవంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలో మరెక్కడా లేనివిధంగా తొలిసారిగా ముస్లింలకు రిజర్వేషన్లు మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వలనే జరిగిందని చెప్పుకోవటానికి ఆయన కుమారుడిగా గర్వపడుతున్నానని, నాన్న ముస్లింసోదారులు, మైనార్టీలపట్ల ఒక అడుగు ముందుకేస్తే, ఆయన కొడుకుగా మీ జగన్ రెండు అడుగులు ముందుకేస్తున్నాడని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు..



వైకాపా ప్రభుత్వంలో పదవులు, సంక్షేమంలో ఏరకరంగా చూసుకున్నా.. స్పష్టమైన మార్పులు కన్పిస్తాయని చెప్పారు.. శుక్రవారం గుంటూరు నగరంలోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఏర్పాటుచేసిన మైనార్టీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సంలో సిఎం జగన్ పాల్గొన్నారు.

ఈసందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ముస్లిం , మైనార్టీలను ఉద్దేశించి సిఎం సుదీర్ఘ ప్రసంగం చేశారు. మనసు నిండా ఆప్యాయతలు పంచిపెడుతున్న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నా ప్రతి మైనార్టీ సోదరులకు, నా ప్రతిమైనార్టీ అక్కచెల్లెమ్మలకు మీ సోదారుడు , స్నేహితుడు , మీ కుటుంబ సభ్యుడు మీ జగన్ ప్రేమపూర్వక అస్సలామ్ అలైకుమ్..అని పేర్కొన్నారు. జాతీయ విద్యా దినోత్సవం, మైనార్టీ సంక్షేమ దినోత్సవం భారతదేశపు తొలి విద్యాశాఖ మంత్రిగా ఈ దేశంలోనే అనేక ప్రతిష్టాత్మక విద్యా సంస్థలను స్థాపించి భారతరత్న మౌలానా అబుల్ కలామ్


-ముస్లింల సంక్షేమానికి వైఎస్ కొడుకుగా రెండడుగులు ముందుకు
-మూడేళ్ల 4నెలల పాలనలో ముస్లింలకు డీబీటీ ద్వారా రూ.10,309 కోట్లు జమ
-నాన్ డీబీటీ ద్వారా మరో రూ.10వేల కోట్లతో మేలు
-చంద్రబాబు పాలనలో ముస్లింల కోసం ఖర్చుచేసింది కేవలం రూ.2,665 కోట్లే
-గుంటూరులో మైనార్టీ సంక్షేమ దినోత్సవం,
జాతీయ విద్యాదినోత్సవ వేడుకల్లో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

ఆజాద్ జయంతిని జరుపుకుంటున్నామని అన్నారు. అబుల్ కలామ్ ఆజాద్ దేశానికి తొలి విద్యాశాఖమంత్రిగా 1947 నుంచి 1958 వరకు అందించిన సేవలు గుర్తుచేసుకుంటూ ఆయన జయంతిని జాతీయవిద్యాదినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ఆ మహనీయుని జయంతిని మైనార్టీస్‌డేగా నాటి సిఎం నాన్నగారు వైఎస్ రాజశేఖరెడ్డి తొలిసారిగా 2008లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రకటించారని గుర్తుచేశారు.. గత ప్రభుత్వ హయాంలో కనీసం మైనార్టీలు మంత్రి పదవి ఇవ్వటానికి కూడ మనసురాలేదని అన్నారు.అటువంటి పరిస్థితి నుంచి ఈ రోజు వైకాపా ప్రభుత్వంలో ఏరకంగా ఉప ముఖ్యమంత్రి పదవిలో మైనార్టీ సోదరుడ ఉన్నారంటే మార్పు ఏవిధంగా ఉందో గమనించాలని కోరుతున్నానని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ముస్లిం మైనార్టీలకు పలానా మంచి చేయాలనే తపన, తాపత్రయం కన్పించలేదన్నారు. ఎన్నికల సమయంలో ఓట్లు కోసం తప్ప. .ముస్లిం సంక్షేమానికి గత ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చాక మరుసటి రోజు నుంచే ప్రతి అడుగు కూడ మంచి చేయాలి.. ఆ మంచితో ప్రతి గుండెలో చిరస్థాయిగా నిలబడిపోవాలని అడుగులు వేస్తున్నామన్నారు.

వివరాలు మెయిన్‌లో


**ఘనస్వాగతం:** గుంటూరులో సిఎంజగన్‌కు స్వాగతం పలుకుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


శుక్రవారం గుంటూరు పోలీసు పెరేడ్‌గ్రౌండ్ హెలిపాడ్ వద్ద సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందించిన స్వాగతం పలుకుతున్న గుంటూరుజిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి))


ఆచార్య నాగార్జున వర్సిటీలో రాష్ట్ర రెవెన్యూ క్రీడా, సాంస్కృతిక ఉత్సవాలు ప్రారంభకార్యక్రమంలో షటిల్ బ్యాడ్మింటన్ ఒలింపియన్, డిప్యూటీ కలెక్టర్ పివి సింధును సత్కరిస్తున్న చిత్రం (ఆచార్య నాగార్జున వర్సిటీ-ప్రభాతవార్త)

## జాతీయ విద్యాదినోత్సవ వేడుకలు



గుంటూరు విద్య, నవంబర్ 11, ప్రభాతవార్త : స్థానిక జైన్ హైస్కూల్లో జాతీయ విద్యాదినోత్సవ వేడకులు ఘనంగా జరిగాయి.స్వతంత్ర సమరయోధులు,భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రి,భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జైన్ హైస్కూల్ డైరెక్టర్ ఎం.డి.మున్ను పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఆయన మాట్లాడుతూ విద్యా వికాసానికి ఆయన చేసిన కృషి అభినందనీయమన్నారు.విద య ప్రతి ఒక్క భారతీయుడి హక్కు,విద్యాహక్కు చట్టాలను రూపకల్పన చేసిన మహానీయుడు అబుల్ కలాం ఆజాద్ అని ప్రతి ఒక్క విద్యార్థి ఇలాంటి మహానీయులను ఆదర్శంగా తీసుకొని తమ జీవితాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సి పాల్ కనకదుర్గ,ఉపాధ్యాయులు విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 'దూరవిద్య అడ్మిషన్ల గడువుతేదీ పొడిగించాలి'

గుంటూరు విద్య, నవంబర్ 11, ప్రభాతవార్త : దూరవిద్య ద్వారా టెన్త్,ఇంటర్‌లో చేరేందుకు ఏపి ఓపెన్ స్కూల్ సొసైటీ విధించిన తుది గడువును పొడిగించాలని ఈబిసీ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు జె.లక్ష్మారెడ్డి ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.ప్రవేశాల ప్రక్రియ ఆలస్యంగా ప్రారంభం కావడంతో ఎక్కువ మంది అభ్యర్థులు వినియోగించుకోలేక పోయారని, రూ.200లు అపరాధ రుసుంతో ఇచ్చిన గడువు సైతం ముగిసిందని పేర్కొన్నారు.దూరవిద్యను ఎక్కువ మంది సద్వినియోగం చేసుకునేలా అపరాధ రుసుంతో ప్రవేశం పొందేందుకు మరో 15రోజులు గడువు పొడిగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'లో ఏపీ నెంబర్ వన్: జగన్



శుక్రవారం పల్నాడుజిల్లా యడ్లపాడు మండల పరిధిలోని వంకాయలపాడు, మైదవోలు పంచాయితీల పరిధిలో ఐటిసి గ్లోబల్ స్పైసస్ ప్రాసెసింగ్ ఫెసిలిటీ యూనిట్‌ను ప్రారంభించిన సిఎం జగన్ (యడ్లపాడు-ప్రభాతవార్త)

## గుంటూరు మెడికల్ కళాశాల ప్లాటినమ్ జూబ్లీ పైలాన్‌ను ఆవిష్కరించిన సిఎం జగన్




గుంటూరులో మెడికల్ కళాశాల విద్యార్థులతో మాట్లాడుతున్న సిఎం వైఎస్ జగన్

## రాష్ట్రంలో సైకిల్ పాలన వస్తుంది: లోకేష్

మంగళగిరి, నవంబర్ 11, ప్రభాతవార్త : ప్రతిపక్షంలో ఉండి కూడా మంగళగిరి నియోజకవర్గంలో 12 సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్నా...గెలిపిస్తేఎన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తానో, ఎంత అభివృద్ధి చేస్తానో ఆలోచించండి అంటూ తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు.మంగళగిరి టౌన్ ఇందిరానగర్‌లో 5,6 వార్డుల్లో శుక్రవారం నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో నారా లోకేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ జే గ్యాంగ్ ఢిల్లీలో దొరికిపోయింది.ఏపిలో జరిగిన లిక్కర్‌స్కాంని కూడా బయటకీ తీస్తామన్నారు.కుడిచేత్తో రూ.10ఇచ్చి ఎడమచేత్తో రూ.100 కొట్టేస్తున్నారని చెత్తపన్ను,ఇంటిపన్ను,విద్యుత్‌చార్జీలు,ఆర్టీసీ



చార్జీలు,పెట్రోల్,డీజిల్ ధరలు,నిత్యావసర సరుకుల ధరలు ఇలా అన్ని బాదుడే బాదుడు అని విమర్శించారు.ఫ్యాన్ వేయడానికి స్విచ్ ముట్టుకుంటేనే షాక్ కొడుతుందన్నారు.బియ్యం తప్పరేషన్‌లో ఇతర సరుకులు ఏమి ఇవ్వడం లేదని విమర్శించారు.ఎమ్మెల్యే ఆర్కే రియల్ ఎస్టేట్ వారికి మేలు చేయడానికి వారి వద్ద ముడుపులు తీసుకొని పేదలను కూలుస్తున్నాడంటూ ఘాటుగా వ్యాఖ్యలు చేశారు.నియోజకవర్గంలో మట్టి,ఇసుక దందా లో ఎమ్మెల్యే ఆయన అనుచరులు కోట్లు కొల్లగొడుతున్నారని అన్నారు.రాష్ట్రమంతా ఇసుక టన్ను రూ.450లు అయితే గుండిమెడ ఇసుక రీచ్‌లో టన్ను ఇసుక రూ.650లు అమ్మి ప్రజల్ని అడ్డంగా దోచేస్తున్నారని ఆరోపించారు.నియోజక వర్గ పరిధిలో ఎన్టీఆర్ సంజీవని ద్వారా ఇప్పటికే 15వేల మందికి ఉచితంగా వైద్య సహాయం అందించడం జరిగిందన్నారు.ఇచ్చిన హామీలన్నీ ఎమ్మెల్యే అమలుచేసే విధంగా పోరాట కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు.గెలిస్తే మంగళగిరి నియోజకవర్గంలో పేదలకు 10వేల ఇళ్ళు నిర్మిస్తామన్నారు.కొండ ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి త్రాగునీరు,రోడ్లు,డ్రైనేజీ,విద్యుత్ సమస్యలను శాశ్వతంగా పరిష కరిస్తామని హామీ ఇచ్చారు.అలాగే గెలిచిన ఏడాదిలో కొండప్రాంతాల్లో నివసిస్తున్న వారికి బట్టలు పెట్టి పట్టాలు ఇస్తా స్పష్టంచేశారు.ఏపిలో జరుగుతున్న జే బ్రాండ్ లిక్కర్ స్కాంని దేశమంతా విస్తరించాలని చూశారన్నారు.అనంతరం మంగళగిరికి చెందిన పలువురికి స్వయం ఉపాది కోసం 8మందికి తోపుడు బండ్లు అందించారు.80కుటుంబాలకు చెందినవారు నారా లోకేష సమక్షంలో తెదేపాలో చేరారు.నారా లోకేష్ వారికి కండువా వేసి పార్టీలోనికి ఆహ్వానించారు.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కు కాంగ్రెస్ నేతల నివాళి



మంగళగిరి, నవంబర్ 11, ప్రభాతవార్త : మంగళగిరి నగర పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం స్వాతంత్ర్య సమరయోధులు ,భారతదేశంలో తొలి కేంద్ర విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ 135వ జయంతి కార్యక్రమం ఇన్‌చార్జ్ షేక్ సలీం ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పార్టీ ఇన్‌చార్జ్ షేక్ సలీం,నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కా ంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షులు గోలి నాగకుమార్,నాయకులు రేమినిశెట్టి హనుమంతరావు,గోలి సాంబశివరావు,కంతేటి జీవన్‌సాగర్,గండికోట వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

**కొల్లూరు, నవంబరు 11, ప్రభాతవార్త:** రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తున్నదని ఎఓ వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం ఎఓ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌బికెలలో అన్ని సేవలను రైతులకు అందుబాటులోకి తేవటానికి అవసరమైన అన్ని పరికరాలను అందిస్తున్నారని గ్రామస్థాయిలో రైతులకు అన్నిసంక్షేమ పథకాల జాబితాలను ప్రదర్శించటం జరుగుతుందని తెలియజేశారు. వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు మిగిలిన సిహెచ్‌సి గ్రూపులకు పంపిణీ చేయాలని పలువురు కోరారు. వరి పంటను మద్దతుధరకి ఆర్‌బికెలద్వారా కొనుగోలు చేయించాలని కోరారు. హమాలీల ఖర్చు, గోతాల ఖర్చులు ప్రభుత్వమే చెల్లించి రైతులందరి నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు కోరారు. ఈ సందర్భంగా వివిఎలకు, విహెచ్‌ఎలకు ప్రింటర్లు, యుఎస్‌బిలు ఎఓ, వైస్ ఎంపిపి మురాల రాంబాబు, కమ్మెల సాంబశివరావు, అంబటి కిరణ్‌బాబు, ఈమని శంకర్‌లు అందజేశారు.



# నవరత్నాలద్వారా వడ్డివారిపాలెంకు రూ.6.23కోట్లు లబ్ది

**రేపల్లె, నవంబరు 11, ప్రభాతవార్త:**

నవరత్నాల పథకాల ద్వారా మండలంలోని వడ్డివారిపాలెం గ్రామానికి రూ.6.23కోట్లు పంపిణీ చేసినట్లు రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు తెలిపారు. శుక్రవారం మండలంలోని వడ్డివారిపాలెంలో గడప గడపకుమన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి గణేష్ ఉన్నతపాఠశాలను ఆయన తనిఖీ చేశారు. అక్కడ ఉన్న మహానటి సావిత్రి విగ్రహానికి పూలమాలలువేసినివాళులర్పించారు . సిఎం జగన్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మాజీ సిఎం చంద్రబాబునాయుడు,జనసేన అధినేత పవన్ కల్యాణ్ వారి నోళ్ళకు హద్దుపద్దులేకుండా మాట్లాడుతున్నారనే విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ వెంకయ్యబాబు, చిమటా బాలాజీ, చిత్రాల ఓబేదు, మేడికొండ సుధాకరచంద్రహాసరావు, కాగితాల సుబ్బారావు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తున్న ప్రధాని మోడీ

**రేపల్లె, నవంబరు 11, ప్రభాతవార్త:** రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తున్న ప్రధాని మోడీకి రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం ప్రజా ధనంతో ఘన స్వాగత ఏర్పాటు చేయటం సిగ్గుచేటని సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకురాలు ఎం శోభారాణి అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరిస్తూ రా ష్ట్రానికి తీరని అన్యాయం చేస్తూ విశాఖ పర్యటను వస్తున్న ప్రధాని నరేంద్రమోడీ గో బాక్ అంటూ వామపక్ష పార్టీల నాయకలు నల్లబ్యానర్లు, నల్ల రిబ్బన్లతో స్థానిక నెహ్రూబొమ్మసెంటర్లో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలులేదు, రాజధాని అమరావతి, విశాఖ రైల్వే జోన్, కడప ఉక్కు, ఉత్తరాంధ్ర ప్రాంతానికి ప్రత్యేక ప్యాకేజీ లేదని ఆమె తెలియజేశారు. రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తున్న ప్రధాని నరేంద్రమోడీని గట్టిగా నిలదీయాల్సి న ప్రభుత్వం శాంతియుతంగా పాదయాత్ర చేస్తున్నకార్మికులను, వామపక్షనాయకులను పోలీస్‌లతో అక్రమ అరెస్ట్‌చేయించటం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ, సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి మణిలాల్, కె ఆశీర్వాదం, వై కిషోర్, పి భిక్షాలు, తదితరులు పాల్గొన్నారు.

# కొల్లిపర పరిధిలో నేడు విద్యుత్ నిలిపివేత

**కొల్లిపర,నవంబరు 11 ప్రభాతవార్త:** మండల కేంద్రం కొల్లిపర సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ నిలిపివేస్తున్న విద్యుత్ ఏఈ ప్రదీప్‌కుమార్ తెలిపారు.శుక్రవారం స్థానిక సబ్‌స్టేషన్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల విద్యుత్ ఉండదన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పొన్నూరు, నవంబర్ 11,ప్రభాతవార్త:**

పట్టణ పరిధిలో వివిధ ప్రాంతాలలో విద్యుత్ మరమ్మత్తులు నిర్వహించేందుకు శనివారం విద్యుత్ సరఫరాను ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిలిపివేస్తున్నట్లు డిఇ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

# ఇష్టంతో విద్యనభ్యసించాలి

**పొన్నూరు, నవంబర్ 11,ప్రభాతవార్త:** స్థానిక వెలగా నాగేశ్వరరావు ఇంజనీరింగ్ కళాశాలలో సెకండ్ షిఫ్టు పాలిటెక్నిక్ చదువుతున్న విద్యార్థులకు ఫ్రెషర్స్ డే వేడుకలను నిర్వహించారు. ముఖ్య



అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యనభ్యసించి ఉన్నతులుగా ఎదిగేందుకు కృషి చేయాలన్నారు. ఇష్టంతో చదివినప్పుడే విద్యార్థులు లక్ష్యాలను చేరుకొంటారన్నారు. విద్య ద్వారానే అభివృద్ధి అనే విషయాన్ని ప్రతి విద్యార్థి గుర్తించాలన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రుద్రపాటి శోభాచంద్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యు.గణేష్, అరుణ్‌కుమార్, జి.తిరుమలేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ అభివృద్ధికి సైనికుల్లా పనిచేయాలి

**పొన్నూరు, నవంబర్ 11,ప్రభాతవార్త:** జనసేన పార్టీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రతి కార్యకర్త, నాయకుడు, అభిమాని సైనికుల్లా పనిచేయాల్సి న అవసరం ఎంతైనా ఉందని ఆ పార్టీ పట్టణాధ్యక్షుడు షేక్ కరీముల్లా సూచించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన కరిముల్లాను పలువురు పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కరీముల్లా కార్యకర్తల నుద్దేశించి ప్రసంగించారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచనల మేరకు పార్టీ నిర్వహించే కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలన్నారు. ప్రజా సేవ పూర్తిస్థాయిలో చేసేందుకు అధికారమే ధ్యేయంగా శక్తివంచన లేకుండా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. పలువురు నాయకులు, కార్యకర్తలు కరీముల్లాను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యరసాని నాగభూషణరావు, సొంగా సత్యనారాయణ, నాగిశెట్టి సుబ్బారావు, దేశంశెట్టి సూర్య, తాళ్ళూరి అప్పారావు, షేక్ నూరిబాబు, యన్నం నాయుడు, శ్రీకాంత్ పాల్గొన్నారు.



# నారాయణ విద్యార్థుల స్పోర్ట్స్ మీట్

**పొన్నూరు, నవంబర్ 11,ప్రభాత వార్త:**పట్టణంలోని నారాయణ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో భారత తొలి ప్రధానమంత్రి చాచా పండిట్ నెహ్రూ పుట్టిన రోజును పురస్కరించుకొని స్పోర్ట్ స్ మీట్ నిర్వహించారు. విద్యార్థులకు రన్నింగ్, లాంగ్ జంప్, బ్యాలెన్సి ంగ్, మ్యూజికల్ ఛైర్స్ వంటి పోటీలను నిర్వహించారు. కోఆర్డినేటర్ సిహెచ్ ప్రతిభ మాట్లాడుతూ క్రీడలు శారీరక అభివృద్ధికి, మానసికోల్లాసా నికి, పరిపూర్ణమైన ఆరోగ్యానికి ఉపకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.శ్రావణ్‌కుమార్, టి.సునీత, షేక్ షబీన, ు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# నేటి యువతరానికి అజాద్ అదర్శనీయుడు

**బాపట్ల, నవంబర్11, ప్రభాతవార్త :**

నేటి యువతరానికి మౌలానా అబుల్ కలాం అజాద్ అదర్శనీయుడని జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు అన్నారు.మౌలానా అబుల్ కలాం అజాద్ జయంతి సందర్భంగా ముస్లీం మైనార్టీ సంక్షేమశాఖ అద్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కార్యాలయ అవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వత ంత్ర భారత ప్రధమ కేంద్ర విద్యాశాఖా మంత్రిగా దేశంలో పటిష్టమైన విద్యావ్యవస్థకు పునాదులువేసిన మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చిరస్మరణీయులన్నారు.పెట్టుబడి లేకుండా ఉన్నత సంపద సృష్టికి మూలమైనది విద్యమాత్రమేనన్నారు.విద్యా విజ్ఞానం ఎవ్వరూ దొంగలించలేని సంపద అని అన్నారు.15ఏళ్ళ జైలు జీవితంలోనూ స్వాతంత్ర ఉద్యమానికి ప్రాధాన్యాత నిచ్చారన్నారు. దేశంనుంచి పాకిస్తాన్ విడిపోయే సమయంలో భారత్‌లోనే అజాద్ ఉండిపోయారన్నారు.స్వాతంత్రం అనంతరం తోలి కేంద్ర విద్యాశాఖామంత్రిగా పనిచేసి విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారన్నారు. అఖిలభారత సాంకేతిక విద్యామండలి వంటి పలు వ్యవస్థలను నెలకొల్పి దేశంలో పలు అకాడమిలకు కూడా ఆజాద్ శ్రీకారం చుట్టారన్నారు. అందుకేఆజాద్ జయంతిని జాతీయ విద్యాదినోత్సవంగా పాటించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఆజాద్ స్వాతంత్ర సమరయోధుడు, గొప్ప దేశభక్తుడు అన్నారు.1916లో విప్లవ కార్యకలాపాల్లో పాల్గొని పలుమార్లు జైలు శిక్ష అనుభవించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.లక్ష్మిశివజ్యోతి,విద్యాశాఖాదికారి రామారావు,ముస్లీం మైనార్టీ సంక్షేమశాఖ పర్యవేక్షకులుజాన్ సుందరం,ముస్లీం మత పెద్దలు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



# దేశంలో విద్యఅభివృద్ధికి బాటుల వేసిన తొలి బాటసారి అబుల్‌కలాం

**బాపట్ల, నవంబర్11, ప్రభాతవార్త:** దేశంలో విద ్యఅభివృద్ధికి బాటుల వేసిన తొలి బాటసారి అబుల్‌కలాం అని అడిషనల్ ఎస్పీ పి.మహేష్ అన్నారు.స్దానిక ఎస్పీ కార్యాలయంలో మౌళానా అబుల్ కలాం 134వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి ఎఎస్పీ మహేష్ పూలమాళలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన జన్మదినోత్సవం సందర్భంగా నవంబర్ 11వ తేదిన మన దేశంలోజాతీయ విద్యాదినోత్స వాన్నిజరుపుకుంటున్నామన్నారు.దేశంలో విద్యా వ్యవస్దను మెరుగుపర్చేందుకు అంకితబావంతోపనిచేసి 14సంవత్సరాల వయస్సు వరకు పిల్లలకు ఉచిత నిర్భంద విద్య ను అందించే అలోచనలను ఆయన ముందుకు తెచ్చారన్నారు. అంతేకాక అడపిల్లలలకునాణ్యమైన విద్యను అందించటంలో అనేక పదకాలను తీసుకువచ్చారన్నారు. ఆయన విద్యారంగానికి చేసినసేవలకు గుర్తుగా 1992లో భారత ప్రభుత్వం ఆయనకు భారతదేశ అత్యున్నత పౌరపురస్కారమైన భారతర్న ఇచ్చి గౌరవించిందన్నారు.2008 సంవత్సరం నుంచి భారత ప్రభుత్వం ఆయనపుట్టినరోజును జాతీయ విద్యాదినోత్సవంగా జరుపుతుందన్నారు. మౌలానా అబుల్ కలామ్ అజాద్ జీవితాన్ని అశయాలను ప్రస్తుత యువత విద్యార్థులు అదర్శంగా తీసుకుని ఉన్నతమైన విద్యను అబ్యసించి అత్యున్నత శిఖరాలనుఅధిరోహించాలన్నారు.ఈ కార్యక్రమంలో వెలే ్ఏర్ ఆర్ఐ బి.శ్రీకాంత్‌నాయక్ ,డిపిఓ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# నూరుశాతం ఇంటి పన్ను వసూళ్లు చేయాలి

**కర్లపాలెం, నవంబర్11, ప్రభాతవార్త:**

మండలంలోని అన్ని పంచాయితిలల్లో నూరుశాతం ఇంటి పన్ను వసూళ్లు చేయాలని డివిజనల్‌పంచాయితి అధికారి రమేష్‌బాబు తెలిపారు.మండలంలోని చెత్తనుంచి సంపద సృష్టించే కేంద్రాన్ని శుక్రవారం ఆయన అకస్మిక తనిఖీ చేసారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ చెత్తనుంచి సంపద సృష్టించే కేంద్రాన్ని సక్రమంగా నిర్వహించాలన్నారు. దీని ద్వారా సంపాదన సృష్ట ించే విదానాలను కనుగోనాలన్నారు.ప్రతి పంచాయితిలో నూరుశాతం ఇంటి పన్నులువసూళ్ళు జరగాలన్నారు.గ్రామాల్లో అంటువ్యాదులు ప్రభల కుండా పరిశరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. ఎక్కడా మురికి నీరు నిల్వఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఎలిషాబాబు,పంచాయితి కార్యదర్శి శ్రీనివాసరావు,ఆరోగ్య,ఆషా వర్కర్లు పాల్గొన్నారు.

# 18న ఉచిత సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు

**బాపట్లరూరల్, నవంబర్11, ప్రభాతవార్త:** బాపట్ల పట్టణంలోని కోనా ప్రభాకరరావు కళాక్షేత్రం(టౌన్‌హాల్)నందు ఈ నెల 18వ తేదిన ఉచిత సామూహిక శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాలు భావపురి భక ్తబృదం అద్వర్యంలో జరుగుతాయని భావపురి భక్త బృదం కన్వీనర్ నెమలికంటి హానుమంతరావు తెలిపారు.స్ధానిక టౌన్‌హాల్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేవంలో ఆయన మాట్లాడుతూ పవిత్రకార్తీక మాసాన్ని పురస్కరించుకుని వార్షికంగా ఉచిత సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు దృక్సిద్ధాంత పంచాంగకర్త ,ఉపన్యాస వాచస్పతి,పండిత శ్రీమాన్‌ముత్తేవి శ్రీనివాస శశికాంత్ పర్యవేక్షణలో నిర్వహిస్తున్నామన్నారు.ఈ నెల 12వ తేది నుంచి సత్యనారాయణ స్వామి వ్రతాల్లో పాల్గొనదల్చిన భక్తులు అప్పరాచార్యులు 9346478011,ప్రసాద్‌స్వామి 9866084452,కేశవాచార్యులు 7386444371,గోపాలాచార్యులు7989322727,నాళం శ్రీనివాసరావు 9885920757,దేశరాజు వెంకటరమణబాబు 9963048020,వక్కలగడ్డ శ్రీనివాసరావు 7799825330 వద్ద టోకెన్‌లు పొందవచ్చునని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బావపురి భక్తబృందం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



# యువత దేశానికి వెన్నుముక

**బాపట్ల, నవంబర్11, ప్రభాతవార్త:**

యువత దేశానికి వెన్నుముక వంటివారిని ,నిత్యం వారి మనుస్సును నిర్మలీకరణం చేసుకుని అభివృద్ది పధం వైపు సాగాలని రామకృష్ణ మఠం అధ్యక్షులు బోధమమానందజీ తెలిపారు.స్దానిక



ఇంజనీరింగ్ కళాశాల్లో శుక్రవారం వ్యక్తివికాశం జీవితం పై నియంత్రణ అనే అశం పై సెమినార్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషికి సహనం,స్వచ్ఛత.పట్టుదల ఉండాలన్నారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు వత్తిడికి గురికాకుండా ఉండడానికి యోగా,ధ్యానం ,వ్యాయామం అలవర్చుకోవాలన్నారు,విద్యార్థులు విద్యతోపాటు మానసిక ఉల్లాసం కోరకు సామాజిక సేవ,దృక ్పదం,ఆరోగ్య నియమాలు పాటించాలన్నారు..ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ సిహెచ్ నాగ సతీష్ కుమార్,ఎన్‌ఎస్‌ఎస్ అధికారి నిరంజన్‌బాబు,విద్యార్థీనీ విద్యార్థులు,పాల్గొన్నారు.

# దేశంలో పటిష్టమైన విద్యావ్యవస్థకు పునాదులువేసిన ఆజాద్

**బాపట్లరూరల్, నవంబర్11, ప్రభాతవార్త :**

దేశంలో పటిష్టమైన విద్యావ్యవస్థకు పునాదులువేసిన మొదటి విద్యాశాఖా మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ అని అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఛైర్మన్ పఠాన్ రాజేష్ అన్నారు. ఆజాద్ 134వ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక స్థానిక ఎబిఎం పాఠశాల వద్ద అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఉన్నత



చదువుల కోసం విదేశాల్లోని విద్యార్థులు భాతరదేశానికి వచ్చి చదువుకోవాలని కలలుగన్నారు.ఈనాటి ఐఐటికి ఆనాడే రూపకల్పన చేసి భారతదేశంలో ఉన్నత చదువుల కోసం విదేశాల నుండి విద్యార్థులను ఈ దేశం వచ్చేందుకు ఆనాడే రూపకల్పన చేసిన గొప్ప విద్యాసంస్కరణకర్త ఆజాద్ అన్నారు. భారత స్వాతంత్రోద్యమంలో క్విట్ ఇండియా, ఖిలాఫత్ సహాయ నిరాకరణ, ఉప్పుసత్యాగ్రహం వంటి ఉద్యమాల్లోపాల్గొన్న గొప్పదేశభక్తుడు అన్నారు. దేశ విభజన సమయంలో ఆయన తీవ్ర మనస్థాపం చెందారన్నారు. హిందు, ముస్లింల ఐక్యతకు ఆజాద్ ఎంతగానో కృషిచేశారన్నారు. దేశంకోసం తన సర్వసా ్వన్ని త్యాగంచేసిన గొప్ప దేశభక్తుడు అని అన్నారు. 1992 లో భారత రత్న పురస్కారాన్ని పొందారన్నారు. ఆజాద్ పలు పత్రికలుప్రారంభించి విజ్ఞాన పరిమళాలను వెదజల్లారన్నారు. ఆయన జీవితం నేటియువతకు స్ఫూర్తిదాయకం కావాలని ఆయన కోరారు.భారత దేశం తోలి విద్యాశాఖామంత్రిగా 11 సంవత్సరాలు పనిచేసి విద్యాశాఖలో అనేక సంస్కరణలనుతీసుకువచ్చారన్నారు.కార్యక్రమంలో తాజుద్దీన్,కరిముల్లా,రషీద్,బుజ్జి,వెంకటేశ్వర్లు,ఎం.చిట్టిబాబు,తదితరులు పాల్గొన్నారు.

# షుగర్ వ్యాధిపై అవగాహన అవసరం

**- వ్యవసాయ సలహా మండలి జిల్లా డైరెక్టర్ బొద్దులూరి**

**పొన్నూరు, నవంబర్ 11,ప్రభాతవార్త:** షుగర్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వ్యవసాయ సలహా మండలి జిల్లా డైరెక్టర్ బొద్దులూరి రంగారావు సూచించారు. ప్రపంచ షుగర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలాజి హాస్పటల్ ఆధ్వర్యంలో షుగర్ అవగాహనా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ షుగర్ జబ్బు కాదని, ఆహారం, వ్యాయామం సక్రమంగా చూసుకొంటే షుగర్ బారి నుంచి తప్పుకోవచ్చున్నారు .పసి పిల్లలకు పుట్టిన వెంటనే డాక్టర్లు సూచించిన విధంగా వ్యాక్సి న్ వేయిస్తే ఎలాంటి అనారోగ్యం లేకుండా జీవించవచ్చునన్నారు. బాలాజి హాస్పటల్ సిబ్బంది, విద్యార్థులు ప్లకార్డులు ధరించి యస్పీపీరోడ్డు, గాంధీబొమ్మ సెంటర్, తోటమ్మ గుడి, మార్కెట్ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



**ప్రైవేట్ ర్యాలీలకు ప్రభుత్వ విద్యార్థులను వాడవచ్చా..?**

ప్రైవేట్ సంస్థలు చేసే కార్యక్రమాలకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ఉపయోగించుకోవచ్చా..? అనే సందేహాలను పట్టణ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. పిల్లలను పాఠశాలకు పంపిస్తే చదువు నేర్పించకుండా ప్రైవేట్ సంస్థలు నిర్వహించే కార్యక్రమాలకు ప్రభుత్వ విద్యార్థులను ఉపయోగించడం ఏ మేరకు సబబని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

# ప్రజా సంక్షేమం జగన్‌కే సాధ్యం

**- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య**

**పొన్నూరు, నవంబర్ 11,ప్రభాతవార్త:**

సంక్షేమాన్ని, అభివృద్ధిని ఒంటి చేత్తో అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికే సాధ్యమని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. మండల పరిధిలోని గోళ్ళమూడిపాడు గ్రామంలో శుక్రవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వాలు సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశాయన్నారు. పేద ప్రజలు ఆర్థికంగా ఎదగాలన్న ఉద్దేశంతోనే జగన్మోహనరెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తున్నార న్నారు. పథకాలకు పారదర్శకత కోసమే నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి నగదును బటన్ నొక్కి నేరుగా జమ చేస్తున్నారన్నారు. ప్రభుత్వానికి ప్రజలు మద్దతు తెలియజేస్తుండడంతో ప్రతిపక్షాలు లేని పోని ఆరోపణలు చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం ఏ మంచి కార్యక్రమం చేసినా ప్రతి పక్షపార్టీలు టిడిపి, జనసేన దుష్ప్రచారం చేసేందుకే కంకణం కట్టుకొన్నాయన్నారు. ప్రజలు ప్రతిపక్షాల మాటలను నమ్మే స్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శేషమాంబ, విఆర్వో, పంచాయితీ కార్యదర్శి, జిల్లా కార్యదర్శి ఆకుల వెంకటేశ్వరరావు, అంబటి వెంకటేశ్వరరావు, అంబటి రాఘవయ్య, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రభుత్వ మోసాలను ప్రజలకు వివరించాలి

**- జనసేన పట్టణాధ్యక్షుడు షేక్ కరీముల్లా**

**పొన్నూరు, నవంబర్ 11,ప్రభాతవార్త:** ప్రభుత్వ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకే జనసేన అధ్యక్షులు జగనన్న మోసం కార్యక్రమాన్ని రూపొందించినట్లు జనసేన పార్టీ పట్టణాధ్యక్షుడు షేక్ కరీముల్లా చెప్పారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తే కేసులు నమోదు చేయడం,




అరెస్టులు చేయడం వంటి వాటితో ప్రతిపక్షాల నోటిని కట్టేస్తుందన్నారు. ప్రజా స్వామ్యంలో ఇది సరైన విధానం కాదన్నారు.

జగనన్న ఇళ్ళు పేదలందరికీ కన్నీళ్లుగా మారాయన్నారు. ఇంటి స్థలం ఇచ్చామని గొప్పలు చెప్పుకొంటున్న ప్రభుత్వం ఆ స్థలంలో ఇంటి నిర్మాణం చేసుకొనే విధంగా ఉన్నదా.? అనే విషయాన్ని అర్థం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ఇచ్చే రూ.1.80లక్షలు ఏ విధంగా సరిపోతుందని ప్రశ్నించారు. ఈ నెల 12,13,14తేదీలలో జగనన్న మోసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగా నిడుబ్రోలులోని జగనన్న కాలనీలో శనివారం ఉదయం 9గంటలకు సందర్శన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు ఇతర జిల్లా స్థాయి నాయకులు పాల్గొంటారన్నారు. జనసేన కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో యరసాని నాగభూషణరావు, నాగిశెట్టి సుబ్బారావు, తాళ్ళూరి అప్పారావు, దేశంశెట్టి సూర్య షేక్ నూరిబాబు, లియాకత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వైసీపీ ముస్లిం మైనార్టీ కార్యాలయం ప్రారంభం

**మాచర్ల, నవంబరు 11:** మాచర్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో నూతనంగా వైసీపీ ముస్లిం మైనార్టీ నియోజకవర్గ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యాలయాన్ని శనివారం ఉదయం 10 గంటలకు ప్రభుత్వ విప్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలు ప్రారంభించనున్నారు. వైసీపీ నేతలు, కార్యకర్తలు, మైనార్టీ నేతలు తరలిరావాలని ముస్లిం మైనార్టీ నేతలు కోరారు.

## హత్యాయత్నం కేసులో ఇరువురికి శిక్ష

**దుర్గి, నవంబర్ 11, ప్రభాతవార్త :** హత్యాహత్నం కేసులో ఇరువురికి జైలుశిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. అడిగొప్పలకు చెందిన మేకల సుధారాణి ఆమె ప్రియుడు వీర నీలాంజీలు తమ అక్రమ సంబంధానికి భర్త మేకల చిన్న అమ్మోరయ్యను అడ్డు వస్తున్నాడనే కారణంతో 2017 జనవరి 2న అమ్మోరయ్యను హత్య చేసేందుకు ప్రయత్నించారు. అది గమనించిన అమ్మోరయ్య వారి ప్రయత్నం నుంచి తప్పించుకొని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అప్పటి దుర్గి యస్.ఐ సుబ్బనాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో ఇరువురిపై నేరం రుజువు కావటంతో గురజాల సీనియర్ సివిల్ జడ్జి వెంకటశేషాద్రి ఇరువురికి మూడు సంవత్సరాలు జైలు శిక్ష, ఒకొక్కరికి రూ.3వేల జరిమానాను విధిస్తూ తీర్పునిచ్చారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**దుర్గి, నవంబర్ 11, ప్రభాతవార్త :**

దుర్గి మండలంలో శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు ట్రాన్స్‌కో ఎఈ రాంబాబు, లైన్‌మెన్ గోపాల్‌లు తెలిపారు. మరమ్మత్తుల కారణంగా దుర్గి, ముటుకూరు, పోలేపల్లి, నెహ్రూనగర్‌తండా, ధర్మవరం, కోలగొట్ల, అడిగొప్పల సబ్‌స్టేషన్ల పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఈ విషయాన్ని వినియోగదారులు గమనించి విద్యుత్‌శాఖకు సహకరించాలని కోరారు.

## సెల్ ఫోన్ పేలిన ఘటనలో సుమారు రూ.లక్షకు పైగా ఆస్థినష్టం

**విజయపురిసౌత్, నవంబర్ 11 ప్రభాతవార్త :** విజయపురిసౌత్ పాత పోలీస్ లైన్ నందు నివాసం ఉంటున్న షేక్.అల్తాఫ్ సెల్‌ఫోన్ ఛార్జింగ్ పెట్టి తమ పనుల్లో ఎప్పటిలాగే నిమగ్నమయ్యారు. కొద్ది నిమిషాల్లో ఇంటి నిండా నల్లటి పొగలు, మంటలు రూమ్ నిండా వ్యాపించడంతో లోపలికి వెళ్ళలేని పరిస్థితి నెలకొంది. అయినప్పటికీ ధైర్యం చేసి లోపలికి వెళ్ళి మంటలను ఆరే ్ప లోపు జరగాల్సిన నష్టం జరిగిపోయింది. కుటుంబసభ్యుల వస్తువులు, బట్టలు, హోమ్ థియేటర్, టీవీ, మంచం కాలిపోయి నల్లటి మసి కమ్ముకుంది. ఈ ప్రమాదంలో సుమారు రూ.లక్ష మేరకు ఆస్థినష్టం వాటిల్లింది. విలువైన సామాగ్రి దగ్ధమైందని బాధితుడు వాపోయారు.

## మిరప సాగులో సస్యరక్షణ పద్ధతిపై చర్యలు

**దుర్గి, నవంబర్ 11, ప్రభాతవార్త :**

మిరప పంటను ఆశించే నల్లతామర పురుగుల నివారణకు పాటించాల్సిన సమగ్ర యాజమాన్య పద్ధతులపై శుక్రవారం ధర్మవరంలో మిరపపంట సాగు చేసే రైతులకు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఉద్యానవనశాఖాధికారి సురేష్ ఆధ్వర్యంలో జరిగిన శిక్షణా కార్యక్రమంలో మిరప పంట సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులు, పంటను ఆశించే పురుగుల నివారణ, అంతర పంటల సాగుపై అవగాహన కల్పించారు. మిరప పంట పొలాల గట్లమీద, సాళ్ళ మధ్య కలుపు



లేకుండా చూసుకోవాలన్నారు. మొక్కలను నాటిన 15 రోజుల తర్వాత ఫిప్రోనిల్ 10-జి గుళికలను పాదులలో వేసి నీళ్ళు పెట్టాలన్నారు. తామర పురుగుల నుండి రోగ నిరోధక శక్తి పెంపొందించటానికి సరిపడ పొటాషియం ఎరువులను అందించాలని, అంతర పంటగా జొన్న, మొక్కజొన్న, బొబ్బర్లను సాగు చేసుకోవచ్చన్నారు. ఎకరం పొలంలో నీలి, పసుపురంగు జిగురు అట్టలను 40 నుంచి 50 చొప్పున ఏర్పాటు చేయాలని, వేపనూనె, గానుగనూనె మొక్క అంతా తడిసే విధంగా పిచికారి చేసుకోవాలన్నారు. క్రిమిసంహార మందులను అవసరం మేర ఉపయోగించాలని సూచించారు. కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రం విహెచ్ఏ తులసినాయక్,పలువురు రైతులు పాల్గొన్నారు.

## క్యాంప్-1 నాడు - నేడు పనులు ప్రారంభం

**విజయపురిసౌత్, నవంబర్ 11 ప్రభాతవార్త :** నాడు - నేడు ఫేజ్ -2 కింద సాగర్ క్యాంప్ 1 పాఠశాలలో విద్యార్థుల కోసం చేపట్టనున్న వివిధ పనులకు సంబంధించి శుక్రవారం పనులు ప్రారంభించారు. వ్యవసాయ సలహా మండలి సభ్యులు శౌరెడ్డి గోపిరెడ్డి పాఠశాలలో నూతనంగా నిర్మించనున్న టాయిలెట్స్, విద్యుత్ పనుల కోసం టెంకాయ కొట్టి పనులను ప్రారంభించారు.



త్వరితగతిన పనులను పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువస్తామని ఈ సందర్భంగా శౌరెడ్డి గోపిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా కార్యదర్శి తోటకూర పరమేశ్వరరావు, ఎంఈఓ వేముల నాగయ్య, పాఠశాల ఛైర్మన్ జిలానీ, ప్రధానోపాధ్యాయులు మల్లిఖార్జునశర్మ, ఎంపిపి తనయుడు బూడిద శ్రీను, రామిరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా నేత నాగేశ్వరరావుకు 'ప్రత్తిపాటి' ఘననివాళి

**నాదెండ్ల,నవంబర్11,ప్రభాతవార్త:** మండలంలోని నాదెండ్ల గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు నల్లమోతు నాగేశ్వరరావు ఇటీవల మృతి చెందారు. కాగా శుక్రవారం ఆయన నివాసంలో పెద్దకర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ



సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, నాదెండ్ల మండల పార్టీ అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ,నల్లమోతు హరిబాబు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## విద్యార్థులకు ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి అవగాహన ర్యాలీ

**చిలకలూరిపేట,నవంబర్11,ప్రభాతవార్త:** రాష్ట్ర ఎన్నికల కమీషన్ అధికారి ఆదేశాలమేరకు శుక్రవారం చిలకలూరిపేటలో విద్యార్థులకు ఓటు హక్కు ప్రాముఖ్యత తెలియచేసేందుకు అవగాహన కార్యక్రమం, ర్యాలిని స్థానిక ఎయంజి కాలేజిలో నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా చిలకలూరిపేట నియోజకవర్గ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి జి వసంతబాబు




పాల్గొన్నారు. సభకు చిలకలూరిపేట తహసిల్దార్ జి సుజాత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్, సహాయ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి సిహెచ్ గోవిందరావు మాట్లాడుతూ పట్టణ పరిధిలో 18 సంవత్సరాలు పూర్తిచేసుకున్న విద్యార్థులు అందరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలన్నారు. అనంతరం తమకు వచ్చిన ఓటును నిర్భయంగా వినియోగించుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారిసునీత,ఎన్నికల సిబ్బంది, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## మౌలానా అబుల్‌కలాం ఆశయసాధన దిశగా ప్రభుత్వ బాటలు

**నరసరావుపేట, నవంబర్ 11 ప్రభాతవార్త :** భారతరత్న మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ఆశయసాధన దిశగా సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఎమ్మెల్యే గోపిరెడ్డి, కలెక్టర్ ఎల్.శివశంకర్‌లు అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఆజాద్ జయంతిని జేసి శ్యామ్‌ప్రసాద్, డిఆర్ఓ వినాయకం, జిల్లా మైనార్టీ అధికారులు హాజరై నిర్వహించారు. కలెక్టర్ శివశంకర్, ఎమ్మెల్యే గోపిరెడ్డిలు



మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధునిగా, తొలి విద్యాశాఖామంత్రిగా కలాం సేవలందించారని తెలిపారు. ఆజాద్ అనేది ఆయన కలం పేరు అని తెలిపారు. అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పర్షియాన్ తదితర భాషలలో ఆయన ప్రావీణ్యం సాధించారని తెలిపారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. విద్యా వ్యవస్థలో సిఎం జగన్ కీలక మార్పులు తెచ్చారన్నారు. దివంగత సిఎం వై.ఎస్.జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ పేరుతో చిన్నతురకపాలెం గ్రామంలో 20 మంది డాక్టర్లు, 200 మంది ఇంజనీర్లు కాగలిగారన్నారు. కార్యక్రమంలో వివిధ అంశాలలో ప్రతిభ చూపిన వారికి బహుమతులను అందజేశారు.

## సిఎం జగన్‌కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నరసరావుపేట, నవంబర్ 11 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి శుక్రవారం ఎమ్మెల్యే గోపిరెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. గ్లోబల్ స్పైసెస్ ప్రాసెసింగ్ ఫెసిలిటీ యూనిట్‌ను ప్రారంభించేందుకు వంకాయలపాడుకు విచ్చేసిన సిఎం జగన్‌కు హెలిప్యాడ్ వద్ద ఎమ్మెల్యే ఆహ్వానం పలికారు. నరసరావుపేట నియోజకవర్గానికి సంబంధించిన వివిధ ప్రతిపాదనలను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. ఇటువంటి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయడం వలన రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. రూ.3450 కోట్లతో 26 జిల్లాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. రైతులకు ఇది ఒక పెద్ద వరమని వివరించారు.



## పల్నాడు తెలుగుమహిళా ప్రమాణ స్వీకారం

**నరసరావుపేట, నవంబర్ 11 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా తెలుగుమహిళ కమిటీ ప్రమాణ స్వీకారం శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి వందనాదేవి, నాయకులు షేక్.జెరీనాసుల్తానా, డాక్టర్ కె.వరలక్ష్మి, జయసత్య, రత్నకుమారి, ముంతాజ్‌బేగం, దాసరి ఉదయశ్రీ, లీలావతి పాల్గొన్నారు. అదే విధంగా పార్టీ నాయకులు గొట్టిపాటి జనార్ధన్‌బాబు, కొట్టా కిరణ్, వల్లెపు నాగేశ్వరరావు



కార్యక్రమంలో పాల్గొని మహిళా సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జి.వి.ఆంజనేయులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి మహిళలు ఎంతో కృషి చేయాలన్నారు. వైకాపా ప్రభుత్వం వచ్చాక మహిళలపై అత్యాచారాలు పెరిగాయన్నారు. బాధితులు పోలీస్‌స్టేషన్‌లకు వెళ్ళినా న్యాయం జరగడం లేదన్నారు. ప్రతి నియోజకవర్గంలో జరుగుతున్న అన్యాయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని జి.వి.ఆంజనేయులు పిలుపునిచ్చారు.

## నకరికల్లులో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

**నకరికల్లు, నవంబర్ 11 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నకరికల్లులోని ఎంపిపి పాఠశాలలో, గుండ్లపల్లిలోని ఉర్దూ పాఠశాలలో శుక్రవారం స్వాతంత్ర్య సమరయోధులు మౌలానా అబ్దుల్ కలాం 134వ జయంతిని నిర్వహించారు. ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మౌలానా అబుల్ కలాం ప్రాథమిక విద్య,




ఉన్నత విద్యకు సంబంధించి చట్టాలను తీసుకువచ్చారని గుర్తు చేశారు. అదే విధంగా బాలిక విద్య కోసం ఆయన చేసిన కృషి ఎంతో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఎం.స్వామి, నాయకులు షేక్.సైదా, కె.లక్ష్మినారాయణ, మస్తాన్‌వలి, రాంబాబు, కోటా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడెడ్ కళాశాలల సేవలు అమూల్యమైనవి

**నరసరావుపేట, నవంబర్ 11 ప్రభాతవార్త :** ఎయిడెడ్ కళాశాలల సేవలు అమూల్యమైనవని ఆక్టా అధ్యక్షులు కోండ్రు మోహన్‌రావు, జనరల్ సెక్రటరీ డాక్టర్ మువ్వా శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఐపిఎస్ అధికారి పి.భాస్కరరావు ఏర్పాటు చేసిన సమావేశం పూర్తిగా విద్యా విషయాలకు సంబంధించినదని వారు శుక్రవారం తెలియజేశారు. అధ్యాపకులను, అధ్యాపకేతర సిబ్బందిని గందరగోళం చేసే విధంగా ఒక పత్రికలో వచ్చిన కథనాలు పూర్తిగా అవాస్తవమని తెలిపారు. రాష్ట్రంలో 125 కళాశాలల్లో 888 మంది అధ్యాపకులు, 1285 మంది అధ్యాపకేతర సిబ్బంది సేవలందిస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎంతో మంది మంత్రులు, ముఖ్యమంత్రులు, వైద్యులు, న్యాయవాదులు వంటి గొప్పగొప్ప వారిని ఎయిడెడ్ కళాశాలలు అందించాయని గుర్తు చేశారు. ఎటువంటి గందరగోళం సృష్టించే వార్తలను మీడియా ప్రచారం చేయవద్దని ఈ సందర్భంగా ఆక్టా అధ్యక్ష, కార్యదర్శులు కె.మోహన్‌రావు, ఎం.శ్రీనివాసరెడ్డిలు విజ్ఞప్తి చేశారు.

## కాపు సోదరులు వైఎస్సార్‌సీపీ వెంటే ఉన్నారు

**నరసరావుపేట, నవంబర్ 11 ప్రభాతవార్త :** రాష్ట్రంలో కాపు సోదరులు వైఎస్సార్‌సీపీ వెంటే ఉన్నారని ఎమ్మెల్యే గోపిరెడ్డి అన్నారు. కాపు సోదరుల కోసం ప్రభుత్వం రాజకీయంగా పెద్దపీట వేసిందన్నారు. పట్టణంలోని 2వ వార్డులో గడపగడపకు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. నరసరావుపేటలో వైకాపా పార్టీ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందన్నారు. వై.ఎస్.జగన్ పథకాలతో ప్రతి కుటుంబానికి రూ.1 లక్ష నుండి రూ.4 లక్షల వరకు లబ్ది చేకూరిందన్నారు. అదే విధంగా నరసరావుపేట నియోజకవర్గంలో రూ.100 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ



కార్యక్రమాలు ప్రభుత్వం అమలు చేసిందన్నారు. చిలకలూరిపేట, నరసరావుపేట, నకరికల్లు వరకు ఫోర్ లైన్ రోడ్డును నరసరావుపేట బైపాస్ రోడ్డుకు లింక్ చేస్తూ ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమన్నారు. ట్రాఫిక్ సమస్యల ను పరిష్కరించేందుకు చిలకలూరిపేట రోడ్డు నుండి గడియారస్తంభం, పల్నాడు బస్టాండ్ వరకు రోడ్డు విస్తరణ చేపడుతున్నామని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎం జగన్‌ను శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే బొల్లా

**వినుకొండ, నవంబర్11, ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం వంకాయలపాడు గ్రామంలో గ్లోబల్ స్పైసెస్ ప్రాసెసింగ్ ఫెసిలిటి యూనిట్ ప్రారంభించేందుకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డిని వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి ఘన స్వాగతం పలికారు. సీఎంతో కలసి అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.



## ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

**ఈపూరు, నవంబర్11, ప్రభాతవార్త:** భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖామంత్రి, స్వాతంత్ర్య సమరయోధులు, భారతరత్న మౌలానా అబుల్‌కలాం ఆజాద్ 134వ జయంతి వేడుకలు మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలోని గ్రంధాలయంలో ఘనంగా నిర్వహించారు. గ్రంధాలయ అధికారిణి ఎస్. నాగలక్ష్మి ్మ, మండల సీపీఐ నాయకులు ఊట్ల రామారావులు ఆజాద్



చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి, విద్యారంగ అభివృద్ధికి ఆయన ఎనలేని సేవలందించారని కొనియాడారు. కార్యక్రమంలో విద్యార్థులు నవీన్, అమర్నాథ్, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## 13న రెడ్ల కార్తీక వన సమారాధన

**వినుకొండ,నవంబర్11,ప్రభాతవార్త:** వినుకొండ నియోజకవర్గ యోగి వేమారెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 13న వెల్లటూరు రోడ్డులోని రెడ్ల సంఘ భవనం నందు రెడ్ల కార్తీక వన సమారాధన ఘనంగా నిర్వహించనున్నట్లు ఆ సంఘ పెద్దలు, సెక్రటరీ పెద్దిరెడ్డి సుధాకర్‌రెడ్డి తెలిపారు.



నియోజకవర్గంలోని రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ప్రజలు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా యోగివేమారెడ్డి అండ్ జక్కిరెడ్డి సుబ్బారెడ్డి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద రెడ్డి సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులకు రూ. 10లక్షలు ఉపకార వేతనాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. తాడేపల్లి మణిపాల్ హాస్పిటల్, తిరుమత నర్సింగ్ హోమ్ ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మహిళలకు చిన్నారులకు ఆటలు, పాటలు పోటీలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు.

## ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**వినుకొండ,నవంబర్11,ప్రభాతవార్త:** మండల లీగల్ అథారిటీ ఛైర్మన్, వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి ఎ. తౌషిద్ హుస్సేన్ ఆదేశాల మేరకు పాన్ ఇండియా అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా న్యాయవాదుల సంఘం అధ్యక్షురాలు ఆరే. సామ్రాజ్యం అధ్యక్షతన న్యాయ విజ ్ఞన సదస్సు




మండలంలోని అందుగుల కొత్తపాలెం, కొప్పుకొండ, నడిగడ్డ, దొండపాడు, తిమ్మాయిపాలెం, ఉప ్పరపాలెం గ్రామాల్లో నిర్వహించారు. సామ్రాజ్యం మాట్లాడుతూ గ్రామస్తులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వివాదాలకు దూరంగా ఉండి ప్రశాంత జీవనం గడపాలన్నారు. పొలం గట్టు వివాదాలు, ప్రామసరీ నోటు గురించి, ఆస్తి పంపకాలు గురించి అవగాహన కల్పించారు. లోక్ అథాలత్ ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని చెప్పారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు పి.వి రమణారెడ్డి, కె. చెన్నకేశవరెడ్డి, వి. శివశంకరబాబు, సిహచ్ బ్రహ్మం, పోలీసులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్‌ను ఢీ కొట్టిన లారీ..10మందికి గాయాలు

**దాచేపల్లి,నవంబర్ 11, ప్రభాతవార్త:** మండలంలోని గామాలపాడు వద్ద శుక్రవారం ఉదయం రోడ్డు పనుల నిమిత్తం కూలీలు ట్రాక్టర్ నుండి రెడ్ పోల్స్ అమర్చుతుండగా వెనుక నుండి లారీ ట్రాక్టర్‌ను ఢీ కొట్టడంతో ట్రాక్టర్ టక్కు బోల్తా పడింది ఈ ప్రమాదంలో 10 మంది కూలీలకు గాయలవడంతో 108లో క్షతగాత్రులను గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగింది.స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.




## రాష్ట్ర వికేంద్రీకరణ కొరకు శ్రీశైలం యాత్ర

**నరసరావుపేట టౌన్, నవంబర్ 11 ప్రభాతవార్త :** పట్టణంలోని 5వ వార్డు క్రిష్టియన్‌పాలెంకు చెందిన వైకాపా ఎస్.సి.సెల్ నాయకులు బొమ్ము జయరావు ఆధ్వర్యంలో ఛలో శ్రీశైలం యాత్రను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జయరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్రరాష్ట్ర అభివృద్ధిని ఆకాంక్షిస్తూ వికేంద్రీకరణ చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలని సిఎం భావిస్తున్నారని తెలిపారు. దేశంలోనే రాష్ట్రంలో ప్రగతిబాటలో నడిచేందుకు త్రికర్ణశుద్ధిగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. అయితే అభివృద్ధికి అడ్డు తగిలేందుకు తెలుగుదేశంపార్టీ నాయకులు చట్టంలోని కొన్ని అవకాశాలను ఆసరాగా తీసుకొని అభివృద్ధి అడ్డుకునే కుట్రలు చేస్తున్నారన్నారు. ప్రజల ఆశీస్సులతో పాటు దేవుని దయ ఉన్న సిఎం జగన్ మూడు రాజధానులతో మరింత పురోగతిని సాధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామ్‌ప్రసాద్, రాజా, రూబేను తదితరులు పాల్గొన్నారు.

## ఇస్సపాలెం దేవాలయంలో ఆదివారం కోటి దీపోత్సవం

**నరసరావుపేట, నవంబర్ 11 ప్రభాతవార్త :** మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయంలో కోటి దీపోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి టి.సుధాకరరెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో 13వతేదీ ఆదివారం సాయంత్రం 6 గంటల నుండి కోటి దీపోత్సవం జరుగుతుందన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని ఆలయ ఈఓ సుధాకరరెడ్డి కోరారు.

## దేచవరం పంట పొలాల్లో ముసలి సంచారం

**నకరికల్లు, నవంబర్ 11 ప్రభాతవార్త :** మండలంలోని దేచవరం గ్రామ పంట పొలాల్లో ముసలి సంచరిస్తుంది. పంట పొలాల్లో ముసలి సంచరిస్తుండగా శుక్రవారం రైతులు గమనించారు. ముసలి భయంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. సాగర్ జలాల నుండి మేజర్ కాలువలోకి ప్రవేశించి కాలువల ద్వారా పంట పొలాల్లోకి ముసలి వచ్చి ఉంటుందని భావిస్తున్నారు. ముసలి సంచారంతో పంట పొలాల్లో పనులు



చేసుకునేందుకు రైతులు భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు చొరవ తీసుకొని ముసలిని బంధించి తమకు రక్షణ కల్పించాలని రైతులు కోరుతున్నారు. అదే విధంగా ముసలి ఒకటా లేక వాటి సంఖ్య ఎక్కువగా ఉన్నాయా అనే దానిపై సైతం రైతులలో భయాందోళనలు నెలకొన్నాయి.

## కొరియర్ బ్రాంచ్‌ను ప్రారంభించిన బ్యాంక్ మేనేజర్ నాగలక్ష్మి

**నరసరావుపేట, నవంబర్ 11 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రొంపిచర్లలో శుక్రవారం డిటిడిసి కొరియర్ కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. స్థానిక ఎస్‌బిఐ బ్రాంచ్ మేనేజర్ కె.నాగలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై శాఖను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల కేంద్రంలో ఇటువంటి సేవా కేంద్రం ఏర్పాటు కావడం సంతోషమన్నారు. డిటిడిసి కొరియర్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. నిర్వాహకులను బ్యాంక్ మేనేజర్ నాగలక్ష్మి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ మధు, సుధాకర్, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## మురికిపూడి సచివాలయంలో తహశీల్దార్ తనిఖీ

**చిలకలూరిపేట, నవంబర్11, ప్రభాతవార్త:** మండలంలోని మురికిపూడి గ్రామంలో ఉన్న సచివాలయాన్ని శుక్రవారం చిలకలూరిపేట తహసిల్దార్ జి సుజాత ఆకస్మికంగాతనిఖీచేశారు. ఈ సందర్భంగా సచివాలయంలోని రికార్డులన్నింటిని ఆమె పరిశీలించారు. సచివాలయానికి వచ్చే అర్జీలన్నింటిని త్వరితగతిన విచారణచేసి ఆ నివేదికలను తహసిల్దార్ కార్యాలయానికి అందచేయాలని ఆమె ఆదేశించారు. ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని, వారిని కార్యాలయం చుట్టూ తిప్పుకోవద్దని సిబ్బందిని ఆదేశించారు.



## యూనియన్ బ్యాంక్ 104 వసంతాల వేడుకలు

**చిలకలూరిపేట, నవంబర్11, ప్రభాతవార్త:** పట్టణంలోని యూనియన్ బా ్యంక్ ఆఫ్ ఇండియా నేటికి 104 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బ్రాంచి కార్యాలయంలోశుక్రవారం ఖాతాదారుల సమక్షంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఎర్పాటుచేసిన కేక్‌ను బ్రాంచి మేనేజర్ కార్తీక్ కట్‌చేసి ఖాతాదారులందరికిపంచిపెట్టారు. ఖాతాదారులకు బ్యాంక్ అందిస్తున్న సేవల గురించి, డిజిటల్ బ్యాంకింగ్ గురించి, యంస్‌యన్ఇ కి బ్యాంక్ ఇస్తున్న ప్రోత్సాహకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు విజయ్, బ్రహ్మం, అల్తాఫ్, సాంబశివరావు, తరుణ్, చార్లెస్, తులసిబాబు, బ్యాంకు ముఖ్య ఖాతాదారులు తూబాటి శ్రీహరి, నాయుడు రమేష్, సత్యనారయణ, హరిబాబు, రఫీ, చినషబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## కనపర్రులో రీసర్వే పనుల పరిశీలన

**నాదెండ్ల, నవంబర్11, ప్రభాతవార్త:** మండలంలోని కనపర్రు గ్రామంలోని సచివాలయాన్ని శుక్రవారం తహసిల్దార్ ఎవి రమణ సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయంలో జరుగుచున్న రీ సర్వే పనుల విషయంలో రైతులతో తహసిల్దార్ చర్చించారు. వారు అడిగిన అన్ని సందేహాలను తహసిల్దార్ తీర్చారు. ఈ కార్యక్రమంలోసచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## మోడరన్ స్టెల్లార్ పాఠశాలలో ఊదారంగు డే

**చిలకలూరిపేటటౌన్, నవంబర్11, ప్రభాతవార్త:** పట్టణంలోని మోడరన్ స్టెల్లార్ పాఠశాలలో శుక్రవారం ఊదారంగు డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో చదువుతున్న నర్సరి, ఎల్‌కేజి, యుకెజి, చిన్నారులు తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించారు. వారంతా ఊదారంగు దుస్తులతో, ఆకో ్టపస్ వేషధారణతోబీట్రూట్, కారు, చేప, ద్రాక్షపండు, గుమ్మడిపండు, తామరపువ్వు వంటి వివిధరకాల ఊదారంగు వస్త్రధారణతో సందడిచేశారు. వివిధరకాల వస్తువుల గురించి ఎంతోఆసక్తితో తెలుసుకుంటూ ఆటపాటలతో వాటిని వివరిస్తూ ఎంతో ఆసక్తిగా నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మోడరన్ విద్యాసంస్థల ఛైర్మన్ చేబ్రోలు మహేష్, ప్రిన్సిపల్ దేవులపల్లి ఫణికుమార్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## బొప్పూడి హైస్కూల్‌లో మౌలానా అబుల్‌కలాం అజాద్ జయంతి

**చిలకలూరిపేట, నవంబర్11, ప్రభాతవార్త:** మండలంలోని బొప్పూడి గ్రామంలో ఉన్న పూసల సుబ్బయ్య, గుంటు వెంకటప్పయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వాతంత్ర్య సమరయోధుడు, బారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి భారతరత్న మౌలాన అబ్దుల్‌కలాం అజాద్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగాఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు సుబ్బారావు, కోటేశ్వరరావు, నాగమల్లేశ్వరరావు, శ్రీనివాసరావు, రేణుకాదేవి, నాగమణి, విద్యార్ధిని, విద్యార్ధులు పాల్గొన్నారు.



## భారీ బందోబస్తు ఏర్పాటు..

### ప్రశాంతంగా ముగిన కార్యక్రమం

**యడ్లపాడు, నవంబర్ 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వంకాయలపాడు, మైదవోలు పంచాయితీల పరిధిలోని స్పైసస్ పార్కులో శుక్రవారం ఉదయం రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగనన్ మోహనరెడ్డి విచ్చేసి ఐటిసి గ్లోబల్ సై ్పసస్ ప్రాసెసింగ్ పెసిలిటీ యూనిట్‌ను అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం సమావేశానికి ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పల్నాడు జిల్లా ఎస్పీ శివశకంర్‌రెడ్డి పర్యవేక్షణలో భారీ బందోబస్తు ఏర్పాటు చేయటం జరిగింది. ప్రదాన రహదారి వంకాయలపాడు గ్రామం వద్ద నుండి పార్కు వరకు అడుగడుగునా పోలీసుల పహారా నిర్వహించటం జరిగింది. ఐటీసీ వారు అందజేసిన పాస్‌లవారిని మాత్రమే లోపలికి అనుమతించటం జరగటంతో స్థానికులు నిరాశ వ్యక్తపరిచారు. రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డిని చూడాలన్న అశ అడియాశలుగానే మారటంతో వెనుతిరిగి వెళ్లిపోయారు.



## ఘనంగా మౌలానా అబుల్ కలామ్ అజాద్ జయంతి వేడుకలు

**యడ్లపాడు, నవంబర్ 11, ప్రభాతవార్త :** యడ్లపాడు గ్రామంలోని శాఖ గ్రంధాలయంలో శుక్రవారం మౌలానా అబుల్ కలామ్ అజాద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్దానిక గ్రంధాలయాధికారి సిహెచ్ అంజమ్మ అధ ్యక్షతన ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్దానిక గ్రంధ పఠకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. తొలుతమాలానా అబుల్ కలామ్ అజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రభుత్వతొలి విద్యాశాఖ మంత్రిగా దేశంలో తొలి ఐఐటిని స్దాపించి దేశయువతకు బంగారుబాటను వేసారని, స్వాతంత్ర్య సమరయోధుడని అన్నారు. ఈ కార్యక్రమంలో కె మల్లి ఖార్జునరావు, జి శివరామకృష్ణ, ఎడ్లూరి సంజీవ్‌రావు, కె శ్రీనివాసరావు, ఎమ్ వెంకటేశ్వర్లు, మన్నీ సాయి పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఆజాద్ జయంతి

**సత్తెనపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త :** స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, జాతీయ కాంగ్రెస్ ముఖ్య నాయకుల్లో ఒకరైన స్వర్గీయ మౌలానా అబుల్ కలాం జయంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దాసరి జ్యాన్‌రాజ్‌పాల్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం అనంతరం పండిట్ జవహర్‌లాల్‌నెహ్రూ మంత్రివర్గంలో భారత దేశంలో మొదట విద్యాశాఖామంత్రిగా ఉన్న సమయంలో దేశంలో ఉన్న విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి పెద వర్గాలు విద్యను అభ్యసించడం ద్వారా సమాజంలో ఉన్నత స్థితికి చేరుతారని ఆకర్షించి దళిత బహుజనులకు, మైనార్టీలకు విద్యను అందుబాటులోకి తీసుకువచ్చిన గొప్ప మేధావి అబుల్ కలాం ఆజాద్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శులు తుమ్మలగుంట్ల రామకృష్ణ, సీనియర్ పార్టీ నాయకులు చాంద్‌బాషా, కోట ఆనంద్, ట్రావెల్ విజయ్‌కుమార్, వెంకటేశ్వర్లు, జెట్టి శేఖర్, గుజ్జర్లపూడి జోసెఫ్, మంగళపూరి శంకర్, కన్నా, సుభాని తదితరులు పాల్గొన్నారు.



## బాలల హక్కుల అమలులో ఉపాధ్యాయులు బాధ్యత వహించాలి

**పెదకూరపాడు, నవంబర్ 11 ప్రభాతవార్త :** బాలల హక్కుల అమలులో ఉపాధ్యాయులు ప్రధాన బాధ్యత తీసుకోవాలని బచపన్ బచావో ఆందోళన స్టేట్ కోఆర్డినేటర్ తిరుపతిరావు అన్నారు. శుక్రవారం ఉదయం పెదకూరపాడులోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో గుడ్‌షెఫర్డ్ కాన్వెంట్ అమరావతి వారి ఆధ్వర్యంలో జరిగిన బాలల హక్కులపై టీచర్ల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పిల్లలు కలిగి ఉన్న హక్కులను గూర్చి టీచర్లకు అవగాహన కల్పించారు. ప్రతి పిల్లవాడు జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, భాగస్వామ్యపు హక్కును సద్వినియోగపరచుకునేలా టీచర్లు బాధ్యత వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ డైరెక్టర్ సుపీరియర్ సిస్టర్ విన్నరసి, సెయింట్ ఆన్స్ పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ వేళాంగిణి జ్యోతి, సిబ్బంది విజయ విద్యావిహార్, ఉపాధ్యాయ సిబ్బంది, వివేకానంద విద్యానికేతన్ ఉపాధ్యాయ సిబ్బంది, గుడ్‌షెఫర్డ్ కాన్వెంట్స్ సిబ్బంది పాల్గొన్నారు.



## టిడ్కో గృహాలు, జగనన్న కాలనీలను సందర్శించనున్న జనసేన రాష్ట్ర నాయకులు

**సత్తెనపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త :** జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం గొప్పగా చెప్పుకునే నవరత్నాల్లో ఒకటైన ప్రతి పేదవారికి ఇల్లు అనేది పేదవారికి కన్నీరు ప్రభుత్వ పెద్దలకు పన్నీరు అన్నట్టు తయారైందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ ఎద్దేవ చేశారు. శుక్రవారం సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి నాయబ్ కమాల్‌లతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ నెల 12,13,14 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా టిడ్కో గృహాలు, జగనన్న కాలనీలు సందర్శించి వాటిలోని వాస్తవ పరిస్థితులను గమనించి లబ్దిదారులకు తక్షణ వసతి సదుపాయం కల్పించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని జనసేన పార్టీ అధిష్టానం పిలుపునిచ్చిందన్నారు. ఈ మేరకు తాను రాష్ట్ర కార్యదర్శి నాయబ్ కమాల్‌తో కలిసి మూడు రోజులు సత్తెనపల్లి నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు తెలిపారు. జనసేన పార్టీ పేదల పక్షాన చేసే పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి తవిటి భావన్నారాయణ, జిల్లా సంయుక్త కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు నాదెండ్ల నాగేశ్వరరావు, తోట నరసయ్య, శిరిగిరి పవన్‌కుమార్, తాడువాయి లక్ష్మి, దమ్మాలపాడు ఎంపిటిసి శిరిగిరి రామారావు, కార్యాలయ ఇన్‌ఛార్జి శిరిగిరి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



## 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**రాజుపాలెం, నవంబర్ 11 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాజుపాలెంలోని శాఖాగ్రంథాలయంలో ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి ప్రసాద్ శుక్రవారం తెలియజేశారు. ఈ వారోత్సవాలలో పుస్తక ప్రదర్శన, కవి సమ్మేళనం, పాఠశాల విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, డ్రాయింగ్, వక్తృత్వం, దిశ చట్టం, మహిళా సాధికారికతపై చర్చ తదితర కార్యక్రమాలు నిర్వహించబడతాయన్నారు. వారోత్సవాల అనంతరం 20వతేదీన ముగింపు రోజున విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొనాలని కోరారు.

## హెచ్‌ఐవిపై అవగాహన సదస్సు

**పెదకూరపాడు, నవంబర్ 11 ప్రభాతవార్త :** స్థానిక గ్రామ సచివాలయం నందు ఏపియస్ ఏసియస్ ఏపిఎస్‌ఏసిఎస్ వారి ఆధ్వర్యంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ కార్యక్రమంలో భాగంగా గ్రామస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ లింక్ వర్కర్స్ స్కీమ్ గుంటూరు జిల్లాలోని 103 గ్రామాలలో జరుగుతున్న కార్యక్రమాన్ని ఉద్దేశించి డిఆర్‌పి వాసుదేవరావు మాట్లాడుతూ లింక్ వర్కర్ స్కీమ్ పెదకూరపాడు మండలం, పెదకూరపాడు గ్రామంలో హెచ్‌ఐవి ఎయిడ్స్ గురించి పని చేస్తున్నామని, మన గ్రామంలో ఉన్న హై రిస్క్ గ్రూప్ వారిని గుర్తించి వారికి హెచ్‌ఐవి ఎలా వస్తుంది, ఎలా రాదు అనే అంశాల గురించి, హెచ్‌ఐవి పరీక్ష ప్రాముఖ్యత గురించి పని చేస్తామని తెలిపారు. పంచాయితీ సర్పంచ్ రవి మాట్లాడుతూ హెచ్‌ఐవి వచ్చిందని జనం భయపడవలసిన పని లేదన్నారు. హెచ్‌ఐవి శోకిన వారు మంచి ఆహారం తీసుకుంటూ ఏఆర్‌టి మందులు వాడాలన్నారు. మందులను అసలు ఆపకూడదని తెలియజేశారు. జోనల్ సూపర్‌వైజర్ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎయిడ్స్ వైరస్ వ్యాప్తిని అరికట్టడానికి వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు.




## ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ 134వ జయంతి

**సత్తెనపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త :** దేశ తొలి విద్యాశాఖామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ 134వ జయంతి వేడుకలను సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శుక్రవారం నిర్వహించారు. అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు కలాం సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఎల్లినేడి రామస్వామి, కార్యదర్శి చౌటా శ్రీనివాసరావు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ సాంబయ్య, జిల్లా కార్యదర్శి బత్తుల చంద్రశేఖర్, వార్డు కౌన్సిలర్ షేక్.జానీబాషా, పొట్ల ఆంజనేయులు, సర్వేపల్లి సీతయ్య, గంగూరి వెంకట్రావు, నూర్‌బాషా, జాన్‌బాబు, ఆళ్ళ అమరేశ్వరరావు, నందం కబ్బయ్య, జవ్వాజి రామ్మోహనరావు, మారెళ్ళ మల్లేశ్వరరావు, సర్వేపల్లి వెంకట్రావు, దేవతి శివప్రసాద్, సైదులు, నరసింహారావు, ఖాశిం, రవిచంద్ర వీరేంద్ర, కృష్ణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## అనాథ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం

**రాజుపాలెం, నవంబర్ 11 ప్రభాతవార్త :** రాజుపాలెంకు చెందిన నూకల రవి పుట్టినరోజు సందర్భంగా రాజుపాలెం మండలం వీరమ్మకాలనీలో గల దీనమ్మ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అనాథ పిల్లల, వృద్ధుల ఆశ్రమంలో శుక్రవారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవి తల్లి అయిన శివలక్ష్మి, మేనమామ సకినాల అంకమ్మరావు, తిరుమల, నాగేశ్వరరావు, హరిప్రసాద్, ఆశ్రమ నిర్వాహకులు గరికపాటి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.



## గోరుముద్దకు సంబంధించిన వివరాలు స్టాక్ బోర్డులో ఏర్పాటు చేయాలి

**పెదకూరపాడు, నవంబర్ 11 ప్రభాతవార్త :** మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన వివరాలు ప్రతి పాఠశాలలోనూ స్టాక్ బోర్డులు ఏర్పాటు చేసి నిర్వహించాలని 75 తాళ్ళూరు జిల్లా పరిషత్ హై స్కూల్ పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ గుత్తికొండ శ్రీనివాసరెడ్డి అన్నారు. పాఠశాల నిర్వహణలో కొన్ని సూచనలు, సలహాలు ఎంఈఓ ఏకుల ప్రసాదరావు దృష్టికి తీసుకెళ్ళారు. మధ్యాహ్న భోజనం జగనన్న గోరుముద్ద పథకం అమలు జరుగుతున్న ప్రతి పాఠశాలలో ప్రతి రోజు గ్రుడ్డు, చిక్కి తినేవారి సంఖ్య, గోరుమద్ద తినే వారి సంఖ్య, మొత్తం హాజరైన విద్యార్థుల సంఖ్య ఉండాలన్నారు. నిలువ ఉన్న బియ్యం, చిక్కి, గ్రుడ్లు స్టాక్ బోర్డులో నమోదు చేయాలని తెలిపారు. కోడిగ్రుడ్లు పగిలాయని, కాకులెట్టుకెళ్ళాయని చెప్పేవారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. ఎండిఎం గోరుమద్ద తినే విద్యార్థులకు టోకెన్ విధానం అమలు చేయాలని తెలిపారు. పేరెంట్స్ కమిటీలు, తల్లిదండ్రుల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వం విద్య కోసం అనేక సంస్కరణలు తీసుకువచ్చిందని, ప్రజల భాగస్వామ్యంతోడై మన బడి అనే బాధ్యత ఉన్నప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని శ్రీనివాసరెడ్డి తెలిపారు.




## పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు

**అచ్చంపేట, నవంబర్ 11 ప్రభాతవార్త :** కావేరి సీడ్స్‌కు చెందిన సిక్సర్ పత్తి విత్తనాలు వేసి నష్టపోయిన రైతుల పొలాలను శుక్రవారం లాం శాస్త్రవేత్తలు పరిశీలించారు. మండలంలోని తాళ్ళచెరువు గ్రామానికి చెందిన రైతులు సుమారు 500 ఎకరాలకు పైగా కావేరి సీడ్స్ రకం సిక్సర్ పత్తి విత్తనాలు వేశారు. ఎన్ని నెలలు గడిచినా పూత, పంట కాయలేదు. నకిలి విత్తనాలు వేసి మోసపోయామని సంబంధిత అధికారులకు, శాసనసభ్యులు నంబూరు శంకరరావు దృష్టికి తీసుకెళ్ళారు. ఎమ్మెల్యే శంకరరావు లాం శాస్త్రవేత్తలు వచ్చి పరిశీలించమని ఆదేశించడంతో శుక్రవారం శాస్త్రవేత్తలు వచ్చి పంటను పరిశీలించారు. అంతేకాక కావేరి సీడ్స్ యజమానులను పిలిపించి అడిగి తెలుసుకున్నారు. రైతులు అంతా మాకు నకిలి విత్తనాలు అంటగట్టారని, మాకు నష్టపరిహారం చెల్లించాలని నిలదీశారు. క్రోసూరు వ్యవసాయ సంచాలకులు వి.హనుమంతరావు, లామ్ శాస్త్రవేత్తలు, రైతులు ఉన్నారు.



## గడప గడపకూ సంక్షేమం

**కొల్లిపర, నవంబరు 11 ప్రభాతవార్త:** పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తూములూరులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నాబత్తుని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి, శాసనసభ్యుడిగా శివకుమార్ అను నేను మూడు సంవత్సరాల పాలనలో తూములూరులో రూ.5 కోట్ల 52 లక్షల 66 వేలను ప్రజలకు సంక్షేమాన్ని అందించటం జరిగిందన్నారు. గడప గడప ద్వారా వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ అరుణాబాయి, ఎంపిపి భీమవరపు పద్మావతి, మాజీ ఎమ్మెల్యే ఎంవి.శివరామకృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ మర్రెడ్డి బ్రహ్మారెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాసులు, తహశీల్ధార్ నాంచారయ్య, వైసీపీ మండల కన్వీనర్ ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి, వల్లభాపురం ఉప సర్పంచ్ అవుతు పోతిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు బొల్లిముంత పోతురాజు, అద్దంకి బోసుబాబు, మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి, సొసైటీ అద్యక్షుడు ఈమని హరికోటిరెడ్డి, ఎంపిటీసీ సభ్యులు అవుతు బసవపున్నారెడ్డి, మర్రెడ్డి మాధవి, శ్రీలత, నాయకులు బద్దిగం శ్రీనివాసరెడ్డి, అడపా నారాయణరెడ్డి, ఉయ్యూరు ఉమామహేశ్వరరెడ్డి, అద్దంకి వేణుగోపాల్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## జగనన్న స్వచ్ఛ సంకల్పంపై ప్రజలకు అవగాహన కలిగించాలి

**కొల్లిపర, నవంబరు 11 ప్రభాతవార్త:** జగనన్న స్వచ్ఛ సంకల్పంను అత్యంత ప్రాధాన్యత కార్యక్రమంగా పరిగణించి దానిపై ప్రజలకు అవగాహన కలిగించాలని జిల్లా పంచాయతీ అధికారి ఆర్.కేశవరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అత్తోటలో జగనన్న స్వచ్ఛ సంకల్పం ..సంపద తయారీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. సచివాలయ సిబ్బందికి జగనన్న స్వచ్ఛ సంకల్పం పై తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగపుణేశ్వరరావు, డీఎల్‌పిఓ శ్రీనివాసరావు, ఈఓపిఆర్‌డి సమతావాణి, పంచాయతీ కార్యదర్శి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలతో ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం

**కొల్లిపర, నవంబరు 11 ప్రభాతవార్త:** తెనాలి నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్న క్రీడాపోటీలు మండల కేంద్రం కొల్లిపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం హోరాహోరీగా జరిగాయి. హైస్కూల్ కమిటీ ఛైర్మన్ ఆరిమండ మాధవి, ప్రధానోపాధ్యాయుడు గణేష్, సర్పంచ్ పిల్లి రాధిక పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో సుమారు 125 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బాట్మింటన్ పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పాఠశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ బొమ్మారెడ్డి ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ క్రీడల వలన శారీరకంగా ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాం కూడా పొందవచ్చన్నారు. ప్రధానోపాధ్యాయుడు గణేష్ మాట్లాడుతూ క్రీడలతో కూడిన విద్యతో సమాజంలో మంచి గుర్తింపు వస్తుందన్నారు. నియోజకవర్గ స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు జిల్లా స్థాయి ఆటల పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు భారతి, రమేష్, దేవదాసు, సీఆర్పీ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.






# భారత ప్రభుత్వ నిబద్ధతతో తెలంగాణకు ఆధునిక మౌలిక సదుపాయాలు

"ఉత్తమమైన రవాణా, అనుసంధానం, ఉత్పాదకత, స్థిరత్వం మరియు భద్రత కొరకు భవిష్యత్ తరం మౌలిక సదుపాయాల కల్పన కొరకు మా ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తున్నది."

**నరేంద్ర మోదీ**, ప్రధానమంత్రి

## రూ. 2,300 కోట్ల పెట్టుబడితో 3 జాతీయ రహదారి ప్రాజెక్టులకు శంఖుస్థాపన

### 'మెదక్-సిద్దిపేట-ఎల్కతుర్తి' సెక్షన్ లో పేవ్డ్ షోల్డర్స్‌తో రెండు వరుసల రహదారి విస్తరణ

(NH-765DG I పొడవు : 134 కి.మీ I వ్యయం: ₹ 1461 కోట్లు)

### 'బోధన్-బాసర-భైంసా' సెక్షన్ లో పేవ్డ్ షోల్డర్స్‌తో రెండు వరుసల రహదారి విస్తరణ

(NH-161BB I పొడవు : 56 కి.మీ. I వ్యయం: ₹ 644 కోట్లు)

### 'సిరొంచ - మహదేవ్‌పూర్' సెక్షన్ లో పేవ్డ్ షోల్డర్స్‌తో రెండు వరుసల రహదారి విస్తరణ

(NH-353C I పొడవు : 17 కి.మీ. I వ్యయం: ₹ 163 కోట్లు)

- 2014 నుండి తెలంగాణలో జాతీయ రహదారుల పొడవు రెండింతలు పెరిగింది.
- ప్రధాన మంత్రి ప్రస్తుత చొరవ, దీర్ఘ దృష్టితో తెలంగాణకు అత్యాధునిక మౌలిక సదుపాయాలతో మరింత మెరుగు పరుచుట.
- తెలంగాణ అభివృద్ధికి రూ. 6500 కోట్ల వ్యయంతో ఎకనామిక్ కారిడార్‌ల నిర్మాణం.
- హైదరాబాద్ చుట్టు 350 కి.మీ. పొడవైన రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) నిర్మాణంతో అనుసంధానం.
- హైదరాబాద్ నగరంలో రూ.3821 కోట్లతో ఫ్లైఓవర్లు & ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం.
- 207 కి.మీ. పొడవైన ఆధునిక జాతీయ రహదారుల నిర్మాణంతో తెలంగాణ అభివృద్ధి కోసం భారత ప్రభుత్వ ప్రయత్నాలు మరింత వేగవంతం.
- తెలంగాణలోని వ్యవసాయ, వస్త్ర మరియు పాల ఉత్పత్తి ప్రాంతాలకు మెరుగైన జాతీయ రహదారులతో అనుసంధానికి 3 ప్రాజెక్టులతో నిర్ధారణ.
- హైదరాబాద్ వరంగల్ ఇండస్ట్రియల్ కారిడర్, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌ను అనుసంధానించే ప్రాజెక్టుల ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు.
- తెలంగాణ మరియు మహారాష్ట్ర మధ్య అంతర్రాష్ట్ర కనెక్టివిటీని బలోపేతం చేయడం.
- బొగ్గు గనులు మరియు థర్మల్ పవర్ ప్లాంట్ ప్రాంతాలకు సులువైన మార్గం లభ్యం.
- బలమైన జాతీయ రహదారుల అనుసంధానం ద్వారా మేడారంలోని ప్రసిద్ధ గిరిజన పుణ్యక్షేత్రం (సమ్మక్క-సారక్క) మరియు బాసరలోని సరస్వతి ఆలయానికి త్వరగా చేరుకోవడానికి మెరుగైన సౌకర్యం.

## శ్రీ నరేంద్ర మోదీ

**ప్రధాన మంత్రి**

వారి అమృత హస్తాల మీదుగా

అధ్యక్షత వహించువారు

**డా. తమిళసై సౌందరరాజన్**
గవర్నర్, తెలంగాణ

**శ్రీ కె.చంద్రశేఖర్ రావు**
ముఖ్యమంత్రి, తెలంగాణ

**జి. కిషన్ రెడ్డి**
కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మరియు ఈశాన్య ప్రాంతం అభివృద్ధి శాఖ మంత్రివర్యులు

**శ్రీ వేంకటేశ్ నేత బోర్లకుంట**
పార్లమెంటు సభ్యుడు

**శ్రీ బండి సంజయ్ కుమార్**
పార్లమెంటు సభ్యుడు (లోక్‌సభ)

**శ్రీ కోరుకంటి చందర్**
శాసన సభ సభ్యుడు

**12 నవంబర్, 2022 (శనివారం) మధ్యాహ్నం 2.30 గం॥లకు**
**NTPC, రామగుండం నందు, తెలంగాణ**

DD న్యూస్‌లో ప్రత్యక్ష ప్రసారంలో చేరండి

# జనాభా ప్రాతిపదికన దేశంలో బిసి రిజర్వేషన్లు పెంచాలి

## - బిసిలకు పెద్ద పీట వేస్తున్న ఘనత సిఎం జగన్‌దే

## - రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య



ఆర్ కృష్ణయ్యను సన్మానిస్తున్న బిసి సంఘం జిల్లా అధ్యక్షులు చక్రధర్ యాదవ్

**అనంతపురం, నవంబర్ 11 ప్రభాతవార్త బ్యూరో** జనాభా ప్రతిపాదికన దేశంలో బిసి రిజర్వేషన్లను పెంచాలని రాజ్య సభ సభ్యులు, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. అనంతపురం నగరానికి విచ్చేసిన ఆయన అనంతపురం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిసిలకు రాజ్యాధికారం కల్పించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో రాజ్యాంగ బద్ధ పదవులతోపాటు నామినేటెడ్ పదవుల్లో సైతం రిజర్వేషన్లను కల్పిస్తున్న ఘనతను సాధిస్తున్నారన్నారు. బిసిల అభివృద్ధి బాటలో పయనించాలంటే విద్యతోపాటు రాజకీయంగాకూడా రాణించాలని అప్పుడే చైతన్యవంతులైన బిసి సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. బిసిలను గతంలో పాలించిన నేతలు ఓటు బ్యాంకుగా వాడుకున్నారు తప్పా వారికి సరైన ప్రాధాన్యతను కల్పించలేక పోయారన్నారు. అయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బిసిలకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తుండటంతోపాటు అన్ని కులాలకు కార్పోరేషన్లు ఏర్పాటు చేసి వాటికి పాలక వర్గాలను ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నారు. బిసిలు ఓటర్లు మాత్రమే కాదని, లీడర్లుకావాలన్న లక్ష్యంతో సర్పంచులు, ఎంపిటిసిలు, ఎంపిపిలు జడ్పి చైర్మన్లు, మేయర్లు వంటి పదవులలో సముచితస్థానం కల్పించి నాయకత్వ బాధ్యతలను అప్పగించారన్నారు. రాజకీయంగా వాటా ఇవ్వడంతోపాటు బడ్జెట్‌లో కూడా వాటాకల్పించి బిసిలకు అండగానిలుస్తున్నారనికొనియాడారు. 49 సంవత్సరాల పాటు బిసి సమస్యలపై తన పోరాట ప్రస్తానంలో ఎందరో ముఖ్యమంత్రులనుచూశానని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లాంటి ముఖ్యమంత్రి తొలిసారిగా చూస్తున్నాన్నారు. బిసి బిల్లు పార్లమెంట్‌లోప్రవేశ పెట్టి చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. బిసిల అభ్యున్నతి కోసం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న కృషిని చూసి ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు ఆయనపై ఆరోపణలు చేస్తున్నారని బిసిలు ఎవరూ వారి మాటలను నమ్మవద్దని సూచించారు. బిసిలకు అన్నింటిలో సమాన హక్కులు కల్పించిన వైఎస్ఆర్ కా ంగ్రెస్ పార్టీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వాదించాలని కోరారు. అంతకు మునుపు కనకదాసు జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అంతకు మునుపు బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చక్రధర్ యాదవ్ నివాసానికిఆయన విచ్చేసి తేనేటి విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో బిసి కులాల జేఏసి రాష్ట్ర కన్వీనర్ రమేష్‌గౌడ్, నాయకులు జోగి రాజేంద్ర, బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అధ్యాపకులు కొత్తపద్ధతుల్లో బోధనకు సన్నద్ధం కావాలి

## తిరుపతి పద్మావతి వర్సిటీ స్నాతకోత్సవంలో గవర్నర్ హరిచందన్



**తిరుపతి,నవంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** మారుతున్న కాలానికి అనుగుణంగా ఉమ్మడి బోధన, వర్చువల్ లర్నింగ్, ఉపన్యాసాల ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థల మధ్య విజ్ఞానాన్ని పంచుకోవాలని ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర గవర్నర్,తిరుపతి పద్మావతి విశ్వవిద్యాలయం ఛాన్సలర్ బిశ్వభూషణ్ హరిచందన్ పిలుపునిచ్చారు. అధ్యాపకులు కొత్తపద్ధతుల్లో బోధనకు సన్నద్ధం కావాలని అన్నారు. భారతీయ ఉన్నత విద్యాసంస్థలలో తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం 24వ స్థానంలో నిలవడం, 2021-22 ఫార్మశీ విభాగంలో 42వ ర్యాంకు సాధించడం సంతోషమన్నారు. పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం 19,20వ స్నాతకోత్సవం శుక్రవారం మధ్యాహ్నం జరిగింది. ఈ వేడుకకు కులపతి హోదాలో గవర్నర్ హరిచందన్ పాల్గొన్నారు. ఈ విశ్వవిద్యాలయం విద్యార్థినులను దేశ నిర్మాణ కర్తలుగా శిక్షణ ఇవ్వాలనే స్థాపించిన లక్ష్యాన్ని సాధించి జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకునే విధంగా ఉందని అన్నారు. ఎన్‌ఈపి 2020 విద్యార్థులలో సామర్థ్యాన్ని మెరుగు పరచడానికి, వంద శాతం బాలికలు పాఠశాలల్లో నమోదుకు అవకాశం వంటి చట్టాలు ఉన్నాయని చెప్పారు. ఇప్పటికే ఈ విశ్వవిద్యాలయం నుండి 6వేలమందికిపైగా విద్యనభ్యసించి ప్రపంచ వ్యాప్తంగా ఉన్నత స్థాయిల్లో ఉన్నారనడానికి గర్వకారణంగా ఉందని గవర్నర్ అన్నారు. డిగ్రీ పట్టాలు అందుకున్న వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య డి.జమున,రిజిస్ట్రార్ ఆచార్య మమత చేతుల మీదుగా కూచిపూడి కళాకారిణి డాక్టర్ పద్మజారెడ్డికి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఇంకా 71మందికి పిహెచ్‌డిలు,ముగ్గురు ఎంఫిల్, 1902మంది వివిధ కోర్సుల్లో పట్టాలు అందుకున్నారు. వీరిలో అత్యున్నత ప్రతిభ కనబరచిన విద్యార్థినులకు బంగారు పతకాలు, బుక్‌ప్రైజ్‌లు, నగదు అవార్డులను 108మందికి అందజేశారు. కాగా బిఇడి విద్యావిభాగంలో ప్రతిభ కనబరచిన అంధ విద్యార్థిని కె.హేమలతకు బంగారుపతకం గవర్నర్ హరిచందన్ ప్రదానం చేసి ప్రత్యేకంగా అభినందించారు.



# ఏడుకొండలవాడా.. ఎప్పటికి నీ దర్శనం

## - జోరువానలోనూ తగ్గని భక్తులు

**తిరుమల,నవంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం.. వరుసగా రెండవశని,ఆదివారాలు సెలవులు రావడంతో శుక్రవారం ఉదయానికే కలియుగవైకుంఠం తిరుమల భక్తులతో పోటెత్తింది. గత రెండు రోజులుగా సాధారణంగా ఉన్న భక్తులు శుక్రవారం ఉదయానికి అనూహ్యంగా పెరిగారు. కొండపై వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్- 2లో కంపార్టుమెంట్లన్నీ నిండిపోయాయి. పెరిగిన భక్తుల రద్దీతో స్వామివారి సాధారణ సర్వదర్శనానికి 24గంటలు సమయం పడుతోంది. సమయ నిర్ధేశిత సర్వదర్శనం టోకెన్లు, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ ఆన్‌లైన్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సుమారు ఐదు గంటల సమయం పడుతోంది. భక్తులకు టిటిడి అధికారులు సకల సౌకర్యాలు కల్పించినా కొండపై కురుస్తున్న జోరు వర్షంతో చలిగాలిపెరిగింది. సాయంత్రానికి సర్వ దర్శనంలో 50వేలమంది భక్తులు మహాలఘులో ఇష్టదైవాన్ని దర్శనం చేసుకున్నారు. కంపార్టు మెంట్లలో భక్తులకు అన్నప్రసాదాలు అందిస్తున్నారు.

# విద్యలో సైద్ధాంతిక నిర్మాణంతోనే సమాజం అభివృద్ధి

## - ఎఎన్‌యు విసి ప్రొఫెసర్ రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబరు11,** ప్రభాతవార్త: దేశంలో విద్యావ్యవస్థలో సంస్కరణలు తీసుకొచ్చిన భారతరత్న మౌలానా అబుల్‌కలాం ఆజాద్‌ను ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఏఎన్‌యు వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ అన్నారు. నేటి విద్యావ్యవస్థ తరగతి గదినుంచి సమాజంలోకి వెళ్ళినప్పుడు విద్యకు పరమార్థం ఉంటుందన్నారు. అటువంటి మార్పులు తీసుకువస్తేనే మౌలానా ఆజాద్‌కు నిజమైన నివాళి అర్పించినట్లైతుందని పేర్కొన్నారు. విద్యలో సైద్ధాంతిక నిర్మాణం జరగాలని సూచించారు. విద్యాద్వారానే సమాజంలో మార్పు వస్తుందని వివరించారు. దేశంలో ఉన్న గొప్ప సంఘసంస్కర్తలు ఎన్నో సంస్కరణలు చేశారని కొనియాడారు. వాటిని ముందుకు తీసుకెళ్ళాలంటే ప్రతీ ఒక్కరు బాధ్యత తీసుకోవాలన్నారు. అలాగే మైనారిటీస్ సంక్షేమానికి కృషిచేయాలన్నారు. సామాజికంగా వారిని అబివృద్ధిలోకి తీసుకురావాలని పేర్కొన్నారు. శుక్రవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని విద్యావిభాగం ఆధ్వర్యంలో భారత తొలి విద్యాశాఖా మంత్రి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ విద్యా దినోత్సవం, మైనార్టీ దినోత్సవంలు జరిగాయి. ఈ వేడుకలకు విభాగాధిపతి ఆచార్య పి.బ్రహ్మాజీరావు అధ్యక్షత వహించారు. కీలకోపన్యాసకులుగా పాల్గొన్న విజయవాడలోని ఇగ్నో రీజనల్ డైరెక్టర్ ఆచార్య కె.సుమలత పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ ప్రవేశపెట్టిన నిర్భంద విద్య, బాలికా విద్యా, మౌలిక విద్యా విధానాలు సమాజానికి. విద్యార్థుల అభ్యున్నతికి ఎలా దోహపడ్డాయో వివరించారు. నూతన జాతీయ విద్యావిధానం ద్వారా విద్యా విధానంలో మార్పులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో భారత్ విద్యారంగంలో ఇరత దేశాలకు విశ్వగురువుగా నిలుస్తుందని పేర్కొన్నారు.




ఈ వేడుకల్లో ఆర్ట్స్ కళాశాల డీన్ డా॥ఎం.ఎస్తేరు సునీల, బిఒఎస్ ఛైర్మన్ డాక్టర్ జె.ఆర్.ప్రియ దర్శిని, డా॥ సరోజ, డా॥టి.విమల, అధ్యాపకులు డా॥ ఎం. వసంతరావు, డా॥సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత

## రూ.450 కోట్లతో 10 వేల మందికి లబ్ది కల్గేలా ప్రణాళిక- రాయలసీమ జిల్లాల్లో చిత్తూరు జిల్లా అగ్రస్థానం - చిత్తూరు జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు అనుకూల వాతావరణం - రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ కార్యదర్శి చిరంజీవి చౌదరి

**చిత్తూరు, నవంబర్ 11** ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ-2025ను ఆమోదించిందని, దీని ద్వారా ప్రతి జిల్లాలో సెకండరీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు చర్యలు తీసుకొంటున్నామని రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ కార్యదర్శి చిరంజీవి చౌదరి అన్నారు. చిత్తూరు ఆర్‌అండ్‌బి అతిధి గృహంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్రంలో 2020-25 సంవత్సరాలకు గాను 450 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 10 వేల మందికి లబ్ది చేకూర్చేవిధంగా ఈ పథకం రూపొందించడం జరిగిందన్నారు. ఈ పథకం కింద ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 835 మందికి రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ పథకం కింద చిత్తూరు జిల్లాలో ఇప్పటి వరకు 64 మందికి రుణాలు మంజూరు చేయగా రాయలసీమ జిల్లాల్లో చిత్తూరు జిల్లా ఈ పథకంలో అగ్రస్థానంలో నిలిచిందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ-2025లో భాగంగా మొదటి దశలో ప్రతి జిల్లాలో ప్రధానంగా పండిస్తున్న పంటలకు సంబంధించి 10 పెద్ద సెకండరీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధ పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం ద్వారా క్వాలిటీ సర్టిఫికేషన్, ప్రొడ్యూస్ సర్టిఫికేషన్, బ్రాండింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్, స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్, వర్కింగ్ క్యాపిటల్, మౌళిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు అందించడం జరుగుతుందన్నారు. దీని ద్వారా రాష్ట్రంలో అక్కడక్కడ ప్రస్తుతం అనధికారికంగా నిర్వహిస్తున్న ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను అధికారికంగా నిర్వహించుకోవడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. అలాగే ప్రతి జిల్లాకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా హార్టికల్చర్ ఆఫీసర్‌ను నియమించడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టుకు అయ్యే మొత్తం వ్యయంలో 60:40 నిష్పత్తిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భాగస్వాములుగా వుంటాయన్నారు. అలాగే ఈ పథకం కింద ఆహార శుద్ధి సంబంధిత వ్యాపారాలు నిర్వహిస్తున్న స్వయం సహాయక సంఘాలకు విత్తనం, మూలధనం నిమిత్తం 40 వేల రూపాయలు గ్రాంట్ రూపంలో ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే బ్యాంకుల ద్వారా రుణాలు సైతం పొంది యూనిట్లను ఏర్పాటు చేసుకోవచ్చునన్నారు. యూనిట్‌ల ఏర్పాటుకు అవసరమైన డిపిఆర్‌లను సిద్ధం చేసుకోవడానికి ఫుడ్ ప్రాసెసింగ్ డిపార్ట్‌మెంట్ సిద్ధంగా వుంటుందన్నారు. రానున్న రోజుల్లో ఎంఎస్ఎంఇ కింద ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెద్ద ఎత్తున ఏర్పాటు చేసుకొనే అవకాశం వుంటుందన్నారు. దీని ద్వారా రైతులకు ఆదాయం లభిస్తుందని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు. జిల్లాలో ప్రస్తుతం తేనె ప్రాసెసింగ్ యూనిట్‌లో ప్రతి నెలా 500 నుండి 700 కిలోలను ప్రాసెసింగ్ చేసి ప్రైవేటు కంపెనీల ద్వారా మార్కెటింగ్ చేస్తున్నామన్నారు. ప్రైమరీ, సెకండరీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందన్నారు. దీని ద్వారా రైతులు తాము పండించిన పంటలకు ఎక్కువ శాతం మార్కెటింగ్ చేసుకొనే అవకాశం లభిస్తుందన్నారు. చిత్తూరు జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు అవకాశాలు ఎక్కువగా వున్నాయని దీనిని సద్వినియోగం చేసుకొంటే జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందడంతో పాటు రైతులకు మరింత మేలు జరుగుతుందన్నారు.

# కడియద్ద బాణసంచా తయారీ కేంద్రంలో భారీ విస్ఫోటం, ముగ్గురు మృతి, ఒకరికి గాయాలు

**తాడేపల్లిగూడెం,నవంబర్11,ప్రభాతవార్త** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం కడియద్ద గ్రామంలో బాణసంచా తయారీ కర్మాగారంలో గురువారం రాత్రి సంభవించిన భారీ విస్ఫోటనంలో ముగ్గురు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడి రాజమండ్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. భూకంపం వచ్చినంత తీవ్రస్థాయిలో జరిగిన ఈ విస్ఫోటనానికి కారణాలు ఏమిటి? అసలు కారకులెవరు? అనేది చర్చనీయాంశమయింది. గురువారం రాత్రి ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ,ధర్మాదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ వి.ప్రశాంతి, డిఐజి, ఎస్.పి. తదితర జిల్లా ఉన్నతాధికారులు రాత్రికి రాత్రే హుటాహుటిన సంఘటనా స్థలాన్ని సందర్శించి సహాయక చర్యలు పర్యవేక్షించారు. ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తక్షణమే సమాచారాన్ని ముఖ్యమంత్రికి అందించడంతో మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియోను కూడా ప్రకటించారు. ఈ భారీ విస్ఫోటనంతో బాణసంచా తయారీ కర్మాగారంలో పని చేస్తున్న వారిలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరు ఆసుపత్రికి తీసుకువెళుతుండగా మరణించారు. తీవ్రంగా గాయపడిన ఒక వ్యక్తి చికిత్స పొందుతున్నారు. పేలుడు ధాటికి ఆ ప్రాంతంలో ఉన్న కొబ్బరిచెట్టు, సిమెంటు ఇటుకలు, రేకులు వంటివి ఎగిరిపడ్డాయి. అలాగే మృతుల అవయవాలు తెగిపడి మాంసం ముద్దల్లా చెల్లాచెదురుగా పడ్డాయి. శుక్రవారం ఫోరెన్సిక్ నిపుణులు వచ్చి సంఘటనా స్థలంలో నమూనాలు సేకరించారు. అయితే ఈ ఘోర ప్రమాదారిని కారణాలు ఏమిటనేదానిపై చర్చ జరుగుతోంది. వాస్తవానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం 15 కేజీలకు మించి ఈ బాణసంచా తయారీ కేంద్రంలో నిల్వ ఉంచకూడదు. తయారైన సరుకు ఎప్పటికప్పుడు బయటకు వెళ్లిపోయినా ముడి సరుకు 15 కేజీలు మాత్రమే ఉండాలి. తయారైన సరుకు అయినా, తయారీకి ఉపయోగించే ముడి సరుకు అయినా 15 కేజీల లోపు మాత్రమే ఉండాలి. కాని ఇక్కడ భారీ మొత్తంలో క్వింటాళ్లు కొలదీ తయారైన సరుకుతో పాటు ముడి సరుకు కూడా అక్రమంగా నిల్వ చేసినట్లు తెలుస్తోంది. ఈ కారణంగానే ప్రమాదం జరగగానే ఆ నిల్వలు పేలడంతో భారీ శబ్దాలతో పాటు మంటలు ఎగిసిపడ్డాయని, అలాగే పేలుడు ధాటికి మృతుల శరీరం తునాతునకలై అవయవాలు తెగిపడ్డాయని భావిస్తున్నారు. దీంతోపాటు సంఘటన స్థలంలో ఉన్న కొబ్బరి చెట్లు, రేకులు,



సిమెంటు ఇటుకలు వంటివి కూడా ఎగిరిపడ్డాయి. అంతే కాకుండా కడియద్ద గ్రామంతో పాటు తాడేపల్లిగూడెం పట్టణంలో సైతం ఈ పేలుడు శబ్దానికి భూకంపం వచ్చినంత తీవ్రత కనిపించింది. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన వారు ఇక్కడ పని చేస్తున్నారు. అనుమతికి మించి భారీ మొత్తంలో బాణసంచాతో పాటు ముడి సరుకు నిల్వ చేసినా సంబంధిత అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం ప్రమాదానికి కారణమనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మామూళ్ల మత్తులో అధికార యంత్రాంగం నిద్రపోవడంతోనే ఇంత భారీ విస్ఫోటనంతో పాటు ముగ్గురు ప్రాణాలు పోవడానికి కారణమని ఆరోపిస్తున్నారు. బాణసంచా తయారీకి, బాణసంచా విక్రయాలకు గత కొన్ని దశాబ్దాలుగా జిల్లాలో తాడేపల్లిగూడెం ప్రధాన కేంద్రంగా విరాజిల్లుతోంది. అటువంటి ఈ ప్రాంతంలో సంభవించిన కడియద్ద విస్ఫోటనంతో బాణసంచా తయారీదారులు, వ్యాపారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఏ సమయంలో ఏ ప్రమాదం ముంచుకొస్తుందోననే ఆందోళన వ్యక్తమవుతోంది. కడియద్ద ప్రమాదంతో ఇప్పటికే తయారీదారులు, వ్యాపారులు సరుకును రహస్య ప్రదేశాలకు తరలించి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కడియద్ద విస్ఫోటనంతో అయినా అధికార యంత్రాంగం కళ్లు తెరచి తాడేపల్లిగూడెం పరిసర ప్రాంతాల్లో బాణసంచా తయారీ కేంద్రాలు, వ్యాపారుల నిల్వ కేంద్రాలపై తనిఖీలు చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# పార్టీ జెండాలు, బ్యానర్ల తొలగింపుపై సోమువీర్రాజు ఫైర్

## జివిఎంసి అధికారుల తీరుపై అసహనం


**ప్రభాతవార్త, విశాఖపట్నం :** ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతాపార్టీ అధినేత సోమువీర్రాజుకు కోపం వచ్చింది. అంతే నడిరోడ్డుపై జీవీఎంసీ అధికారులపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అందుకు కారణం లేకపోలేదు. శనివారం, ఆదివారాల్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ విశాఖ పర్యటన నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసింది. దీనికి ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి భారీగా జనసమీకరణకు వైసీపీ, బీజేపీ ప్రణాళికలు సిద్ధం చేసుకుని అమలు పరుస్తున్నాయి. కాగా ప్రధాని పర్యటన నేపథ్యంలో నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు జీవీఎంసీ సర్వశక్తులూ ఒడ్డుతోంది. అన్ని జంక్షన్లు లైటింగ్‌తో శోభను సంతరించుకున్నాయి. ప్రధాని సభ సక్సెస్‌ను తమ ఖాతాలో వేసుకునేందుకు వైసీపీ, బీజేపీ పోటీ పడుతున్నాయి. ఇందులో భాగంగా ప్రధాన కూడళ్ళలో బీజేపీ జెండాలు, బ్యానర్లు, వాల్‌పోస్టర్లతో నగర బీజేపీ ముంచెత్తింది.
దీంతో అధికార పార్టీ వైసీపీ జీవీఎంసీ అధికారులను రంగంలోకి దింపి బీజేపీ జెండాలను, బ్యానర్లు, వాల్ పోస్టర్లను తొలగించేందుకు శనివారం సాయం త్రం రంగంలోకి దిగి సిరిపురం జంక్షన్ సర్కిల్‌లో బీజేపీ జెండాలను తొలగింస్తోంది. ఈ సమాచారం అందుకున్న రాష్ట్ర పార్టీ అధ్యక్షులు సోమువీర్రాజు



హుటాహుటిన సిరిపురం చేరుకుని జెండాలను తొలగిస్తున్న జీవీఎంసీ సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. ఒక దశలో అధికారులపై తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. జాతీయ పార్టీ జెండాలను ఎలా తొలగిస్తారంటూ మండిపడ్డారు.
తాము ముందుగా కమిషనర్‌తో మాట్లాడిన తరువాతనే జెండాలను ఏర్పాటు చేశామని ఇప్పుడెలా తొలగిస్తారంటూ నిలదీశారు.
జీవీఎంసీ వాహనంలోని పార్టీ జెండాలు, బ్యానర్లను తానే స్వయంగా కిందకు లాగి సర్కిల్‌లో అలంకరించమని పార్టీ క్యాడర్‌ను ఆదేశించారు.

# ఢిల్లీ లిక్కరు స్కామ్‌లో సిఎం జగన్‌కు ముడుపులు అందాయి: సిపిఐ రామకృష్ణ

**విజయవాడ,నవంబరు11, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి రాష్ట్ర సమితి కార్యదర్శి,మాజీ ఎంఎల్‌ఏ కె.రామకృష్ణ తీవ్ర ఆరోపణలు చేసారు.ఎంపీ విజయసాయిరెడ్డి అత్యంత సమీప బంధువు శరత్ చంద్రారెడ్డికి ఈ స్కామ్‌లో 30శాతంపైగా భాగసా వ్యమ్యం ఉన్నట్లు విచారాణాధికారులు ప్రకటించారన్నారు.శుక్రవారం రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ శరత్‌చంద్రారెడ్డి నుంచి జగన్‌కు భారీగా ముడుపులు అందాయన్నారు.రూ.9వేల కోట్లుకు పైగా ముడుపులు జగన్ తీసుకున్నట్లు అభియోగాలున్నాయన్నారు.ఇవన్ని ఏపీ సీఐడీకి కన్పించలేదా ? అని ప్రశ్నించారు,కేసుల నుంచి,ఇతర అభియోగాలనుంచి బయటపడేందుకు సీఎం జగన్ నానా తంటాలు పడుతున్నారన్నారు.ఏపీకి ప్రత్యేక హోదా,విశాఖ స్టీల్



ప్లాంటును ప్రైవేటీకరణ చర్యలకు సంబంధించి కేంద్రాన్ని నిలదీయాల్సిన సీఎం జగన్ ప్రధాని మోడీ ముందు తలలు వంచుతున్నారన్నారు,విశాఖలో స్టీల్ ప్లాంట్ కార్మికులకు అరెస్ట్ చేయడం దారుణమన్నారు.ప్రజా సంఘాల నేతలను గృహ నిర్బంధం చేసారని మండిపడ్డారు.ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని మోడీని జగన్ డిమాండ్ చేయాలన్నారు.విశాఖ స్టీల్ ప్లాంట్‌పై మోడీతో ప్రకటన చేయించాలన్నారు.సీఎం జగన్ అనుసరిస్తున్న నిరంకుశ విధానాలకు కాలం చెల్లనున్నదన్నారు.ప్రజలు తమ హక్కులపై ఉద్యమించే హక్కులను కాలరాయడం సరికాదన్నారు.

# పెనమలూరు తహసీల్దార్ బద్రు తమ్ముడు చంటి ఇంట్లో ఎసిబి సోదాలు

**ఎ కొండూరు, నవంబరు 11, ప్రభాతువార్త'** కృష్ణాజిల్లా పెనమలూరు మండల తహసీల్దారుగా విధులు నిర్వహిస్తున్న గుగులోతు బద్రు నాయక్ ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నాడనే ఫిర్యాదు మేరకు విజయవాడ ఎసిబి రేంజ్ డిఎస్‌పి ఆదేశాల మేరకు ఎసిబి సిఐ నాగరాజు, సిబ్బంది ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కుమ్మరికుంట్ల తండా గ్రామాంలో బద్రు నాయక్ తమ్ముడు గుగులోతు చంటి ఇంట్లో శుక్రవారం ఉదయం సోదాలు నిర్వహించారు. ఈ సోదాలో తహశీల్దార్ బద్రునాయక్ అతని భార్య, తల్లి, బ్రదర్ పేరున ముఖ్యమైన విలువైన ఒరిజినల్ డాక్యుమెంట్లను గుర్తించినట్లు ఈ ఒరిజినల్ డాక్యుమెంట్లకు సంబంధించి బద్రు తమ్ముడు చంటి ఇంట్లో సోదాల్లో రూ.30లక్షల విలువైన ఒరిజినల్ డాక్యుమెంట్లను సీజ్ చేసినట్లు సిఐ నాగరాజు తెలిపారు. నగదు, బంగారం లభించలేదని విలేకరులు అడిగిన ప్రశ్నకు సిఐ నాగరాజు బదులిచ్చారు. ఇంకా పెనమలూరు, తహశీల్దార్ అత్తమామలకు చెందిన మైలవరం నియోజకవర్గం రెడ్డిగూడెం మండలం కుదప గ్రామంలోని ఇళ్లతోపాటు 7 చోట్ల తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎసిబి రేంజ్ ఆఫీస్‌లో బద్రునాయక్‌పై కేసు నమోదయినట్లు ఆ కేసుకు సంబంధించి సెర్చ్ వారెంట్‌లతో ఈ సోదాలు నిర్వహిస్తున్నట్లు సిఐ నాగరాజు తెలిపారు. ఈ కుమ్మరికుంట్ల తండా గ్రామంలో బద్రునాయక్ తమ్ముడు చంటి ఇంట్లోనే రూ.30లక్షల విలువైన ఒరిజినల్ డాక్యుమెంట్లు స్వాధీనపర్చుకోవడం గమనార్హం. ఈ తహసీల్దార్ బద్రునాయక్ ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండల తహసీల్దార్ కార్యాలయంలో 2005కు ముందు జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ ప్రమోషన్‌పై నందివాడ మండలానికి వెళ్లారు. ఒక సామాన్య గిరిజన కుటుంబంతో పుట్టి చదువుకుని ఉద్యోగం సంపాదించి తహసీల్దార్ హోదాల్లో ఉండి ఈ విధమైన అక్రమార్జనకు పాల్పడటం ఒక్క కుమ్మరికుంట్ల తమ్ముడు చంటి ఇంట్లోనే రూ.30లక్షల విలువైన ఆస్తి ఒరిజినల్ డాక్యుమెంట్లు లభించడం చూస్తే ఇంకా మరో 7 చోట్ల నిర్వహించే తనిఖీలో ఈ తహసీల్దార్‌కు చెందిన అక్రమాస్తుల విలువ రూ.కోటిపైనే ఉంటుందని మండల ప్రజలు భావిస్తున్నారు.

## రైతు భరోసా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### - మండల వ్యవసాయాధికారి డేగల వెంకట్రామయ్య

**పొన్నూరు, నవంబర్ 11,ప్రభాతవార్త:** రైతు భరోసా కేంద్రాల సేవలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి డేగల వెంకట్రామయ ్య సూచించారు. స్థానిక



వ్యవసాయాధికారి కార్యాలయంలో మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి రైతులకు ప్రభుత్వం వ్యవసాయశాఖ ద్వారా అందజేస్తున్న సేవలను వివరించారు. మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ లంకపోతు పిచ్చిరెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు పంట నమోదు చేయించుకొన్న జాబితాను సరిచూసుకొని తప్పులున్నట్లయితే సరిచేసుకొనేందుకు అధికారులను సంప్రదించాలన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి డైరెక్టర్ బొద్దులూరి రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు చేయూతనందించాలి

### - మునిసిపల్ మాజీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ బోయిన

**పొన్నూరు, నవంబర్ 11,ప్రభాతవార్త:** వృద్ధులకు చేయూతనందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మునిసిపల్ మాజీ డిప్యూటీ ఫ్లోర లీడర్ బోయిన శివనాగరాజు అన్నారు. మండల పరిధిలోని కసుకర్రు గ్రామంలోని అమ్మసేవా నిలయంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ పుట్టిన రోజును పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో బోయిన



మాట్లాడారు. వృద్ధాశ్రమాలు లేని సమాజస్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులను వృద్ధాశ్రమాల్లో వదిలేయడం భావ్యం కాదన్న విషయాన్ని ప్రతి కొడుకు ఆలోచన చేయాలన్నారు. పూజ్యనీయులైన తల్లిదండ్రులను గౌరవించినప్పుడే మానవులు అభివృద్ధి చెందుతారని పలువురు పండితులు స్పష్టం చేసిన విషయాన్ని బోయిన గుర్తు చేశారు. ఐలాండ్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహం వద్ద భారీ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ సుల్తాన్, గేరా సుబ్బయ్య, నాగళ్ళ శ్రీనివాసరావు, మొద్దు రమేష్, మౌలాలి, షేక్ వాహిదుల్లా, మొల్లా కరీమ్, షేక్ షఫాయితుల్లా, మర్రెడ్డి సురేందర్‌రెడ్డి, డక్కుమళ్ళ రవి, జంగా రాజేష్, లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు మెడికల్ కళాశాల ప్లాటినమ్ జూబ్లీ పైలాన్‌ను ఆవిష్కరించిన సిఎం జగన్



**గుంటూరు, నవంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు మెడికల్ కళాశాల స్థాపించి 75 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా శుక్రవారం గుంటూరు మెడికల్ కళాశాల ఆవరణలో ప్లాటినం జూబ్లీ పైలాన్‌ను సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర వైద్యఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి విడదల రజనీ, రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున, వైద్యఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎంటి కృష్ణబాబు, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, డాక్టర్ వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ డాక్టర్ శ్యాంసుందర్, నగరపాలక సంస్థ మేయర్ కావటి మనోహర్‌నాయుడు, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యేలు మేకతోటి సుచరిత, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి, కిలారి వెంకట రోశయ్య, మహమ్మద్ ముస్తఫా, మద్దాళి గిరిధర్, ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పద్మావతి దేవి పాల్గొన్నారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి దేవి గుంటూరు మెడికల్ కళాశాల ఏర్పాటు చేసి 75 సంవత్సరాల్లో గత మూడు సంవత్సరాలు మెడికల్ కళాశాల చరిత్రలోనే గోల్డెన్ పీరియడ్ అని, కళాశాలలో అన్ని కేడర్ల ప్రమోషన్లు, ఖాళీల భర్తీతోపాటు నూతనంగా డిపార్ట్‌మెంట్స్ ఏర్పాటుచేసి 32 పీజీ సీట్లు, ఎనిమిది సూపర్ స్పెషాలిటీ సీట్లు పెంచినందుకు కళాశాల తరపు సిఎం జగన్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎపి జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ది ఫాదర్స్ హెల్తీ విజన్ అండ్ ది సన్స్ గోరస్ మిషన్ నినాదంతో దివంగత సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి, రాష్ట్ర సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రాలతో కూడిన ప్లే కార్డులు ప్రదర్శించారు. జూనియర్ డాక్టర్ల స్టైఫండ్ పెంచినందుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపి దివంగత సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి డాక్టర్‌గా ఉన్నప్పటి చిత్రపటాన్ని సిఎంకు అందించారు. కార్యక్రమానికి హాజరైన మెడికల్ కళాశాల విద్యార్థుల దగ్గరకి వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలకరించగా, జైజగన్ అంటూనినాదాలు చేస్తూ సిఎంతోకరచాలనం చేయటానికి మెడికల్ కళాశాల విద్యార్థులు ఉత్సాహం చూపారు. ఈకార్యక్రమంలో మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఉమాజ్యోగి, చంద్రకళా, జిల్లా పరిషత్ సిఇఒ శ్రీనివాసరెడ్డి, గుంటూరు మిర్చియార్డు ఛైర్మన్ చంద్రగిరి ఏసురత్నం, అధికారులు పాల్గొన్నారు.

## గుంటూరులో సిఎం జగన్‌కు ఘనస్వాగతం పలికిన మహిళలు

## సిటీలో రోడ్లకిరువైపులా బారులుతీరిన ప్రజలు, విద్యార్థులు

**గుంటూరు, నవంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** భారతదేశ తొలి విద్యాశాఖా మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ 135వ జయంతిని పురస్కరించుకని గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో రాష్ట్రస్థాయి మైనారిటీల సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యాదినోత్సవంలో పాల్గొనేందుకు విచ్చేసిన సిఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డికి ఇక్కడ పోలీసు కవాతు మైదానంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద ఘన స్వాగతం లభించింద. మంత్రి మేరుగ నాగార్జున, ' మండలి' చీఫ్ విప్ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి, గుంటూరు మేయర్ కావటి మనోహర్‌నాయుడు, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మ, జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్, జిల్లా ప్రజాపరిషత్ ఛైర్‌పర్సన్ హెనీ క్రిస్టీనా, శాసన మండలి ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్యవరప్రసాద్,ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, మురుగుడు హనుమంతరావు, కలలతా, లక్ష్మణరావు, ఎమ్మెల్యేలు మేకతోటి సుచరిత, మహమ్మద్ ముస్తఫా, మద్దాళి గిరిధర్, అన్నాబత్తుని శివ కుమార్, ఉండవల్లి శ్రీదేవి తదితరులు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. సిఎంకు పుష్పగుచ్చాలు అందించిన వారిలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ దేవళ్ల రేవతి, అప్కో ఛైర్మన్ చిల్లపల్లి నాగేశ్వరరావు రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ ఛైర్మన్ మండేపూడి పురుషోత్తం., రాష్ట్ర కృష్ణబలిజ, పూసల కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ కోలా భవానీ, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్, మార్కెట్ యార్డు ఛైర్మన్ చంద్రగిరి ఏసురత్నం, జిడిసిసిబి ఛైర్మన్ రాంతశెట్టి



సీతారామాంజనేయులు, డిసిఎమ్మెస్ ఛైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్లు వనమా బాల వజ్రబాబు, సజీలా, వైకాపా నేతలు మర్రి రాజశేఖర్, మోదుగుల వేణుగోపాలరెడ్డి ఉన్నారు. అనంతరం సిఎం వైఎస్ జగన్ పోలీసు కవాతు మైదానం నుంచి ప్రత్యేక బస్సులో రోడ్డుకిరువైపులా ఉన్నా విద్యార్థులకు, ప్రజలకు అభివాదం చేస్తూ శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఏర్పాటు చేసిన సభావేదిక వద్దకు చేరుకున్నారు.

## ప్రధాని పర్యటనతో విశాఖకు ప్రత్యేక గుర్తింపు

**ప్రభాతవార్త, విశాఖపట్నం** విభజనతో సన్నబడిన ఆంధ్రప్రదేశ్‌కు రాజధానిగా విశాఖపట్నం నగరాని ్న కనీసం పరిశీలించడానికి నిరాకరించిన నాటి తెలుగుదేశం ప్రభుత్వం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత మూడేళ్ళుగా ఇస్తున్న ప్రాధాన్యంతో నేడు విశాఖపట్నం ప్రపంచపటంలో ప్రముఖ స్థానం సంపాదించడానికి సిద్ధమవుతోంది. అనేక ప్రాజెక్టుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల కోసం శుక్రవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీజీ వస్తున్న కారణంగా వైజాగ్ బ్రాండ్ వాల్యూ మరింత పెరుగుతోంది. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండగా ఒక్క తుఫాను సమయంలో తప్ప విశాఖపై దృష్టి పెట్టని తెలుగుదేశం పార్టీ ఇప్పుడు ఉత్తరాంధ్రపై ఎనలేని ప్రేమ ప్రకటిస్తోంది. కాని, 2014-19 మధ్య కాలంలో కేంద్ర సర్కారు అండతో పెద్ద ప్రాజెక్టులేవీ విశాఖకు తీసుకురాలేకపోయింది. తెలుగుదేశం గద్దె దిగిపోయాక నేడు పరిస్థితి ఉత్తరాంధ్రకు అనుకూలంగా మారింది. రూ.460 కోట్లతో విశాఖ రైల్వే స్టేషన్ సమగ్రాభివృద్ధి రైల్వే రంగంలో బహుముఖ ప్రగతికి దారితీస్తుంది. ప్రధాని మోదీ శనివారం శంకుస్థాపన చేయనున్న రైల్వేస్టేసన్ ప్రాజెక్ట విశాఖపట్నం శరవేగంతో అభివృద్ధిచెందుతున్న దశలో రావడం ఉత్తరాంధ్ర అభ్యుదయానికి రైలింజన్‌లా పనిచేస్తుంది. తెలుగుదేశం తన పాలనా కాలంలో విశాఖకు ఎలాంటి ప్రధాన ప్రాజెక్టు తీసుకురాలేకపోయింది. కాని ఇప్పుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హయాంలో వైజాగ్‌కు ముఖ్య ప్రాజెక్టుకు ఏదీ రాకూడదని చంద్రబాబు అండ్ కంపెనీ కోరుకోవడం విడ్డూరంగా ఉంది. బతుకు దెరువు కోసం వచ్చిన అన్ని ప్రాంతాల ప్రజలను అక్కున చేర్చుకునే విశాఖపట్నం ప్రగతి ఇక నుంచి అనూహ్యరీతిలో ముందుకు సాగుతోందని ప్రధాని పర్యటన సూచిస్తోంది.

## మైనార్టీల సంక్షేమం కోసం రూ.20,330 కోట్లు

### డిప్యూటి సిఎం, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి అంజాద్ బాషా

**సచివాలయం. నవంబర్ 11. ప్రభాతవార్త.** మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి కోస ం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని డిప్యూటి సీఎం, మైనారీ ్ట సంక్షేమశాఖ మంత్రి అంజాద్ బాషా అన్నారు. గుంటూరు నగరంలోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఏర్పాటు చేసిన మైనారీ ్ట సంక్షేమ దినోత్సవంలో మంత్రి అంజాద్ బాషా మాట్లాడుతూ భారతరత్న మౌలానా అబుల్‌కలామ్ అజాద్ 135వ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అజాద్ అపర మేధావి, రాబోయే వందేళ్లలో విద్యా అవసరాలను గుర్తించి 1951లో ఐఐటీ ఖరగ్‌పూర్‌లో ఏర్పాటు చేయడమే కాక, యూజీసీతో పాటు అనేక సంస్థలను కూడా ఏర్పాటు చేశారన్నారు. అజాద్‌ను ఆదర్శంగా తీసుకుని ఏపీలో ఇంగ్లీష్ మీడియంను సీఎం జగన్ ప్రవేశపెట్టారన్నారు. జగన్ ప్రభుత్వంలో పని చేయడం నా అదృష్టం అన్నారు. గత టీడీపీ పాలనలో మైనార్ట్ల సంక్షేమం కోసం ఖర్చు చేసింది కేవలం రూ.2665 కోట్లు మాత్రమే అన్నారు. అయితే జగన్ సీఎం అయిన మూడున్నరేళ్ల కాలంలో మైనార్ట్ల సంక్షేమం కోసం ఖర్చు చేసింది రూ.20,330 కోట్లు అన్నారు. దీని ద్వారా 60,54,839 మైనార్టీలకు వివిధ పథకాల దా ్వరా లబ్ధి జరిగిందన్నారు. రాష ్ట ంలో ఇమామ్‌లు, మౌజమ్‌లకు ఇచ్చే గౌరవ భృతిని గత టీడీపీ ప్రభుత్వం పక్కనపెడితే, మా ప్రభుత్వం ఆ బకాయిలు చెల్లించడమే కాకుండా పెంచిన గౌరవభృతిని కూడా చెల్లిస్తుందన్నారు. మైనార్టీ వర్గాలకు రాజకీయ సాధికారతను జగన్ ప్రభుత్వం కల్పించిందన్నారు. మంత్రి వర్గంలో ఐదుగురు ఉప ముఖ్యమంత్రులు ఉంటే అందులో నలుగురు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఉన్నారన్నారు. నలుగురు మైనారీ ్ట ఎమ్మెల్యేలు, నలుగురు మైనారీ ్ట ఎమ్మెల్సీలు, అందులో ఒక ముస్లిం మహిళకి శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ పదవి ఇచ్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఉర్దూ భాషను రెండో అధికార భాషగా చట్టబద ్ధత కల్పించడమే కాకుండా దాని అమలుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.



## రెహానా ' పెన్‌డ్రైవ్'ను ఆవిష్కరించిన సిఎం జగన్

**విజయవాడ,నవంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** జర్నలిస్టులు సమకాలీన రాజకీయాంశాలపై అత్యంత అవగాహనతో వ్యవహరించడం ద్వారా మంచి ఫలవంతమైన సామాజిక ప్రయోజనాలను సాధించవచ్చునని ఏపీ సీఎం జగన్ వ్యాఖ్యానించారు.జర్నలిస్టు రెహన రచించిన సమకాలీన రాజకీయ పరిశీలనా వ్యాసాల సంకలనం పెన్‌డ్రైవ్ పుస్తకాన్ని సీఎం జగన్ శుక్రవారం తన మజిలీ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నిబద్ధతతో జర్నలిస్టుగా వ్యవహరిస్తూ మంచి అంశాల ప్రస్తావనతో వ్యాసాలను రచించిన రెహనాను సీఎం జగన్ అభినందించారు.రాజకీయంశాలకు సంబంధించి నిబద్ధత,నిక్కచ్చితనంతో వ్యాసాలు రాయడం హర్షణీయమన్నారు.రెహనా వివిధ పత్రికల్లో,ఆయా సందర్భాలల్లో రాసిన వ్యాసాలను పెన్‌డ్రైవ్ పేరుతో పుస్తక రూపంలో తీసుకుని రావడం మంచి పరిణామమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు(ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి,. ప్రభుత్వ సలహాదారు(కమ్యూనికేషన్స్) జీవీడీ కృష్ణమోహన్ ,సీఎం సీపీఆర్వో పూడి శ్రీహరి పాల్గొన్నారు.

## విద్యలో సైద్ధాంతిక నిర్మాణంతోనే సమాజం అభివృద్ధి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు11, ప్రభాతవార్త:**

దేశంలో విద్యావ్యవస్థలో సంస్కరణలు తీసుకొచ్చిన భారతరత్న మౌలానా అబుల్‌కలాం ఆజాద్‌ను ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఏఎన్‌యు వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ అన్నారు. నేటి విద్యావ్యవస్థ తరగతి గదినుంచి సమాజంలోకి వెళ్ళినప్పుడు విద్యకు పరమార్థం ఉంటుందన్నారు. అటువంటి మార్పులు తీసుకువస్తేనే మౌలానా ఆజాద్‌కు నిజమైన నివాళి అర్పించి నట్లైతుందని పేర్కొన్నారు. విద్యలో సైద్ధాంతిక నిర్మాణం జరగాలని సూచించారు. విద్యాద్వారానే సమాజంలో మార్పు వస్తుందని వివరించారు. దేశంలో ఉన్న గొప్ప సంఘసంస్కర్తలు ఎన్నో సంస్కరణలు చేశారని కొనియాడారు. వాటిని ముందుకు తీసుకెళ్ళాలంటే ప్రతీ ఒక్కరు బాధ్యతతీసుకోవాల న్నారు. అలాగే మైనారిటీస్ సంక్షేమానికి కృషిచేయాలన్నారు. సామాజికంగా వారిని అబివృద్ధిలోకి తీసుకురావాలని పేర్కొన్నారు. శుక్రవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని విద్యావిభాగం ఆధ్వర్యంలో భారత తొలి విద్యాశాఖా మంత్రి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ విద్యా దినోత్సవం, మైనార్టీ దినోత్సవంలు జరిగాయి. ఈ వేడుకలకు విభాగాధిపతి ఆచార్య పి.బ్రహ్మాజీరావు అధ్యక్షత వహించారు. కీలకోపన్యాసకులుగా పాల్గొన్న విజయవాడలోని ఇగ్నో రీజనల్ డైరెక్టర్ ఆచార్య కె.సుమలత పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ ప్రవేశపెట్టిన నిర్బంధ విద్య, బాలికా విద్యా, మౌలిక విద్యా విధానాలు సమాజానికి. విద్యార్థుల అభ్యున్నతికి ఎలా దోహదపడ్డాయో వివరించారు. నూతన జాతీయ విద్యావిధానం ద్వారా విద్యా విధానంలో మార్పులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో భారత్ విద్యారంగంలో ఇరత దేశాలకు విశ్వగురువుగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో ఆర్ట్స్ కళాశాల డీన్ డా॥ఎం.ఎస్తేరు సునీల, బిఓఎస్ ఛైర్మన్ డాక్టర్ జె.ఆర్.ప్రియ దర్శిని, డా॥ సరోజ, డా॥టి.విమల, అధ్యాపకులు డా॥ ఎం. వసంతరావు, డా॥సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా రెవెన్యూ క్రీడా ఉత్సవాలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబర్ 11, ప్రభాతవార్త :** పని ఒత్తిడి నుండి బయట పడాలంటే ప్రతిరోజు వ్యాయామం క్రీడల్లో పాల్గొనడం వంటివి చేయాలని పలువురు వ్యక్తులు సూచించారు.ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా 6వ రాష్ట్ర రెవెన్యూ క్రీడా,సాంస్కృతిక ఉత్సవాలు-2022 శుక్రవారం ప్రారంభమయ్యాయి.ఏపిఆర్ఎస్ఏ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వరు ్లఅధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సిసిఎల్ఏ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, జి.సాయిప్రసాద్,ప్రత్యేక ఆహ ్వనితులుగా అంతర్జాతీయ షటిల్ బ్యాట్మింటన్ క్రీడాకారిని,ఒలింపియన్,డిప్యూటీ కలెక్టర్ పి.వి.సింధూ,అతిథులుగా ఆం ధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడలు మరియు యువజన సేవల ప్రిన్సిపాల్ సెక్రటరీ అయిన డాక్టర్ వాణి మోహన్,బాపట్ల జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్,శాప్ ఎండి డాక్టర్ ఎం.ప్రభాకర్‌రెడ్డి,ఏపి ఎన్జీవో సంఘ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు,ఏపి జేఏసి అమరావతి సెక్రటరీ జనరల్ వై.వి.రావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏపి ఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు మాట్లాడుతూ 6వ రాష్ట్ర రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవాలు-2022,గుంటూరు జిల్లా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ క్రీడా ప్రాంగణంలో రెవెన్యూ క్రీడలు నిర్వహించుటకు అనుమతించి పూర్తి సహాయ సహకారాలు అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.వర్సిటీ క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటుచేసి,మాకు మంచి వసతులు ఏర్పాటుచేసిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ రాజశేఖర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఏపి రాష్ట్ర క్రీడలు మరియు యువజన సేవల ప్రిన్సిపాల్ సెక్రటరీ డాక్టర్ వాణిమోహన్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి ఒత్తిడిని అధిగమించడానికి ముందుగా ఆరోగ్యంతో ఉండాలని తేలికపాటి వ్యాయామాలు చెయాలని సూచించారు.ప్రతిరోజూ క్రీడలు ఆడుట వలన ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చన్నారు.శాప్ ఎండి డాక్టర్ ఎం. ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ 2018వ సంవత్సరంలో కాకినాడలో జరిగిన రెవెన్యూ క్రీడల్లో నేను స ్వయంగా పాల్గొన్నానని,ఉద్యోగులులా కాకుండా నిజమైన క్రీడాకారులుగా,పూర్తి క్రీడా స్ఫూర్తితో రెవెన్యూ క్రీడలు జరగటం సంతోషకరమన్నారు.అంతర్జాతీయ షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి,ఒలింపిక్ మెడలిస్ట్,డిప్యూటీ కలెక్టర్ పి.వి.సింధూ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సర్వ సాధారణమని,ఒత్తిడిని జయించడానికి క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని రెవన్యూ శాఖలో డిప్యూటీ కలెక్టర్‌గా ఉన్నందుకు చాలా గర్వపడుతున్నానన్నారు.ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సీసీఎల్ఏ జి.సాయిప్రసాద్ మాట్లాడుతూ తీవ్రమైన ఒత్తిడితో అనుక్షణం పనిలో నిమగ్నమయ్యే రెవెన్యూ ఉద్యోగికి ఇటువంటి క్రీడలు కాస్తంత ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు.ఉద్యోగులు



మార్చ్‌ఫాస్ట్ చేస్తున్న తీరు పూర్తిస్థాయి క్రీడాకారులు మార్చ్‌ఫాస్ట్ చేస్తున్నట్లు గా అద్భుతంగా ఉందని క్రీడాకారులు చెప్పారు.కార్యక్రమంలో ఏపి జేఏసి అమరావతి సెక్రటరీ జనరల్ వైవిరావు,అసోసియేట్ ఛైర్మన్ టివి ఫణిపెర్రజు,కో ఛైర్మన్ అల్‌ఫ్రెడ్ గుంటూరు,కృష్ణాజిల్లాల ఏపిజేఏసి అమరావతి ఛైర్మన్లు కె.సంగీతరావు, డి.ఈశ్వర్,సిటి అధ్యక్షులు కే.సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.ఏపి డిప్యూటీ కలెక్టర ్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ధర్మచంద్రారెడ్డి,ఏపిఆర్ఎస్ఏ రాష్ట్ర కోశాధికారి వివి గిరికుమార్‌రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్‌వి రాజేష్,రాష్ట్ర కార్యదర్శి ఎం.మాధురి,ఎ.పెంచలరెడ్డి,ఏపి విఆర్‌వో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోనా ఆంజనేయ కుమార్(చంటి),సాంబశివరావు,ఏపి డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ విఆర్వో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పేరిపోగు ప్రసన్న,గ్రేడ్2 విఆర్వో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు సుధాకర్ చౌదరి,అనుపమ,వీఆర్ఏ అసోసియేషన్ అధ్యక్షులు జయరాజు,ఏపి జేఏసి అమరావతి సెక్రటరీ జనరల్

## అమరావతి మాస్టర్ ప్లాన్‌లో సవరణలపై గ్రామసభలు నిర్వహించండి - ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు

**విజయవాడ,నవంబరు11, ప్రభాత వార్తప్రతినిధి:** అమరావతి మాస్టర్ ప్లాన్‌లో సవరణలపై ఏపీ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి కీలకాదేశాలను ఇచ్చింది.సీఆర్డీఏలో ఏపీ ప్రభుత్వం కొన్ని సవరణలను చేసింది.ఈ మార్పులకు అనుగుణంగా అమరావతి మాస్టర ప్లాన్‌లో సవరణలు చేసింది.రాజధానిలో పేదల ఇళ్ళ కోసం ప్రత్యేకంగా ఆర్-5 అనే జోన్‌ను ఏర్పాటు చేసింది.అందులో బయట ప్రాంతాలకు చెందిన అల్పసంఖ్యాక,బడుగు సామాజిక వర్గాల్లో ఇళ్ళు నిరి ్మంచేందుకు సెంటు భూమిని కేటాయించాలని నిర్ణయించింది. ఇందుకోసం 900 ఎకరాలను కేటాయించింది,ఐదు గ్రామాల పరిధిలోని తొమ్మి ్మది వందల ఎకరాలను ఈ ఆర్-5 జోన్ పరిధిలోకి తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.ఇందుకు సంబంధించి రైతులకు ప్రభుత్వం నోటీసులు జారీ చేస్తే వాటిని వారు తిరస్కరించారు.వాటిలో ఇతర ప్రాంతాల వారికి ఇళ్ళ స్థలాలను కేటాయించడాన్ని రైతులు వ్యతిరేకించారు.దాంతో రైతుల అభ్యంతరాలను తెలుసుకునేందుకు దిన పత్రికల్లో నోటీసులు ప్రకటనలు ఇచ్చింది.15 రోజుల్లో సీఆర్డీఏకి తెలియజేయాలని పేర్కొంది.హైకోర్టులో ప్రభుత్వ ఉత్తర్వులను వ్యతిరేకిస్తూ రైతులు లంచ్‌మోషన్ పిటిషన్‌ను దాఖలు చేసారు.దీనిపై స్పందించిన ఏపీ హైకోర్టు రాజధానిలోని 17 గ్రామాల్లో రెండ్రోజుల వ్యవధిలో గ్రామ సభలు నిర్వహించి అభిప్రాయాలు సేకరించాలని స్పష్టం చేసింది.ఇప్పటి వరకు మందడం,లింగాయపాలెం, గ్రామ సభలను సీఆర్డీఏ నిర్వహించింది.మిగతా గ్రామాల్లోను గ్రామసభలు జరపాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## ఏఎన్‌యులో గులాబీ ప్యానల్ గుభాలింపు

### - అధ్యక్షునిగా కొత్త కుర్రాడు అనిల్ ఘనవిజయం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు11, ప్రభాతవార్త:**

యూనివర్సిటీ బోధనేతర సిబ్బంది అసోసియేషన్ (వికాస)కు శుక్రవారం జరిగిన ఎన్నికల్లో కొత్త కుర్రాడు, ఇప్పటి వరకు అసోసియేషన్‌లో పోటీచేయని వ్యక్తి టి.అనిల్‌కుమార్ ఘన విజయం సాధించాడు. ఎన్నికల అధికారి ఆచార్య ఎస్.మురళీమోహన్ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. గులాబి ప్యానల్ నుంచి అధ్యక్షునిగా పోటీచేసిన అనిల్ ప్రత్యర్థి రెండాకుల ప్యానల్ నుంచి ఎన్.యోబుపై 36ఓట్ల తేడాతో గెలిచాడు. మొత్తం ఓట్లు 251 ఉండగా వాటిల్లో 248 మాత్రమే పోలయ్యాయి. అధ్యక్ష్య పోటీలో అనిల్‌కుమార్‌కు 138ఓట్లు, యోబుకు 106ఓట్లు వచ్చాయి. గులాబి ప్యానల్ నుంచి ఉపాధ్యక్షునిగా నీలపు ప్రసాద్ -164, ప్రధాన కార్యదర్శి కావూరి శ్రీనివాసరావు -159, సంయుక్త కార్యదర్శులుగా బి.నరసారెడ్డి 146, రెడ్డి ప్రకాశరావు-141, కోశాధికారిగా పి.ఆనంద్‌కుమార్-123 ఓట్లతో గెలిచారు. కార్యవర్గ సభ్యులుగా గులాబి ప్యానల్ నుంచి ఎ.గోపాలకృష్ణ,



బషీర్ అహ్మద్, ఆర్.చిట్టిబాబు, జి.శ్రీను, టి.జయప్రసాద్( రెండాకుల ప్యానల్), ఎం.వెంకటరమణ, భాస్కర్‌రెడ్డి, వి.రవిబాబు, టి.వెంకటేశ్వరరావులు గెలిచారు. ఒక్క కార్యవర్గ సభ్యుని పోస్టు మినహా మిగిలిన అన్ని హోదాలలో గులాబి ప్యానల్ జయకేతనం ఎగురవేసింది.

**ఒత్తిడిని అధిగమించి విజయం పొంది**

అధ్యక్షునిగా బరిలో ఉన్న అనిల్‌కుమార్‌కు ప్రధాన పోటీదారునిగా యోబు ఉన్నాడు అనగానే నామినేషన్ సమయంలో కొంత ఒత్తడికి గురైన అనిల్ ఉద్యోగుల నుంచి వస్తున్న స్పందనను అందిపుచ్చుకున్నారు. ఎందుకు గెలవలేము అనే పదాన్ని మర్చిపోయి మనమే గెలిచేది అనే స్థాయికి వచ్చారు. ఈక్రమంలో ప్యానల్ సభ్యుల ప్రోత్సాహం, ఇతర ఓటర్ల సహకారం అనిల్‌ను ఒత్తిడి నుంచి బయటపడేశాయి. ప్రతీ రోజు ప్యానల్ సభ్యులను తీసుకుని ప్రచారంలో దూసుకుపోయాడు. ఎవ్వరెన్ని మాటలు చెప్పినా తాను నమ్మిన విజయాన్ని పొందేందుకు ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపారు. ఈ సందర్భంగా వికాస అధ్యక్షుడు అనిల్‌కుమార్, కార్యదర్శి కావూరి శ్రీనివాసరావులు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రతీ ఒక్కరికి కృతజ ్ఞతలు తెలిపారు. అలాగే తమతోపాటు ప్యానల్ నుంచి పోటీలో నిలిచి గెలిచిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. యోబు అనిల్‌కుమార్‌కు, గులాబి ప్యానల్‌కు అభినందనలు చెప్పారు. అనంతరం గులాబి ప్యానల్ అభ్యర్థులు వీసి ఆచార్య పి. రాజశేఖర్, రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంలో అధికారులు గెలిచిన ప్యానల్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

Government of India

Azadi Ka Amrit Mahotsav

# ఆంధ్ర ప్రదేశ్‌కు రూ. 10,700 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టుల బహుమతి



## శ్రీ నరేంద్ర మోడి

ప్రధాన మంత్రి

ద్వారా

## శంకుస్థాపన మరియు 7 అభివృద్ధి ప్రాజెక్టులు జాతికి అంకితం

### శంకుస్థాపన చేయబడుతున్న ప్రాజెక్టులు

శ్రీకాకుళం - అంగుల్ నేచురల్ గ్యాస్ పైప్‌లైన్ (745 కిమీ) (రూ. 2658 కోట్లు)

ఎన్‌హెచ్-130సిడి యొక్క రాయ్‌పూర్ - విశాఖపట్నం ఎకనామిక్ కారిడార్‌లో 6-లేన్ల గ్రీన్ ఫీల్డ్ (రూ. 3778 కోట్లు)

విశాఖపట్నంలోని ఎన్‌హెచ్-516సి పైన కాన్వెంట్ జంక్షన్ నుంచి షీలా నగర్ జంక్షన్ వరకు 6 లేన్ల రోడ్డు మెరుగుపరచడం మరియు విశాఖపట్నం పోర్ట్ కనెక్టివిటీ కోసం అదనంగా 4 లేన్ల డెడికేటెడ్ పోర్ట్ రోడ్డు (రూ. 566 కోట్లు)

విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ ఆధునీకరణ మరియు అభివృద్ధి చేయడం (రూ. 152 కోట్లు)

విశాఖపట్నం రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి (రూ. 460 కోట్లు)

### జాతికి అంకితమిచ్చే ప్రాజెక్టులు

కృష్ణా గోదావరి డీప్ వాటర్ బ్లాక్‌లో ఒఎన్‌జిసి-యు-ఫీల్డ్ ఆన్‌షోర్ సదుపాయాలు (రూ. 2917 కోట్లు)

ఎన్‌హెచ్-326ఎ యొక్క నరసన్నపేట నుండి పాతపట్నం వరకు పునరావాసం మరియు అభివృద్ధి, శ్రీకాకుళం-గజపతి కారిడార్‌లో పవెడ్ షోల్డర్‌తో 2 లేన్లకు విస్తరించడం (రూ. 211 కోట్లు)

### ఈ ప్రాజెక్టుల యొక్క ప్రయోజనం

- పైప్‌లైన్ నెట్‌వర్క్ ద్వారా ఆంధ్ర ప్రదేశ్ మరియు ఒడిషాలు పరిశుభ్రమైన గ్యాస్‌ను సరఫరా చేయడంలో స్వయం సమృద్ధి సాధిస్తాయి మరియు తమ హరిత శక్తి అవసరాలను నెరవేరుస్తాయి
- జాతీయరహదారుల అభివృద్ధి తత్సంబంధిత ప్రాంతంలో సామాజిక, ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించడంతో పాటు ట్రాఫిక్‌ను కూడా సాఫీ చేస్తుంది
- ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి మరియు ఆధునీకరణలు, మత్స్యకారులకు మరియు చేపల వ్యాపారాలకు ఆర్థిక సుసంపన్నతను తెస్తాయి
- డీప్ వాటర్ బ్లాక్‌లో కనుగొన్న గ్యాసు విలువ శక్తి భద్రతను పెంచుతుంది
- శక్తివంతమైన రహదారి నెట్ వర్క్ ద్వారా స్థానిక ఉత్పత్తులు మరింత వ్యాపారాన్ని సృష్టించడం మరియు స్థానిక యువత కోసం కొత్త ఉపాధి అవకాశాలు ఏర్పాటు
- విశాఖపట్నం రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి చేయడం ద్వారా ప్రయాణికులకు ప్రపంచ స్థాయికి చెందిన సదుపాయాలు

ఈ ప్రముఖుల సమక్షంలో

**శ్రీ బిశ్వభూషణ్ హరిచందన్**
గవర్నర్, ఆంధ్ర ప్రదేశ్

**శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి**
ముఖ్యమంత్రి, ఆంధ్ర ప్రదేశ్

**శ్రీ అశ్విని వైష్ణవ్**
కేంద్ర రైల్వేలు, కమ్యూనికేషన్లు, ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి

**శ్రీ ఎం.వి.వి. సత్యనారాయణ**
పార్లమెంట్ సభ్యులు (లోక్ సభ), విశాఖపట్నం

**శ్రీ జి.వి.ఎల్. నరసింహారావు**
పార్లమెంట్ సభ్యులు (రాజ్య సభ)

**శ్రీ సి.ఎం. రమేష్**
పార్లమెంట్ సభ్యులు (రాజ్య సభ)

**శ్రీ వాకాటి నారాయణ రెడ్డి**
శాసన మండలి సభ్యులు

**శ్రీ పి.వి.ఎన్. మాధవ్**
శాసన మండలి సభ్యులు

(డిడి న్యూస్‌లో లైవ్ ప్రసారం చూడండి)

**శనివారం, 12 నవంబరు, 2022 న ఉదయం 10:15 గం.లకు.**
**యూనివర్సిటీ గ్రౌండ్, విశాఖపట్నం, ఆంధ్ర ప్రదేశ్**




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14